ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక




"మాతా శిశువులు"


న్యూఢిల్లీలో జరిగిన బెల్జియమ్ కళాప్రదర్శనలో క్రీస్తు, మేరీకన్యల అలబాస్టరు రాతిశిల్పము

12-48 ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY వెల 4 అణాలు

★ జయపూర్ కాంగ్రెస్ సభా నిర్మాణం ★




ఈ మాసమున జరుగనున్న జయపూర్ కాంగ్రెసు మహాసభకు సభాస్థలిని నిర్మించుటలో ఉత్సాహభరితులై సహాయపడుచున్న కాందిశీక కార్మికులు.



అనేకలక్షలమంది ప్రేక్షకులు, ప్రతినిధులు ఆసీనులగుటకు వీలుగా జయపురము కాంగ్రెస్ మహాసభకు రంగస్థల నిర్మాణదృశ్యము.




ఢిల్లీ రాష్ట్రీయ సాంఘిక సేవాసభ డా॥ పట్టాభిసీతారామయ్యగారి అధ్యక్షతను జరిగింది. సభను ప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూ ప్రారంభించారు. పట్టాభిగారు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉన్నారు.



పతాక వందన సమయమున జాతీయగీత సంకీర్తనము.

హైదరాబాద్ కాంగ్రెస్ సమావేశము



వేదికపై ఆసీనులయిన స్వామి రామానందతీర్థ, జి. ఎస్. మేల్కోటే, గోవిందదాస్ ష్రాఫ్ గారలు.



స్వాతంత్ర్యపోరాటంలో ఆత్మబలిదాన మొనర్చిన వీరులకు జోహారు లర్పించుచు సర్దార్ జమలాపురం కేశవరావుగారు ఉపన్యసించుచున్నారు.

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా రు. 12-0-0

విడిప్రతిక అణాలు 0-4-0

ప్రతి బుధవారమున ప్రకటింపబడును


ఒరు లేయవి యొనరించిన నరవర ! యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.(మహాభారతము)

సంపుటము **41**

సంచిక **14**


Founder : K. NAGESWARA RAO

సర్వధారి సంవత్సర మార్గశీర్ష శుద్ధ అష్టమి బుధవారము



జొజిలాకనుమ

కాశ్మీర్ యుద్ధరంగములో 12000 అడుగుల ఎత్తునవున్న పర్వత ప్రాంతముపై జొజిలాకనుమ దాటి శత్రుస్థావరమును మనటాంకులు ధ్వంసముచేసి విజయపరంపరను సాధించుచున్నవి. గుమెరియా ప్రాంతమున ముందుకు చొచ్చుకొనిపోవుచున్న ఒక టాంకును చిత్రములో కానవగును.



ఆంధ్రపత్రిక

1948-వ సం॥ డిసెంబరునెల 8-వ తేది బుధవారము

గతమును విస్మరించవలెను

గత మంగళవారము సమావేశమైన అఖిల హైదరాబాద్ సంస్థాన సంఘ సమావేశము, సంస్థాన సమస్యలను సర్వతోముఖముగ చర్చించి, తీర్మానములను చేసి శుక్రవారమునాడు రాత్రి సమాప్తమయ్యెను. నైజాము, సంస్థాన భవిష్యత్తుల గురించి రాజ్యాంగ పరిషత్తు నిర్ణయము చేయవలెననుట తప్ప తత్క్షణ రాజకీయ ప్రాముఖ్యముగల తీర్మానమును ఏదియును చేయలేదు. తాత్కాలిక మంత్రివర్గమును నిర్మించవలెనని సూచించలేదు. సంస్థానములో శాంతి భద్రతలు పూర్తిగా ఏర్పడువరకు మిలిటరీ గవర్నరు పరిపాలన సాగవలసియుండునని ఇదివరకు స్వామీ రామానందతీర్థ అనేక పర్యాయములు నొక్కి చెప్పియుండిరి. సంస్థాన కాంగ్రెసు వాదులందరూ అదే యభిప్రాయముతో యుండి యుండవచ్చును. ప్రస్తుతము సంస్థానమునందు కొన్ని ప్రాంతములందు అరాచక పరిస్థితిని గమనించిన కొంతకాలమువరకు సామాన్య పాలన గాక మిలిటరీ గవర్నరు ప్రభుత్వమే సాగుట అవసరమని తోచక తప్పదు. కాబట్టి తాత్కాలిక ప్రభుత్వ ప్రసక్తి ప్రస్తుతమునకు ఎత్తుకొనక, సంస్థాన భవిష్యత్తుకు సంబంధించిన రాజకీయ సమస్యను పరిషత్తునిర్ణయమునకే వదలి వేయుట వాస్తవిక దృష్టిని ప్రదర్శించుచున్నది. పరిషత్తు ఏర్పడుటకు అవసరమైన ప్రయత్నములు జరుగుచున్నవి. ఈలోపున మధ్యకాలమునాటి సంస్థాన ప్రభుత్వ యంత్రమును ఆధునిక పద్ధతుల మీద నిర్మించుట అన్నిటికన్న ముఖ్యము. భారత ప్రభుత్వము ఈ కార్యక్రమమును అతివేగముతో కొనసాగించుచున్నది. హైదరాబాద్ భారతదేశ అంతర్భాగముగ నుండవలెనను అంశము ఇదివరకే నిర్ణయింపబడినది. తన ఉద్దేశము అదేనని, నైజాము తెలిపియుండెను. యథాతథ ఒడంబడికను పొడిగించవలెనని కోరుటయేగాక విదేశములందలి తన ప్రతినిధులందరినీ ఉపసంహరించెను. కాబట్టి రాజ్యాంగ పరిషత్తు వాస్తవమునకు నిర్ణయించవలసినది సంస్థానభవిష్యత్తు స్వరూపము ఏవిధముగ నుండవలెనని తప్ప వేరు కాదు. సంస్థాన కాంగ్రెసు పోరాటమును సాగించినది—సంస్థానము యూనియనులో చేరుటకు, బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు. ప్రజాపోరాట విజయముతో ఆ రెండు ధ్రువపడినట్లే ఎంచవలెను.

ప్రత్యేక ఆశయములు, కార్యక్రమము కలిగి వ్యవహరించెడి వర్గములు పక్షములు ఉండరాదను తీర్మానము సహజముగనున్నది. దానిననుసరించి సోషియలిస్టులు సంస్థానకాంగ్రెసు నుండి వైదొలగుట కూడ సహజముగ నున్నది. ప్రజా ప్రభుత్వ మేర్పడులోపున సంస్థాన కాంగ్రెసు సాగించవలసిన అష్టాంశ కార్యక్రమము ప్రశంసనీయముగ నున్నది. ఈ కార్యక్రమమును సాధించుటకు కాంగ్రెసు బలపడవలసిన అవసరమేగాక, ఐకమత్యముగ వ్యవహరించవలసియున్నది. స్వామి రామానందతీర్థగారు చెప్పినట్లు "స్వాతంత్ర్య సాధన తర్వాత వచ్చు బాధ్యతలతో పోల్చిచూచినచో స్వాతంత్ర్య సాధన కార్యము సులభము." అట్టి పరిస్థితిలో శిక్షణచర్య అను పేరిట సంస్థాన కాంగ్రెసునందు విభేదముల రానిచ్చుట ఎంతవరకు వాంఛనీయమో ఆలోచించవలసియున్నది. శిక్షణచర్యకు లోనైనవారు ప్రత్యర్థి కాంగ్రెసు సంఘమును స్థాపించిరి. ఇలా ప్రత్యేక సంఘమును స్థాపించుట సంస్తవనీయమని ఎవరునూ చెప్పజాలరు. ఆ చర్య ప్రజల మనస్సులందు సందిగ్ధస్థితిని కలుగజేయుటేగాక అసలు కాంగ్రెసు సంస్థ ప్రతిష్ఠకే హాని కలుగజేయకలదు. అపుడే తమదే నైజమైన కాంగ్రెసనియు, భారత కాంగ్రెసు అగ్రనాయకుల సానుభూతి తమవైపనే యున్నదనియు, క్రొత్తగా ఏర్పడిన సంస్థ చెప్పుకొనుచున్నది. శిక్షణచర్య తీసికొనినది, వారు ప్రజాపోరాటమును నిర్ణీతపద్ధతులలో సాగింపలేదను నేరముమీద. శిక్షణచర్య తీసికొనినవారు కూడ, కాంగ్రెసు సిద్ధాంతములకు అనుగుణముగా పోరాటమును సాగించలేదని ప్రతి నేరమును మోపుచున్నారు. సంస్థాన కాంగ్రెసులోని వ్యక్తులు అనుసరించు విధానము కమ్యూనిస్టు విధాన వ్యాప్తికి దోహద మొసగుచున్నట్లు ప్రకటించిరి. ప్రస్తుత సంస్థాన పరిస్థితిలో ఇట్టి పరస్పర నిందలు, విభజనలు కాంగ్రెసునకుగాని, వారు తలపెట్టిన కార్యక్రమ నిర్వహణకుగాని తోడ్పడునా అని ఉభయవర్గములు ఆలోచించవలసి యున్నది. పోరాటము ముగిసి సంస్థానములో నూతనశకము ఆరంభము కానున్నప్పుడు, గతమును విస్మరించి, అందరూ ఐక్యభావముతో వ్యవహరించుట అవసరము. సంస్థాన కాంగ్రెసే సంస్థాన రాజకీయములను క్రమమార్గమున దిద్దగల సంస్థ. అది పోరుపులకు, విభేదములకు లోనైన రాజకీయములకూడ అదే పరిణామమును పొందగలవు. కాబట్టి ఈ ప్రమాదమును గ్రహించి ఉభయవర్గములు సమాధానపడెదరని, అందుకు సమయము మించిపోలేదని నమ్ముచున్నాము.

—

విజయవాడ రేడియో కేంద్రము

"భారతదేశ ప్రాచీన సాహితీ సంస్కృతులలో సర్వోత్కృష్టమైన వాటితో సమముగ తూగగల సాహితీ సంస్కృతులు ఆంధ్రదేశమునకు గలవు. సంగీతాది లలితకళలలో, అతి ప్రాచీనము, అతి భాగ్యవంతమూ అయిన లలితకళాసంప్రదాయము లాంధ్రదేశమున గలవు. అపారమైన, సాహిత్య, లలితకళా కౌశలసంపత్తులకు ఆంధ్రదేశ మాటపట్టు."

అని భారతప్రభుత్వ ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ విజయవాడలో ఆలిండియా రేడియో కేంద్రము స్థాపించు సందర్భమున ఉపక్రమణ వాక్యములతో సాదరముగా తన సందేశ మంపించెను.

ఆంధ్రుల కళాకౌశలములను, సంస్కృతీ సంపత్తిని, ఆంధ్రులు పునరుద్ఘాటించుకొని జ్ఞప్తి యొనర్చుకోవలసిన అవసరములేదు. కాని ఆంధ్రుల ఆశయముల విషయములో, "ఆంధ్ర రాష్ట్రము" మొదలు అతిస్వల్పవిషయములవరకూ, కేంద్రప్రభుత్వము—భారతీయముగాని, భారతీయేతరముగాని—అవలంబించుచూ వచ్చిన అనిశ్చిత విధానములవలన, ఆంధ్రులకు, తమ ఆశయముల వ్యక్తీకరించుటకే తమ సర్వశక్తులను వినియోగించుకొనుచూ రావలసివచ్చుచున్నది. హఠాద్భాగ్యముగా ఆశయము సిద్ధించినపుడు, తదనుభవార్హతను సంపాదించుకోగల కృషికి తగినంత ఆస్కారమే లేకుండుట సంభవించుచున్నది.

కాని ఏ హఠాద్భాగ్యమైనను, అనుభవించుటకు అర్హులమే అని చాటిచెప్పగల శక్తి ఆంధ్రులలో అంతర్గతమై లేకపోలేదు.

"ఈ కేంద్రము ఉజ్జ్వల భవిష్యత్తును నిర్మించుకొనునో, ఉడిగి చల్లారునో ఇక ఆంధ్రప్రజలపైననే ఆధారపడి యున్నది" అని సర్దార్ పటేల్ ఆంధ్రులకు తగిన హెచ్చరిక నిచ్చినాడు.

ప్రభుత్వ నిర్లక్ష్య కారణ జనితమైననూ ప్రజల అజాగ్రత్త కారణముగా సంభవమైననూ, కృషిహీన దోషభారమంతయు ప్రజలపైననే పడగలదు. ఆంధ్రప్రజలు సర్దార్ హెచ్చరికను మైత్రీపూర్వకమగు సవాలుగా స్వీకరించి, తమ కృషిని తీవ్రమొనర్చుకొని తమను తము నిరూపించుకోవలసి యున్నది.

నేటి ప్రపంచము, రేడియో ప్రపంచము. ప్రజలలో, విద్యను విజ్ఞానమును, వివేకమును, సదసద్వివేచనాజ్ఞానమును వెదజల్లుటకునూ—క్షణ క్షణ ప్రపంచ పరిణామ శీఘ్రతను, చైతన్యయుతముగ ప్రజల కవగాహన మొనర్చుటకును రేడియోను మించిన సాధనము లేదు. ప్రజలలో "శ్రుతపాండిత్యమూ", "శ్రుత విజ్ఞానమూ" ముందు హెచ్చినగాని ప్రజలలో నాగరక చైతన్యము వృద్ధి పొందదు. కాని ఆ విజ్ఞానమును వెదజల్లు కేంద్రము, నేటివరకు లభించలేదు. తెలుగు సంస్కృతి, సాహిత్యములు, అద్దె ఇండ్లలో, పరాయివారి ఆగ్రహానుగ్రహములపై ఆధారపడి, బ్రతుకవలసిన దుస్థితి తప్పినది. స్వగృహనిర్మాణమున కవకాశము లభించినది. గృహోపకరణములు పరిపూర్ణముగ వెంటనే కుదిరియుండ లేదనిన పెద్ద లోటు గాదు. రేడియో ప్రసరణకనుకూలముగ తమ కళాసంపత్తిని విశదీకరించుకొను అవకాశ మింతకుముందు ఆంధ్రులకు సమీపస్థముగ అందలేదు. ఈనాడందినది. ఇందుకై వలయుసహజ ప్రకృతి ఉపకరణములను త్వరలో కుదుర్చుకొనగల అవకాశము ఆంధ్రదేశమున అపారముగా గలదు. ఇది ఒకనాటి పని కాకపోవచ్చును కేంద్ర నిర్వాహకుల చాకచక్యముపైననూ, నిరంతర కృషిపైననూ సర్దార్ పటేల్ ప్రశంసించిన ఆంధ్రుల "కౌశల"సంపద బైటపడుట ఆధారపడియున్నది. నేటి స్టేషను నిర్వాహకులు, అనుభవజ్ఞులు, ఆంధ్రులకు ప్రత్యేక రేడియోకేంద్రము లుండవలయునని "మనసా వాచా కర్మణా" ఆశించినవారు. ఆంధ్ర సాహిత్య సంగీతకళావేత్తల పరిచయాదరణాలు కలవారు. ఆంధ్రవిజ్ఞానుల సహకారముతో ఆంధ్ర రేడియో కేంద్రమువారు కార్యక్రమమును, నిత్య కౌతూహలజనకముగను, ఆకర్షణీయముగను ఒనర్చి, ఆంధ్రప్రజానీకములో సాహిత్య, సంగీత, రాజకీయ, శాస్త్రీయ విజ్ఞానమును, మెట్టు మెట్టుగా త్వరలో అభివృద్ధి చెందింపగలరని ఆశించుచున్నాము.

—

నేటి ప్రపంచం

ఇండొనీషియా రిపబ్లిక్ ప్రభుత్వానికీ డచ్చి ప్రభుత్వానికీ మధ్య ఏర్పడిన ప్రతిభన బాంధవ్యాలు నాటినాటికీ మరీ విషమిస్తున్నాయని, ఐక్యరాజ్యసమితి పంపిన, సామరస్య సంఘంవారు నివేదించారు సంఘ సభ్యులగు ఆస్ట్రేలియన్, అమెరికన్ ప్రతినిధులు ఉపపాదించిన షరతులకు రిపబ్లిక్ వారు ఒప్పుకోలేదు పోనీ, డచ్చి, ఇండొనీషియా పక్షాల నుంచి సంపూర్ణ సారస్యం కుదుర్చుకొనే కొత్త ప్రతిపాదనలు ఏమైనా వచ్చాయా అంటే అదీ లేదు

ఈ రాజకీయ ప్రతిష్టంభన ఫలితంగా నాల్గు ముఖ్యవిషయాలు గోచరిస్తున్నాయని ఈసంఘమువారు అభిప్రాయం వెలిబుచ్చారు

(1) రిపబ్లిక్ ప్రదేశాలనుంచీ, ప్రదేశాలకూ, కూడా వర్తక వాణిజ్యాలు బాగా క్షీణస్థితికి వచ్చేశాయి. ఇందుమూలాన, ఇండొనీషియా భూభాగం యావత్తూ, ఆర్థికంగా తేరుకోటానికి చాలా విలంబనం అవుతూంది

(2) రిపబ్లిక్ లోనే అంతకంతకు రాజకీయ స్థితులు క్లిష్టతరమై పోతున్నాయి

(3) ఉభయపక్షాలకూ మధ్యనున్న రాజకీయ విభేదాలూ, స్పర్ధలూ, అంతకంతకూ విషమంగా వృద్ధి ఐపోతున్నాయి

(4) సంధి ఏర్పరచటంకూడా అంతకంతకూ భారమై పోతూంది ఏ నిమిషాన మళ్లీ యుద్ధం ప్రజ్వరిల్లుతుందో అన్న భయం ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా అలజడిపెట్టూనే ఉంది

ఈపరిస్థితులు ఇల్లాగా సాగనారంభించితే, రిపబ్లిక్ ప్రదేశాలలో వ్యాపారం స్తంభించి పోవటంవల్ల కేవలం రిపబ్లిక్ ప్రదేశాలే కాక, ఇండొనీషియా యావత్తూకూడా, ఆర్థికంగా తేరుకోలేక పడిపోవలసివస్తుంది. ఇండొనీషియా ఉత్పత్తిచేసే పదార్థాలు, సర్వప్రపంచ ఆర్థిక పునర్నిర్మాణానికి కూడా చాలా అత్యవసరమైనవి

అంతరంగ రాజకీయ క్లిష్టతలతోనే సతమతమవుతున్న రిపబ్లిక్ పరిపాలనాయంత్రమూ, ఈ ఆర్థిక విచ్ఛిత్తికూడా తోడయినందువల్ల, మహాభారంతో కృంగిపోతూన్నట్లవుతూంది.

నవంబరులో ఉభయపక్షాలు రాజీకై రాయబారాలు నడిపిన విషయంకూడా సంఘం భద్రతామండలి కెరిగించింది. కానీ రాయబారాల ఫలితం శూన్యం "రెన్విల్" సూత్రాల ఆధారంగా రాజీకి వచ్చే దృష్టి డచ్చిప్రభుత్వానికి లేదన్న నిశ్చయమే రిపబ్లిక్ వారికి అంతకంతకూ దృఢతర మాతుంది. రిపబ్లిక్ను తోసేసి, నెదర్లాండ్స్ ఇండొనీసియన్ యూనియన్ సమాఖ్య స్థాపించుకోవాలనే ఏకైక దృష్టితోనే, నెదర్లాండ్స్ ప్రభుత్వం వ్యవహరిస్తూందని రిపబ్లికన్ వారికి గట్టిగా అపనమ్మకం కల్గిందని ఇండొనీషియన్ ప్రభుత్వం ఈ సంఘ నివేదికకు చేర్చింది.

డచ్చివారు, రిపబ్లికను తోసేసి, జనవరి 1 లోగా ఇండొనీసియన్ సమాఖ్య తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారని నెదర్లాండ్స్ హై కమీషనర్ సూచించాడు. ఇన్నాళ్లూ రాయబారాలు రిపబ్లిక్నుకూడా సమాఖ్యలో కలుపుకొని రావటానికి జరిగాయి. ఇక రాయబారాలు ఉండవని డచ్చిప్రభుత్వ నిశ్చయాన్ని ఈ కబురుతో జోడించుకొని చూస్తే, రాయబారాలు పూర్తిగా విఫలమైనట్టే అనిపించాయి.

డాక్టరు హట్టా మును పన్న మాటమీద నిలబడటంలేదని నెదర్లాండ్స్ ప్రభుత్వం అపవాదు వేసింది. అంతలో, మళ్ళీ కొత్త ఆశ రేకెత్తిస్తూ, సామరస్య సంఘసభ్యుడైన అమెరికన్ ప్రతినిధితో డాక్టరు హట్టా సమావేశమయి, స్వయంగా బటేవియా వెళ్లి మళ్లీ ప్రయత్నించి వస్తాననీ, మునుపు తాము ఒప్పుకొన్న షరతులకన్నిటికీ 'ఒప్పుకుంటూనే ఉన్నా'మనీ డాక్టరు హట్టా ప్రకటించాడు. జోగ్జకర్తానుంచి బయలుదేరి వెళ్తూ విమానంలో డాక్టరు హట్టా అమెరికన్ ప్రతినిధికోక్రాన్తో ఈ అభిప్రాయాలు వెలిబుచ్చాడు. నెదర్లాండ్స్ ఓవర్సీస్ మంత్రి శాస్సన్, డచ్చి విదేశాంగమంత్రి డాక్టరుస్టిక్కర్లతో హట్టా సంప్రదింపులు సాగిస్తున్నాడు

హట్టాకు, కోక్రాన్ సామరస్యంకై తాత్కాలిక సమాఖ్య ప్రభుత్వసమయంలోనూ, డచ్చివారు ఇండొనీషియా సమాఖ్యకు సర్వాధికారం దత్తంచేసి, డచ్చి సింహాసన సంబంధంతో నెదర్లాండ్సును ఉంచి పైదాలగేదాకా ఇండొనేషియా సర్వసైన్యాధికారాలు, సైన్యప్రయోగాలూ, ఎల్లా ఉండాలో అన్న విషయం సలహా లిచ్చాడు

చైనా

చైనాలో సామాన్య పౌరులకందరికీ చాంగ్ కైషేకు ప్రభుత్వం నిలవదనీ, ప్రజలలో కమ్యూనిస్టు నాయకుడు మావ్ ట్సే టుంగ్ కే పలుకుబడి ఎక్కువౌతుందనీ, అతనే నాన్కింగు ప్రభుత్వం ఆక్రమించకతప్పదనీ నమ్మకం పెరిగిపోతూంది

కూమింటాంగ్ ప్రభుత్వసైన్యాలు, కమ్యూనిస్టు సైన్యాల ధాటికు వెనక్కి తగ్గుతున్నాయి. నాన్కింగ్ రక్షణకై ఏర్పరుచుకొన్న ప్రథమ రక్షణ శ్రేణిని, యాంగ్ట్సేనదికి 20 మైళ్లలోపువరకూ ఉపసంహరించుకొన్నారు దక్షిణాన ఈనదియొక్కటే నాన్కింగ్ కూ, కమ్యూనిస్టుసైన్యాలకూ మధ్య అగడ్తలాగా ఉన్న ప్రకృతిసిద్ధమైన రక్షణ కమ్యూనిస్టు సైన్యాలు వెదురు చెరుగా, ఈనదీతీరమన్యభాగాలైన యాంగ్ చౌ, టావ్ సేన్లపైవు దాడులు జరుపుతున్నాయి ఇక్కడే కమ్యూనిస్టు సైన్యాల ఉధృతం సక్రమంగా తగిలితే, షాంగ్ హై, నాన్కింగులు రెంటికి కూడా అపాయము వొచ్చే నాన్కింగ్ లో అలజడి ఎక్కువగా ఉంది. నాన్కింగ్ వదిలిపోటానికి ప్రజలు చేస్తున్న సంరంభాన్ని తట్టుకోటానికి ప్రభుత్వం తీవ్రచర్యలు తీసికోవలసివస్తూంది షాంగ్ హై నుంచి పారిపోటానికి ఈమధ్య బయలుదేరిన 4000 మంది ఉన్న ఓడ—కియాంగా—పేలిపోయి మునిగి, దాదాపు అందరినే ముంచివేసింది ఇప్పటి బనం హడావిడిలో షాంగ్ హైనుంచీ మళ్లీ కాందిశీకుల ఓడలు బయలుదేరక తప్పనట్లే ఉంది.

ఈలోపుగా మదాం చాంగ్ కైషేక్, చైనా కూమింటాంగ్ పక్షానికి అమెరికాసహాయం అర్థిస్తూ అమెరికన్ నాయకులందరినీ కలుసుకొంటూంది బుధవారంనాడు వాషింగ్టన్ చేరుకుంది మార్షల్ తో రెండుమాట్లు కలుసుకొంది ట్రూమన్ను చూడబోతోంది

మదాం చాంగ్ కైషేక్, అమెరికా చైనాకు సహాయం చేయటానికై, చతుస్సూత్రప్రణాళిక నొకదాన్ని తయారుచేసి, నాయకులకు చూపుతోంది ఈప్రణాళికప్రకారం, మూడేళ్ల మించు మలై మూడువేల మిలియన్ డాలర్లను, (9,000, 000, 000 రూపాయలు) చైనాను కమ్యూనిజమునుండి రక్షించటానికై అమెరికా ఖర్చుపెట్టవలసి ఉంటుంది ఈప్రణాళికను చైనీస్ రాయబారి డాక్టరు వెల్లింగ్టన్ కూ, అమెరికన్ అధ్యక్షుడు ట్రూమన్ కి దఖలుపరుచుకొన్నాడు ఈప్రణాళికప్రకారం అమెరికా చెయ్యవలసిన నాల్గు పనులూ ఇవి

(1) చాంగ్ కైషేక్ నడుపుతూన్న కమ్యూనిస్టు ప్రతికూల యుద్ధానికి తాము అండగా నిలుస్తున్నామని వెంటనే అమెరికా ప్రకటించాలి ఇల్లా అమెరికా ప్రకటిస్తే చైనీ సైన్యాలకు, అమెరికన్ సహాయం తమకు నెన్నుదన్ని నిలవగలదని నమ్మకంగలిగి, మళ్లీ ధైర్య సాహసాలతో పోరాడగలిగే అవకాశం లభిస్తుంది

2 అమెరికా ఏర్పరచబోయే ఏకొత్త ప్రణాళికనో విధానాన్నో అవలంబించియైనా సరే, అతిశీఘ్రంగా, ఎడతెగకుండా, అమెరికన్ సప్లయిలు తప్పకుండా చైనా కందేటట్లు చూడటం

3 చైనాకు సరఫరాల వ్యాపారం సమంగా జరపగల్గటానికై, మహా ప్రముఖుడైన అమెరికన్ సైనికనాయకుడిని చైనా పంపటం అక్కడి సైనిక చర్యలూ సైన్యంవిస్తరింపచేసే శిక్షణలు, యుద్ధ వ్యూహరచనా, ఇత్యాదులన్నీ అతని అధీనంలోనే నడుపబడుతాయి అనగా సరాసరి అమెరికాయే చైనాలో యుద్ధనిర్వహణ బాధ్యత అంతా స్వయంగా పూనుకోవటము

4 త్రైవర్ష ప్రణాళికతో, చైనా సైనిక, ఆర్థిక పునరుద్ధరణకు పూనుకొని, మిలిటరీ మిషన్ కయ్యే ఖర్చులతో సహా ఏటా వెయ్యి మిలియన్ డాలర్లను ప్రణాళికరీత్యా చైనాకై అమెరికా ఖర్చుపెట్టటము, మొదటి సంవత్సరములో ఈ ఖర్చులో నూటికి అరవై పాళ్లు సైన్య పునరుద్ధరణానికీ, 40 పాళ్లు మాత్రమే ఆర్థికపునర్నిర్మాణానికి ఖర్చుపెట్టవలసివచ్చినా, రాను రాను యుద్ధస్థితి కొంచెం మాసుపడ్డాక, ఆర్థిక నిర్మాణానికే ఖర్చు పెంచవచ్చునని డాక్టరుకూ హామీ ఇస్తున్నాడు.

అమెరికన్ అధినాయకులు, మదాం చాంగ్ కైషేకుతో మాట్లాడటాని కేమీ విముఖత్వం చూపించటం లేదు గాని, ఔననీ కాదనీ చెప్పేవ మాటలుకూడా ఏమీ కనబడటంలేదు

పాలస్తీనా

ఐక్యరాజ్యసమితి, రాజకీయ సంఘము, పాలస్తీనావిషయంలో మళ్లి ముగ్గురు మధ్యవర్తులతో ఒక పాలస్తీనా కమిషన్ను ఏర్పరచటానికి, తీర్మానించింది కాని ఇదికూడా మూడింట రెండు మెజారిటీతో తప్ప, ప్లీనరీ సమావేశం గడిచి బైటపడలేదు కొబట్టి, ఈ తీర్మానమాత్రమైనా, ప్రయోజనకరంగా ఐక్యరాజ్య సమితిలో రావటము కష్టము అంతతో, పాలస్తీనా విషయం ఐక్యరాజ్య సర్వసభ్య సభ చేతులు కడుక్కొని, బాధ్యతి అంతా డాక్టరు రాల్ఫ్ బంచ్ మీదికి తోయటం అవుతుంది

ఈ తీర్మానంలో ముఖ్యాంశాలైనా ఇవి

1 జెరూసలేంకు అంతర్జాతీయ అధికారము. ఐక్యరాజ్యసమితి ఒక కమిషనర్ను పరిపాలనార్థం నియమించటం

2 భద్రతాసంఘం అజమాయిషీలో జెరూసలేం సైనిక, ఆయుధ, విముక్తంగా చెయ్యటం.

3 స్థానిక యూదు, అరబ్బు ప్రజలకు, విస్తృతంగా స్వపరిపాలనను వర్తింప చేయటం

4 జెరూసలేంకు,భూ జల వాయుమార్గాలలో స్వేచ్ఛా ప్రయాణసౌకర్యం ఏర్పరచ ఎవరికి వారికి ప్రార్థించుకొనేందుకు సంపూర్ణమైన రక్షణ ఏర్పరచటం

5. హైఫాను, ఫ్రీ రేవుగా ప్రకటించి, నూనెగొట్టాలతో జోక్యంచేసుకోమని అరబ్బు రాజ్యాలు హామీలు ప్రకటించటం.

6. లిడ్డా కూడా అదేమాదిరి రేవుగా ప్రకటించి, రాకపోకలసౌకర్యాలకు పరిసర యూదు అరబ్బుప్రాంతాలు, పరిపూర్తిగా హామీలు ఇవ్వటం.

7. 50,000 మంది అరబ్ కాందిశీకులకు, ఇజ్రేల్ లో వారివారి స్వస్థానాలు వారికి,అమర్చి వారు అక్కడికి నివాసంవచ్చినా రాకపోయినా, కూడా, వారికి నష్టపరిహారా లియ్యటం—ఇది తీర్మాన ముఖ్యసూత్రాలు.

ఈ లోపుగా పాలస్తీనా పరిస్థితే మారిపోగల మరో ముఖ్యఘటన జరిగిందని వార్తలు వస్తున్నాయి.

ట్రాన్స్ జోర్డన్ పాలకుడు అబ్దుల్లా రాజును పాలస్తీనా సర్వదేశానికి రాజుగా, అబ్దుల్లా సానుభూతివర్గంతో కూడుకొన్న కొందరు సభ్యులతో జేరి కో కాంగ్రెసు నిర్ణయించి ప్రకటించినట్లు ఈ వార్త తెలుపుతూంది. ఆ కాంగ్రెసు చేసిన తీర్మానాలు.


1. అబ్దుల్లా రాజును,"ట్రాన్స్ జోర్డాన్ పాలస్తీనాలకు రెంటికీ కలిపి రాజుగా ప్రకటించటం.

(2) ఆ కొత్తరాజ్యాన్ని ట్రాన్స్ జోర్డాన్-పాలస్తీనా" రాజ్యమని పిలవటం.

(3) పాలస్తీనా సమస్యను శాంతంగానో, అశాంతంగానో పరిష్కరించే ప్రయత్నమంతా అబ్దుల్లా రాజుకే ప్రత్యేకంగా వదిలివేయటం.

(4) జెరూసలేం ముఫ్తీ అధ్యక్షతను జరిగిన అరబ్ హైయ్యర్ కమిటీ, నిజమైన ప్రజాప్రాతినిధ్యము లేదు కాబట్టి, దాన్ని సరకు చేయక పోవటం.

ఈ వార్త నమ్మదగ్గది కాదని, ఐక్యరాజ్య సమితి సంబంధికమైన అరబువర్గాలు అంటున్నవి.



బెల్జియన్ కళా ప్రదర్శనం

న్యూఢిల్లీలో జరిగిన బెల్జియన్ కళా ప్రదర్శనంలో, అక్కడి ప్రాచీన లిపి గ్రంథాలు, దంతపు చెక్కడాలు, దారు, స్వర్ణ, లోహ, శిలా శిల్పాలూ, జరీ, కలంకారీ వస్త్రవిశేషాలూ, బెల్జియన్ నాగరికతలో ప్రాచీన, ఆధునిక, కళావిశేషాలూ, ఆ నాగరికతకు ఈనాటిదాకా ప్రతిఫలకాలుగాఉన్న కళాస్వరూపాలూ, మొదలైనవన్నీ ప్రదర్శించారు. ఈ సంచిక ముఖచిత్రమైన, మాతా శిశువుల అలబాస్టర్ శిలాశిల్పము, 16 వ శతాబ్దపు శిల్పము. ఈ పై బొమ్మలోని 'జరీ' మచ్చు, 17 వ శతాబ్దపు బెల్జియన్ నేతగాండ్ర హస్తకౌశలాన్ని ప్రదర్శిస్తుంది.

శ్రీ ముత్తుస్వామిదీక్షితులవారి జీవితచరిత్ర

శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు

తంజావూరు జిల్లాలో తిరువారూరు ప్రసిద్ధమయిన శివక్షేత్రము. అచ్చటి త్యాగేశుని దేవాలయము, కమలాంబా ఆలయములు చాల పురాతనములు. కర్ణాటక సంగీతమున త్రిమూర్తులయి వెలసిన శ్రీ శ్యామాశాస్త్రి, శ్రీ త్యాగరాజస్వాములు, శ్రీ ముత్తుస్వామి దీక్షితులు ముగ్గురునూ తిరువారూరిలో జన్మించిరి త్యాగయ్యగారి మాతామహులు గిరిరాజకవియును ఆ క్షేత్రమునందే పుట్టిరి 'జననాత్కమలాలయే' అన్నారు—తిరువారూరియందు పుట్టిననే ముక్తి యని తమిళభాషలో సామెత కలదు 175 సంవత్సరముల క్రితము తంజావూరు సంస్థానమునందు గొప్ప విద్వాంసు లుండిరి వారినడుమ త్రిమూర్తులు మూడు రత్నములయి వెలసిరి ఆ త్రిమూర్తులలో అందరికన్న వయసున చిన్నవారు ముత్తుస్వామి దీక్షితులువారు, పెద్దవారు శ్యామశాస్త్రిలవారు దీపావళి నరకచతుర్దశినాడు దీక్షితులవారు ఎట్టియాపురమునందు స్వర్గస్థులయిరి—1835లో ఏటా దీపావళినాడు వారి స్మారకముగా మదరాసులోను ఇతర దక్షిణ జిల్లాలలోను—ఇటీవల బెజవాడలోను, పూజలు గానసభలు, జరుపుదురు. వారి జీవితచరిత్రను గురించియు, వారి కీర్తనలను గురించియు కొంత వ్రాయదలచుకొన్నాను.

క్రీస్తుశకము 1775 లో ముత్తుస్వామి దీక్షితులవారు తిరువారూరిలో జన్మించిరి. అది మన్మథ సంవత్సరము. అందుకే కాబోలు, వారిఅందము అసాధారణమయిన దని ప్రసిద్ధి. వారి శిష్యులలో ప్రముఖులును వాగ్గేయకారకులును నయిన శ్రీ పొన్నయ్యా పిళ్లే, చిన్నయ్యా, వడివేలు, శివానందం—గురుస్తుతిపరముగా తొమ్మిది కీర్తనలను చేసినారు. మాయాతీతస్వరూపిణి అను మాయామాళవగౌళరాగములోని కీర్తన సుప్రసిద్ధము. వారు, పూర్వకళ్యాణిరాగములోని 'సాటిలేని గురుగుహమూర్తిని' అన్న కీర్తన చరణములో దీక్షితుల రూపలావణ్యాతిశయములను పొగడుతూ 'కోటిమన్మథరూపుడే'—అన్నారు. వారి తల్లిదండ్రులు రామస్వామి దీక్షితులు, సుబ్బమ్మ. హంసధ్వనిరాగమును కనిపెట్టినది రామస్వామి దీక్షితులవారే. ఆ రాగమునందు వారు చేసిన ఆదితాళవర్ణము 'జలజాక్ష' - అతి రమ్యమయినది. అనేకతానవర్ణములను, పదవర్ణములను, కీర్తనలను, రాగమాలికలను చేసినారు ఒక రాగమాలిక నూటఎనిమిది రాగములు కలది - 'ఘంటా' మొదలగు అపూర్వరాగములతో నున్నది. బహుక్లుప్తముగా రాగస్వరూపమును సూత్రమువలె నిచ్చుట అతని సొత్తు అట్టివారి పుత్రులు ముత్తుస్వామి దీక్షితులు. రామస్వామి దీక్షితులు, సుబ్బమ్మ - పుత్రసంతానముకొరకు తిరుత్తనిలో ఒక మండలము కఠినముగా సేవలు చేసినారు సుబ్బమ్మకు కలలో స్వామి అగుపించి ఒక ముత్యము నిచ్చినారు - 'ముత్తు' - నీకుమారుడై జన్మించు నని సూచన ఆమె తనకు కల్గిన కొమరునికి ముత్తుస్వామి యని నామకరణము చేసినది ఈ జననవృత్తాంతమును దీక్షితులవారు సుప్రసిద్ధమయిన కల్యాణికీర్తనలో చెప్పియున్నారు 'భజరే! రే! చిత్త!' అన్న కీర్తనలో అనుపల్లవిలో, 'నిజరూపదానదక్షచరణాం' - తన స్వరూపము నిచ్చినది - అని ధ్వని; - చరణములో 'రూపముద్దుకుమారజననీం' అన్నారు. ముద్దుకుమారుడే మన ముద్దుస్వామి దీక్షితులవారు పదహారు సంవత్సరములలోగా వేదములందును, కావ్యనాటకాలంకారశాస్త్రములందును, కౌముది వ్యాకరణమునందును జ్యోతిశ్శాస్త్రమునందు, మంత్రశాస్త్రమునందు, ఆయుర్వేదమునందును మంచి శిక్ష పొంది అసామాన్యప్రజ్ఞావంతు డయియుండెను గొప్ప వాగ్గేయకారకు లయిన తన తండ్రివద్దనే సంగీతము నభ్యసించిరి. తండ్రి జ్ఞాపకార్థమయి చేసిన హంసధ్వనికీర్తన—వాతాపిగణపతిం భజేహం—వీరిపేరును చిరస్థాయిగా చేసినది. ఇంత గొప్పకొడుకే పుట్టకుండిన రామస్వామి దీక్షితులవారి పేరు మాసి పోవునేది కాదు. కాని 'పుత్రాదిచ్ఛేత్పరాజయం' అన్నారు తండ్రిఆత్మ ఎంతో తృప్తి చెందియుండు ననుటలో సందియము లేదు. చిన్న వయసులోనే ఆ కాలానుసారముగా వివాహము చేసిరి మణలియందున్న మణలిసామి మొదలియారు ఆనాటి కుబేరుడు. విద్యాపక్షపాతి వారి అండన దీక్షితులు కాలము గడపుచుండిరి ఎన్ని జన్మముల తపఃఫలమువనో కాని సరియయిన గురువు లభించుట దుర్లభము. 'గురువిన గులామనాగు వఱకా ముక్తిదొరె యద్దు!' అన్నారు పురందరదాసులు—'గురు అనుగ్రహమయ్యేవరకు ముక్తి దొరకదు?' అన్నారు. అట్టి పుణ్యమును వరప్రసాదియు, అవతారమూర్తియు నయిన దీక్షితులవారు చేసి యుండిరనుటలో నతిశయోక్తి ఏమున్నది? తానుండిన మణలికే చిదంబరనాథస్వాములు వేంచేసిరి వీరికి అహర్నిశములూ దీక్షితులవారు సపర్యలను చేయుచూ, వారివద్ద పాడుచూ వారి మెప్పును పొందిరి బ్రహ్మవర్చస్సుగల ఈ అందమయిన పిల్లవానిని జూచి, వీడు ప్రజ్ఞావంతుడు, గొప్పవ్యక్తి కానున్నాడని గుర్తించి శ్రీవిద్యామంత్రము నుపదేశించెను అల్లే తన వెంట కాశికి



పిలచుకొనిపోయెను అయిదుసంవత్సరములు కాశీక్షేత్రములో వేదాంతమునందును సంస్కృత సాహిత్యమునందును చక్కని కృషిచేసెను హిందూస్థానీసంగీతమును సంపూర్ణముగా నభ్యసించెను. అచ్చట కాళిదాసు పొగడిన కౌత్సుని వలె శ్రుతపారమును ఎరిగిన వాడాయెను. బ్రహ్మజ్ఞానమును గడించిన బాపడాయెను. గురువుల ఆశీర్వచనమును బడసి మరల మణలికి వచ్చినారు అచ్చట అంతర్యాగ బహిర్యాగములను చేసిరి. తనకు సాధనకయి శరీరము నిచ్చిన గురుగుహమూర్తిని దర్శనము చేసుకొవలయునని తిరుత్తణికి వచ్చినారు అచ్చట తనతల్లి మును పు సేవచేసినట్లు తాను కూడ ఒకమండలము తపస్సు చేసినాడు ఒకనాడు — గురుగుహస్వామి తననోట కలకండనుంచిన ట్లయింది దిగ్భ్రమచెంది, పులకాంకితుడై ఏమియు తోచక స్వామిని ధ్యానించుచుండెను నాడే అతనికి జ్ఞానోదయమయినది ఆ స్వామి కటాక్షముతో సర్వసామాన్యుడయిన మానవుడు పెద్ద యోగీశ్వరుడై, నాదబ్రహ్మయై వెలసెను వెంటనే తనకు మూలగురువును, కర్ణాటక సంగీతమునకు వాల్మీకియు ననదగు శ్రీ పురందరదాసులవారు ఏర్పరచిన మాయా మాళవ గౌళరాగమున మొట్టమొదటి కీర్తనను ఆదితాళములో చేసిరి— 'శ్రీగురుగుహో జయతిజయతి' గురుస్తుతి పరముగా ఇరువది కీర్తనలకు పైబడి చేసిరి సంబోధన విభక్తియందు, ఏడు విభక్తులయందును—ఇంకా ఎక్కువగా కీర్తనలను చేసిరి వాటిని 'గురు కీర్తనము' లందురు. వాటిలో ప్రసిద్ధముగా నుండు కీర్తనములు, ఆనందభైరవి రాగములో మానస, గురు గుహరూపం భజరే,వాడిరాగములో 'శ్రీ గురుణా పాలితోస్మి', సామ రాగములో 'గురుగుహాయ' అనునవి వీరు కీర్తనలను వాలలు (*group*) గా రచియించుటలో సమర్థులు పంచలింగ కీర్తనలు, నవావరణకీర్తనలు, నవగ్రహ కీర్తనలు సుప్రసిద్ధములు వీరు తిరుత్తణిలో ప్రారంభించినది మొదలు ప్రాణమున్నంత కాలము పాడుచూ, శిష్యులకు నేర్పుచూనుండిరి గురుగుహ యను ముద్రతో వీరు కీర్తనలు చేసిరి. తిరుత్తణి తరువాత తీర్థయాత్ర చేయ దొడగిరి కంచికి వచ్చి తన సోదరులతోబాటు నాలుగు సంవత్సరములుండిరి వీరి అన్నగారనదగు శ్రీ త్యాగయ్యగారికి కంచిలోనే ఉపనిషద్బ్రహ్మము రామతారకమంత్రము నుపదేశించినది అకంచియందే వీరికి పెద్దన్న అనదగు శ్యామశాస్త్రిలవారు—కామాక్షమ్మపైన కీర్తనలను పాడియుండిరి ఉపనిషద్బ్రహ్మము వద్ద శిష్యవృత్తి చేయుచూ దీక్షితులవారు శ్రీవిద్యా ఉపాసన శ్రద్ధాభక్తులతో చేయుచుండిరి ఇచ్చటనే 'మనోహరి' - ఇప్పుడు కమలామనోహరి యని వ్యవహరింపబడుచున్నది - రాగమునందు 'కంజదళాయతాక్షీ', ఇంకా 'ఏకామ్రనాథం భజేహం' మొదలుగాగల కీర్తనలు రచియించిరి వారు గొప్ప వైణికులు శారీరము కొంత కఠినమయినది. వారి తమ్ములకు నేర్పించుచూ వారి చేత పాడించుచుండిరి. ఉపనిషద్బ్రహ్మమువద్ద శిష్యవృత్తి చేసి - వారు రచియించిన రామాష్టపదులకు రాగతాళములతో వర్ణమెట్టు లమర్చినారు.

కొన్ని సంవత్సరములు కంచిలో నుండి కుటుంబముతోబాటు తిరువారూరికి మరల వచ్చిరి తిరువారూరియందు త్యాగరాజస్వామి దేవాలయము, కమలాంబా ఆలయము కలవు ఆయూర జన్మించిన త్యాగరాజస్వాములకు ఆ దేవుని పేరు పెట్టినారు నదీతీరమునందు నిత్యమూ సచ్ఛాస్త్రపరనాది నియమనిష్ఠలుగల దీక్షితులవారు - 'ప్రాణారామం, మన ఆనందం, శాంతి సమృద్ధ మమృతమ్' అన్న రీతిగా శాంతంగా హాయిగా కాలము గడుపుచుండిరి వారు యోగీశ్వరులు. సంసారములోని దుఃఖములను పాటించరు భగవద్గీతయందు నుడివినట్లు 'వీతరాగభయక్రోధు'లయిన సుస్థితప్రజ్ఞగలవారు పూర్ణగంగా ప్రవాహమువలె వీరి కీర్తనలు గంభీరములయి, శాంతరసభూయిష్ఠమయియుండును. గజగమనము బోలు విళంబకాలములో గంభీరమయిన పదజాలముగల వారి కీర్తనలు శాశ్వతముగా నిలువగలవు- 'యావద్దిరయః స్థాస్యంతి'. తిరువారూరి దేవుడయిన త్యాగేశునిపైనను, ఆనందేశ్వర, అచలేశ్వర, హాటకేశ్వర, వల్మీకేశ్వరులపైనను, షోడశగణపతులపైనను నూర్లకొలది కీర్తనలను రచియించిరి. దక్షిణదేశమునందు గల అన్ని శివక్షేత్రములపైననూ, విష్ణుక్షేత్రములపైననూ తిరుపతీశునిపైననూ, కాశీవిశ్వేశ్వరునిపైనను, పంచలింగక్షేత్రములపైననూ ప్రబంధములవలె కీర్తనలను రచియించిరి. వీరి సోదరు పేరు ప్రఖ్యాతులు గాంచిన గాయకులు. బాలుస్వామిదీక్షితులవారు తమ సహాధ్యాయి వడివేలు పిళ్లే—*violin* ను కర్ణాటక సంగీతమున ప్రవేశబెట్టిరి వీరిశిష్యులు, తమ్ములు వారి కీర్తనలను అనేక తావులందు, రాజాస్థానములందును పాడి ఆకీర్తనలను సరియయినరీతిగా ప్రచారము చేయుచుండిరి. తిరువనంతపురములో అప్పుడు రాజుగానుండిన స్వాతి తిరునాళ్ మహారాజు తానే గొప్ప వాగ్గేయకారకుడు. అతని సంస్థానములో వడివేలు, కమలం ఆస్థానవిద్వాంసులై వెలసిరి

ముత్తుస్వామిదీక్షితులవారి పేరు ప్రఖ్యాతులు నలుదెశల వ్యాపించుచుండెను. వారి సోదరులు చిన్నస్వామి, బాలుస్వామి దీక్షితులు ఇద్దరును మధురకు ఆహ్వానితులయి వెళ్లి అచ్చటనే జీవయాత్ర సాగించుచుండిరి కొన్ని సంవత్సరముల తరువాత చిన్నస్వామి స్వర్గస్థు లయిరి భ్రాతృవియోగమును భరించలేక బాలుస్వామి—తన శిష్యుడయిన హరిని వెంటబెట్టుకొని రామేశ్వరయాత్రకు వెళ్లిపోయెను రామేశ్వరయాత్రను ముగించుకొని మరలి వచ్చునప్పుడు ఎట్టియాపుర సంస్థానాధీశుల భేటి అబ్బినది. ఎట్టియాపురము జమీందార్లు కృష్ణదేవరాయల వంశీయులు. కళోపాసకులు. పండితుల పాలిటి కామధేనువులు ముత్తుస్వామి దీక్షితులవారి కీర్తనలను వారి తమ్ముడు బాలుస్వామి దీక్షితులవారు పాడగా విని పరవశులయిరి. బాలుస్వామిని తన వద్ద ఆస్థానవిద్వాంసునిగా నియమించెను. ఇచ్చట తిరువారూరులో నున్న ముత్తుస్వామి దీక్షితులవారికి చిన్నస్వామి గతించెననియు, ఆదుఃఖమును ఆపుకోలేక బాలుస్వామి దేశాటనములో నుండెననియు వర్తమానము వచ్చెను. తమ్ముని చావుకు వగచి అట్టిది సహజమేనని మనసును కుదుటపరచుకొన్నారు—యోగి—'సుఖదుఃఖే సమేకృత్వా'అన్నట్లు—దుఃఖమును ఎదుర్కొనగల్గిరి. కాని బాలుస్వామిగతి ఏమాయెనో కదా యని చాల చింతించి వారిని వెదకుటకు దక్షిణదేశములకు తానుగూడ పయనమైనారు. ఇద్దరు భార్యలను, శిష్యుడయిన తేవూరు సుబ్రహ్మణ్యయ్యను వెంటబెట్టుకొని సాత్తూరికి వచ్చి అచ్చటి పెరుమాళ్ల దేవాలయమునందు దేవతార్చనను చేయుచుండిరి పదునారు వయసున్న శ్రీవైష్ణవబ్రాహ్మణబాలకులు వారికి నమస్కరించి ఇట్లనిరి "అయ్యా! ఎట్టియాపురములో జమీందార్లవారు పెండ్లిచేయించుటకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయించినారు. రేపే పెండ్లి వధువును రామేశ్వరమునుండి రప్పించినారు. వరుడు వారి ఆస్థానవిద్వాంసు లయిన బాలుస్వామి దీక్షితులవారు తమర్ని పురస్కరించుకొని పోవలయునని ఆశ" అన్నారు. స్నానమాడిబోయిన తీర మెదురయినది. బండ్లు కట్టించి ఆ బాలకులతోబాటు ఎట్టియాపురమునకు బయలుదేరినారు. త్రోవలో సస్యములు వర్షములులేక ఎండిపోవుటను చూచి జాలిపడి—అమృతేశ్వరిని ధ్యానించి — తన శిష్యుడయిన తేవూరు సుబ్రహ్మణ్యయ్యకు — అమృతవర్షిణి రాగమునందు ఒక కీర్తనను చెప్పించదొడగిరి— 'ఆనందామృతకర్షిణి, అమృతవర్షిణి' అని.

(22 వ పేజీ చూడుడు)

నెరసిన వెంట్రుకల ఔషధము

గుగు పూయ నక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో డబ్బు వాపసు చేయబడును.
తెలుపు కొంచమై యుండిన రూ 2-8-0.
మధ్యరకమై యుండిన రూ 3-8-0.
పూర్తిగా యుండిన రూ 5-0-0
గమనింపు.- ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము

Shri Chandra Kanta Pharmacy
No. (127) P.O. Rajdhanavar (Hazaribagh)

పరమానందాయ్

మూలం : 'గుడ్‌సోల్జర్ ష్వీక్'

రచన : జరోస్లావ్ హాసక్

పరమాయి 'దొంగరోగానికి' చికిత్స

అనుకరణ : 'అప్లవాన్'

౭

ఈ మహోత్కృష్ట సమయంలో మిలిటరీ జైలు డాక్టర్ల పనిఅంతా, సైన్యంలో చేరటానికి బరకవేసే "దొంగరోగులను" ఏరి, పట్టేయటంమీద కేంద్రీకరింపబడింది. నిజంగా, క్షయ, ఉబ్బసము, కీళ్లవాతము, అండవాతము, అతిమూత్రము, మూత్రకృచ్ఛ్రం, శ్వాస, కాస, ప్లీహ, మొదలైన పురాణవ్యాధిపీడితులుకూడా ఈ దొంగరోగుల లిస్టులోనే జమకి వచ్చారు. వీళ్ల అందరి రోగాలూ, కుదిర్చేందుకు, మిలిటరీ డాక్టరులు ఒక సక్రమచికిత్సావిధానం అవలంబించారు.

దేహాన్ని నరకయాతనలలో పడవేస్తేగాని ఈ మాదిరి రోగాలు పోవు అని రూఢిపరుచుకొని ఆ పెట్టవలసిన పథ్యాలకుకూడా ఒక క్రమం అవలంబించారు.

1. అతినియమిత ఆహారం - పొద్దున్నా సాయంత్రం, ఒక చిప్పెడు గంజి, వెంటనే "స్వేదచికిత్సా"నుగుణంగా ఒళ్లంతా ముచ్చెమటలు పోసేందుకు ధారాళంగా "ఆస్పిరిన్ మాత్రలు" - దీన్ని వాడేందుకు, రోగి, రోగంతో నిమిత్తం లేదు.

2. ఈ రోగులు, "సైన్యంలో చేరటమంటే, కళాభోసంభోగమూ, అమృతపానమూ నిత్యకృత్యమయ్యే స్వర్గసౌఖ్యానికి మచ్చుమాత్రమే" అని ఏమాత్రమూ అపోహపడకుండా, క్వైనైన్ చూర్ణము అపరిమితంగా నీళ్లల్లో కలిపి, అమితంగా తాగించటం.

3. ఉదరక్షాళనము :- రోజూ రెండు బాల్చీల వేడినీళ్లు నోట్లో మింగించి, జీర్ణకోశాన్ని ఆసాంతమూ, మురికి తూము నీళ్లుకొట్టి కడిగించేసినట్లు కడిగించేయటం.

4. గ్లిసరిన్, సున్నం, సబ్బునీళ్లు, పాళంగా కలిపి ఎనిమా చేయించటం,

5. చల్లగా నీళ్లోడుతున్న తడిగుడ్డలలో చుట్టి పడుకోబెట్టడం—

ఈపథ్యపంచకాన్ని గూడా గడిచి, సప్తకట్ల సవారిపై శ్మశానాని కేగిన మహాధీరులుకూడా ఈ "దొంగరోగుల"లో ఉండినారు : కాని కొందరుమాత్రం ఎనిమా మెట్టుకి వచ్చేటప్పటికే వెల్లకిలపడి, "మారోగం కుదిరిపోయింది. ప్రత్యక్ష యుద్ధరంగంలోకి వెళ్లటానికే మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నాము. అంతకన్న మా కితర మేదీ వద్దు బాబూ" అని ప్రకటించుకొన్న పిరకసన్నాసుల్లూ ఉన్నారు.

పరమాయిని మిలిటరీజైలులో, ఇల్లాంటి పిరకసన్నాసులమంద ఉన్న ఒక గదిలోకి తోలారు.

తలుపుదగ్గిరగా ఉన్న ఒక పక్కమీద తడిగుడ్డలతో చుట్టబడి, పైయాతనాక్రమంలో పంచమస్థాయిలో మరణాపన్నుడై, తుది నిశ్వాశాలు వదల్తూన్న ఒక క్షయరోగి ఉన్నాడు.

పరమాయి కుడిప్రక్కనఉన్న సహాధ్యాయి "ఈవారంలో ఈమనిషి మూడోవాడు" అంటూ అక్కడ చచ్చినవారి సంఖ్యను పరమాయికి విపులీకరించిచెప్పాడు. చెప్పి "నీ కున్న జబ్బేమిటి" అని పరమాయిని అడిగాడు.

"కీళ్లవాతం! మోకాళ్లు పట్టుకుపోతుంటాయి" అన్నాడు పరమాయి.

గదిలోఅంతా ఒక్కసారిగా గొల్లున నవ్వారు. ప్రాణావసానస్థితిలోనున్న పాండ్రక క్షయరోగికూడా పకాలుమని నవ్వాడు.

పరమాయి ప్రక్కనున్న ఒక లావుపాటి మనిషి, పరమాయికి శాంతంగా బోధ చేయడం మొదలుపెట్టాడు

"ఇక్కడికి కీళ్లవాతం పేరెట్టుకొస్తే ఏమీ లాభముండదబ్బాయి. కీళ్లవాతం అంటే లెఖ్ఖే చేయరు. బూట్సులు కరిచి కాళ్లు బొబ్బలెక్కాయని వస్తే ఎంతో, దాదాపు కీళ్లవాతం రోగమన్నా అంతే లాభం."

ఒక "దొంగరోగి" తనరోగతత్వం చెప్పటం మొదలుపెట్టాడు.

"అసలు అన్నిటికన్నా పిచ్చిఎత్తినట్లు నటించటమే చాలా మెరుగు. అసలు నేను ముందర పిచ్చిఎత్తినవాడినే అవతామనుకొన్నాను. కాని ఇంతలో మా సందుచివర మంగలి, పది హేను రూపాయ లిస్తే, కడుపులో రాచపుండు పుట్టేందుకు మందిస్తానన్నాడు. చివరకి అదే మంచిదని పదిహేనూ ఇచ్చి కడుపులో రాచపుండు తెచ్చుకొన్నాను" అన్నాడు.

"మా ఊళ్లో ఒక ఎరుకలదుంది. దానికి ఐదు రూపాయ లిచ్చామంటే చాలు. వడ్లగింజ వేలగింజగా జ్వరం పేలిపోతూ వచ్చిపడుతుంది. ఆ ఎత్తే గంగవెర్రులకు, మేడమీదినుంచి క్రిందికి ఉరికేస్తాం" అంటూ మరొకడు చెప్పాడు.

"అదో లెక్కా ఏమిటి—మా పక్క సందులో మంత్రసానికి మూడు రూపాయి లిస్తేచాలు, ఇక జన్మకి మళ్లీ పనికిరాకుండా అతి నాజూకుగా గూడు తొలగించి కుంటివాణ్ణి చేసేస్తుంది" అని ఇంకోడు అందుకున్నాడు.

"ఇద్దరు స్నేహితులకు రెండు చుక్కలు పోయించి నేను రెండుచుక్కలు పుచ్చుకోటముతో, రూపాయి డబ్బుల ఖర్చులో నా కాలు విరిగింది" అని ఇంకోడు వెల్లడించాడు.

"ఈ రోగాలకోసం నా కిప్పటికి రెండువందల రూపాయలయాయి. నేను తినని విషంలేదు— తాగని రసం లేదు. నాకు ఒంటినిండా విషాలే. ఉల్లిపాషాణం నమిలాను, నల్లమందు పీల్చాను. స్ట్రిక్నైన్ ఇంజక్షనులు తీసుకొన్నాను. సెనగపులుసు, మైలతుత్తం, భాస్వరంతో కలిపి తాగాను. నాకు జీర్ణకోశం భ్రష్టమయింది— ఊపిరితిత్తులు చెడ్డాయి—గుండె పాడయింది— మూత్రపుసంచి చెదిరిపోయింది—ఒక టేమిటి, దేహంలోపలి సర్వాంగాలూ పాడయిపోయాయి. ఇప్పుడు నా కున్న రోగ మేదో ఓ డాక్టరుకూ తల పగులగొట్టుకు చచ్చినా తెలియదు" అంటూ మరో ప్రజ్ఞావంతుడు చెప్పుకొన్నాడు.

ఎన్నో విధానాలు వాళ్లు ఇల్లా పరమాయికి బోధచేశారు. పరమాయి శాంతంగా విన్నాడు. వాళ్లను అభినందిస్తూ, "చూశారా! మీలో ప్రతివాళ్లూ, చక్రవర్తి కోసం, ఎంతెంతటి త్యాగాలకు పూనుకొన్నారో! ఇక్కడమాత్రం మీ ఆరోగ్యం ఎంత చక్కగా చూస్తున్నారని!- నేను మునుపు సైన్యంలో ఉన్నప్పుడు ఇంతకన్న చాలా అధ్వాన్నంగా ఉండేది. కాస్త రోగం వచ్చిందంటే, చాపలో చుట్టబెట్టి, ఒక కూపంలో పడేశేవారు. ఇక్కడలాగా పక్కలా, బండలా! ఉమ్మేసుకొనేందుకు, పీకుదాన్లూ, ఏమీ ఉండేవికావు" అని వాళ్లకు ధైర్యం చెప్పాడు.

ఈలోగా మధ్యాహ్నమయి ఆపూట రోగులను చూసేందుకు డాక్టరు వచ్చేవేళ అయింది. డాక్టరు గ్రున్‌స్టీన్, ఒకరోగినుంచి ఒకరోగి దగ్గరకు ఆపక్కలమధ్య నడుస్తూ, రోగులను పేరుపేరా పిలుస్తూ, ఆ వేళ్టి మందులూ పథ్యమూ చెప్తూపోతున్నాడు.

"మా కూనా ?"

"ప్రెజెంటు సార్ !"

"ఎనిమా—ఆస్ప్రిన్నూ ; పాకోర్నీ ?"

"ప్రెజెంటుసార్ !"

"ఉదరక్షాళనము—క్వైనైన పొట్లాలు, కోవలిక్ ?"

"ప్రెజెంటు సార్"

"ఎనిమా—ఆస్ప్రిను మాత్రలూ—; కొటాక్టూ ?"

ఈ విధంగా జాబితా నడుస్తూంది.

పరమాయిదగ్గిరకువచ్చి "ష్వీక్?" అని పిలిచాడు.

"ప్రెజెంటుసార్" అన్నాడు పరమాయి.

డాక్టరు గ్రున్‌స్టీను కొత్తరోగిని, నిదానించి చూశాడు.

"నీ కేమిటి రోగం?" అని అడిగాడు.

"చిత్తమండయ్యా ! కీళ్లవాతమండి !"

డాక్టరు గ్రున్‌స్టీను రోగులతో సంభాషణలో సునిశితవ్యంగ్య విధాన మనుకొంటూ ఒక పద్ధతి అవలంబించాడు. కేకలుపెట్టే హంగామాకన్న దీనివల్లే మంచి ఫలితాలు కన్పించేవి.

పరమాయితో "ఓహో! కీళ్లవాతమా ! పాపం గడ్డురోగమే వచ్చిందే! సరిగ్గా యుద్ధం ప్రారంభమయి నువ్వు సైన్యంలో చేరాల్సివచ్చినప్పుడే ఈకీళ్లరోగం రావటం, రెండూ ఒక్కసారే కలిసిరావటం గమ్మత్తుగానే ఉందే! పాపం ను వ్విల్లా జరిగిందని మహాఆందోళన పడిపోతున్నావుకదూ!" అన్నాడు.

"చిత్తమండయ్యా! ఇల్లా అయిందే అని నేను మహాఆందోళనే పడుతున్నానండి" అన్నాడు పరమాయి.

"ఏమిటీ! పాపం మహాందోళనకూడా పడుతున్నాడటండీ - ఇంత కీళ్లవాతంలో కూడా మాకోసం ఆందోళనపడ్డావంటే ఎంత మంచోడివిరా బాబూ! ఉత్తప్పుడల్లా కంచెమేకలాగా గంతులేస్తూ పరుగులెట్టాడుగాని, 'యుద్ధం' పేరు చెప్పేటప్పటికి, కీళ్లవాతంతో మోకాళ్లు పట్టుకుపోతాయి. నీకు మోకాళ్లు బాగా నెప్పలెట్టూంటాయి అనుకొంటాను."

"చిత్తమండయ్యా! మోకాళ్లలో మహాఘోరంగా పోట్లు పొడుస్తూన్నట్లుంటుందండి."

"ఉహూ! పాపం రాత్రిళ్లు తరబడి నిద్రకూడా పట్టదుకాదూ, ఏం? ఈ కీళ్లవాతమే మహాగడ్డురోగంలే! చాలా పీడిస్తుంది కూడా— మాకు మునుపు కీళ్లవాతపు రోగులు వచ్చారులే! వాళ్ల రోగం శుభ్రంగా కుదిర్చిపంపించాం. మహారాజులకు పెట్టిన ఆస్పత్రులలోకన్న ఇక్కడ రోగాలు ఇట్టే కుదిరిపోతాయి. ఇక్కడినించి పరుగులు దీస్తూ యుద్ధరంగానికి బయలుదేర్తారు" అని పరమాయికి పథ్యప్రకరణములో ఒకటిరెండు నాల్గు చికిత్సలు పురమాయించాడు. నౌకర్లవంక తిరిగి "సున్నం సబ్బు బాగా కలిపి, వీడికి ఎనిమా పట్టించండి. ఆ మంటతో రోగంగీగం ఎగిరిపోయి, ఒక్క పరుగులో యుద్ధరంగంలో పడ్తాడు" అని తక్కిన రోగులవంక తిరిగి—

"ఈ డాక్టరు వట్టి తెలివితక్కువ దద్దమ్మ— వీడి కంట్లో కారం కొట్టవచ్చు అనుకొంటున్నారేమో—పొరపాటు!—నాదగ్గిర మీపప్పులేమీ ఉడకవు—మీదొంగవేషాలన్నీ నాకు శుభ్రంగా తెలుసు—మీకు యుద్ధం ఎగవేసే పిరికి రోగం తప్ప మరేం రోగమూ లేదు. సాటి సైనికులంతా ప్రాణాలుకు తెగించి యుద్ధం చేస్తూంటే, ఇక్కడ హాయిగా ఆస్పత్రిపక్కల్లో పడుకొని, యుద్ధం అయిపోయేదాకా, కులాసాగా కులుకుదామనుకొంటున్నారు కాబోలు- అదేం కుదరదు.—ఇక్కడ నా వైద్యం రుచి చూశారంటే ఇరవైయేళ్లయినా కూడా అర రాత్రి కల్లోకూడా ఉలికిపడి. లేస్తూ, 'బాబోయ్!' అని కేక లేసేటంతగా, మీకు నా పేరు జ్ఞాపకం ఉంటుంది—జాగ్రత్త!" అని వాళ్లను హెచ్చరించాడు

ఒకరిద్దరు రోగులు తమరోగం నయమైందనీ, యుద్ధానికి వెళ్తామనీ విన్నవించుకొన్నారు. డాక్టరు తన చికిత్సాప్రాశస్త్యాన్ని ఉగ్గడిస్తూ, "ఆచివరి రెండుపథ్యాలూకూడా వాళ్లకు పెట్టి సైన్యంలోకి పంపమ"ని నౌకర్లకు ఆర్డరు వేసి, ఆనాటికి అక్కడనుంచి మళ్లిపోయాడు.

పరమాయికి ఎనిమా పట్టటానికి వచ్చిన నౌకర్లతో పరమాయి ఇల్లా అన్నాడు:

"నేను 'అమ్మో, గిమ్మో' అన్నా మీరేం వెనక్కితీయొద్దు. మీపని మీరు సరిగ్గా చేసేయండి. చక్రవర్తి సేవలో వెనకాడమని మీరు ప్రమాణంతీసుకొన్నారు;జ్ఞాపకం ఉంచుకోండి. మీనాన్నకు—మీఅన్నకు తమ్ముడికీ, ఎనిమా పట్టాల్సివచ్చినా మీ కేమీ జంకకూడదు. తొణక్కుండా బెణక్కుండా మీపని మీరుచెయ్యాలి. ఈ యుద్ధంలో ఆస్ట్రియాకు పెట్టని కోటల్లాగా పనిచేసి, విజయం చేకూర్చేవి ఈ ఎనీమాలే అని గుర్తించుకోండి. మీరు ధైర్యంగా ప్రవర్తిస్తే విజయం మనదే" అని వాళ్లకు కర్తవ్య బోధ చేశాడు.

మర్నాడు డాక్టరు గ్రున్‌స్టీను "మిలిటరీ హాస్పిటల్లో ఎల్లా ఉం"దని పరమాయినిఅడిగాడు.

"చిత్తమండయ్యా—బహుచక్కగా ఉన్నదండి—నాకు ఈ మిలిటరీ హాస్పిటల్ బాగా నచ్చిందండి—ఇంత చక్కగా నడుపుతూన్న సంస్థ మరేదీ లేదండి" అన్నాడు.

ఆ పొగడ్తకు ప్రతిఫలంగా, మూడు మోతాదులు క్వైనైనూ, నాల్గు మోతాదులు ఆస్పిరినూ గ్లాసెడు నీళ్లల్లో కలిపి ఇచ్చి, డాక్టరు తన ముందే తాగమన్నాడు.

విషపాత్రను స్వీకరించినప్పుడు, సోక్రటీస్ అయినా ఏమాత్రమైనా చలించాడేమో తప్ప, పరమాయి, గ్లాసెడుమందు గుటగుట త్రాగేయటంలో అణుమాత్రమూ సంచలించలేదు.

డాక్టరు పరమాయిపై, పథ్యపంచకమూ ప్రయోగించాడు. తడిగుడ్డలలో చుట్టబెట్టి "ఎల్లా ఉం"దని అడిగాడు.

"చిత్తమండయ్యా, సముద్రస్నానం చేసినట్టుండండి" అన్నాడు నగుమోముతో పరమాయి.

డాక్టరు లోలోపల పళ్లు పటపట కొరుక్కొని "ఇంకా కీళ్లవాతం ఉందా?" అని అడిగాడు.

"చిత్తమండయ్యా—ఎందుకనో కీళ్లవాతం ఎక్కువౌతుందేగాని తగ్గటం లేదండయ్యా!" అన్నాడు పరమాయి ఆశ్చర్యం వెలిబుచ్చుతూ.

డాక్టరు పరమాయికోసమని కొత్త పథ్యాలు ఆలోచించాడు. కాని రోగం కుదిరినట్టు లేదు.

మర్నాడు మళ్లీ ఓ "మిలిటరీ డాక్టర్లసంఘం" రోగులను పరీక్షించటానికి వచ్చారు.

"నాలికచూపించమని" ప్రతిరోగినీ అడుగుతూ కదుల్తున్నారు.

పరమాయి మొహం కందగడ్డలాగా అయిపోయేటంతగా నాలిక బాగా బైటికి సాపాడు.


అల్లా వెళ్లబెట్టి—"చిత్తమండయ్యా—నాకున్న నాలిక అంతా అదేనండి" అన్నాడు.

దానితో పరమాయికీ డాక్టర్లకూ మధ్య వాగ్వాదం పెరిగింది. తాను నాలుక అంతా చూపించకుండా దాచి దొంగవేషం వేస్తున్నానని అనుకొనిపోతారేమో, కాదని చెప్పటానికే

(15 వ పేజీ చూడుడు)

రు 22/8- సెంటర్ సెకండు వాచ్

ఉచితము



అపూర్వమైన రిస్టువాచీలు. క్రొత్తకన్‌సైన్‌మెంటు, అందమైన ఆకారములు, క్రొత్తమాదిరి, స్విస్‌మేడ్. ప్రతీది 3 ఏళ్ల గ్యారంటీ.

రౌండ్ క్రోంకేసు 18/8. సెంటర్ సెకండ్ 22/8 ఫ్లాట్‌షేపు 4 రాళ్ల క్రోం 23/- చిన్న సైజు 25/- 7 రాళ్ల క్రోం కేసు 27/- రోల్డుగోల్డు 38/- 15 రాళ్ల క్రోంకేసు 32/- రోల్డుగోల్డు 58/-

రెక్టాంగ్యులర్ కర్వ్‌టాన్యు (బొమ్మలోమాదిరి)
5 రాళ్ల క్రోంకేసు 30/- రోల్డుగోల్డు 35/-
7 రాళ్ల క్రోంకేసు 37/- రోల్డుగోల్డు 48/-
15 రాళ్ల క్రోంకేసు 52/- రోల్డుగోల్డు 60/-
ఆలారం టైంపీసు 18/- మేలి 22/- పెద్ద 25/-
పోస్టేజి అదనము- 3 రిస్టువాచీలు ఒకసారి కొనువారికి రు 22/8- రిస్టువాచి ఉచితము

H DAVID & Co.,
Post Box No 11424, Calcutta.

శత్రువులూ - శత్రుత్వమూ

శ్రీ వావిలాల సోమయాజులు

'శత్రువులా? అమ్మ బాబో!' 'అయితే నేం?' ఏమిటా ప్రత్యేకభయంగా నీవూనా శత్రువన్నా, శత్రుత్వమన్నా అంతగా భయపడవలసిన అగత్యం ఏమీ లేదు. తాపీగా ఆలోచిస్తే నీకు ఒకానొకప్పుడు శత్రువులు ఎంతో అవసరమౌతుంటారు. వారివల్ల ఎన్నో ప్రయోజనాలున్నవి. పాశ్చాత్య విజ్ఞానానికి మూలకారకుడైన ప్లూటార్కు మహాశయుడు శత్రుత్వాన్ని గురించీ, శత్రువులను గురించీ నిశితమైన తాత్విక దృష్టితో యోజనచేసి ఒక వ్యాసం వ్రాశాడు. అది చదివితే నీకు భ్రాంతి పోతుంది' అన్నాడు నాతో ఓ అంతర్జ్ఞుడు. నాలోనూ జిజ్ఞాస ప్రారంభమైంది.

అయితే లోకంలో ప్రతి వ్యక్తికీ శత్రుత్వమన్నా శత్రువన్నా ఎంతో జంకుతాడు. ప్రతివాడితో మైత్రినే ఆశిస్తాడు - ఇదే మార్గాన్ని సంఘాలూ, దేశాలూ అనుసరిస్తూ ఉంటవి. కానీ వారు శత్రువు లుండాలని కోరుకున్నట్లు వ్యక్తిగానీ, సంఘంగానీ, దేశంగానీ కనిపించరు. ఈ పవిత్రమైన ఉద్దేశాలకు భిన్నంగా వ్యక్తికిగానీ, దేశానికిగానీ, సంఘానికిగానీ శత్రువు లంటూ ఏర్పడితే సామదానభేద దండోపాయాలతో వారిని రూపుమాపటమూ, 'అజాత శత్రువుల'మనీ 'సర్వలోక మిత్రుల'మనీ అనిపించుకోవాలనే తహతహ విశేషంగా వ్యక్తమౌతుంది. సూక్ష్మంగా ఆలోచిస్తే ఇది ఒక మానసిక జాడ్యం. జీర్ణించిపోయిన ఈ రుజకు కొద్దికొద్దిగా 'తితీక్ష' అనే మాత్రలు మనస్సులో పొరయటం తప్ప వేరే మందు లేదని మా మతం.

'కంటక సంప్రచ్ఛన్నమై సుఖంబునే రతికేళి, జిహ్వకు రుచికర మందునే, యితర వైభవముల్ పదివేలు మాకేల సందేహ? మానవపంబుగల యట్టి మనుష్యుని కెన్నటికీ కంటకుడైన శాత్రవుడు కలిగుండు అటువంటివాడు కల్గినన్' అని స్వర్ణగౌరవముల్ సహించలేని విశ్వవ్యాప్తి చేత మహాకవి శ్రీనాథుడు పలికించాడు. దీనివల్ల శ్రీనాథ మహాకవి మనస్తత్వం గోచరిస్తున్నది. అయితే ఆయన కర్రివ్యాపకత్వానికి సరిపాటిపని లేదేమో భట్టారకోద ఉపాకివులు ఎంత ఉపకరించారో అకపనాద్యభామదులలోచించినట్లు లేదు. శత్రువును గురించి అంతరంగంలో 'తీవ్రవ్యథాప్రచుర్యం' వహించ నవసరమూ లేదు. అనుగుణ్యమైన మనఃప్రబోధాన్ని పొందితే శత్రుత్వము 'అతిఘోరదావానలంగా' పరిణమించనూ లేదు. మహాకవి శ్రీనాథుని మాటలు నిమ్మకొందరు 'సంకటి న్నప్పిక పోయినా' సుఖనిద్ర పట్టటమేది మా సెనింది

కాక, ప్రమాదంలేదు; 'రతికేళి సుఖం లేక పోయినా—అది కేవలం మనకు అకలింపటిదై పోయింది కనుక—అంతకంటే ప్రమాదం లేదు; కానీ 'ఋణం కృతాఘృతం పిబేత్' గాళ్లు జిహ్వకు రుచిక మందకపోతే ఎలాగనే భయంతో శత్రువులతో సంధి చేసకోటమో, సమూలంగా శాత్రవవృక్షాన్ని ఛేదించటమో జరుగుతున్నది.

ప్రాచ్యదేశాలల్లో ఇటువంటి అభిప్రాయం అనాదికాలంనుంచీ వస్తున్నది. శత్రువంటేనే వారి ఆలోచనామార్గం చిత్రగతిని నడుస్తున్నది. వారికి సపత్నులనే నామాంతరం వీరు ఏర్పాటు చేశారు. వాళ్లు సతతులై దుఃఖహేతువులట! బహుభార్యాత్వం రూపుమాపటానికి బద్ధకంకణులైన మానవసంఘాలల్లో సపత్నులు సౌఖ్యహేతువులని వాదిస్తే వినేవాడుండడని తెలుసు. కానీ సపత్నుల సౌఖ్యం ఎరగని జాతులు లోకంలో లేకపోలేదు. 'తిరిపెమున కిద్దరాండ్రా పరమేశా గంగ విడువు పార్వతి చాలున్' అని పించుకోటానికైనా పరమశివుడు, ఆదిభిక్షువైనా, అంగీకరించాడుగానీ గంగను విడవటానికి ఒప్పుకోలేదు. 'గంగ గౌరీసంవాదం' చదివితే వారిద్దరి గౌరవమూ, ఖ్యాతీ లోకంలో వ్యాపించటానికి ఒకరికొకరు సపత్నులు కావటమేనని మా నమ్మకం. అందువల్ల శత్రువులు సపత్నులనే మాట అంగీకరించవచ్చుగానీ, దుఃఖహేతువులని ఒప్పుకోటానికి వల్లపడదు.

ప్రాచీనార్య రాజన్యులు 'శత్రురాయవేశ్యా భుజంగబిరుదాంచితులు.' ఈ భుజంగత్వం పరిపాటిగా సాగాలంటే శత్రువు లుండాలని గ్రహించటంవల్లనే నిరంతరమూ శత్రుత్వాలతో రణపీఠీవిహారం చేశారు. వారి ఆస్థానకవులలో అగ్రగణ్యులైన పెద్దనార్యులు 'శత్రుకోటీ తమున శాత్రవకామినీచార నయనబాష్పసలిలములను అవని తడపలేని ఆ రాజు లావును, జీవనంబు వేర చెప్పనేల?' అని సెలవిచ్చి వారి శత్రుత్వాలకు దోహదసేవ చేశారు. అయితే శత్రువును పూర్ణంగా రూపుమాపవలసిందేనని వీరికి అభిప్రాయం లేకపోలేదు. నిరంతరమూ నూతన శత్రువులను వెతుక్కొమని కాబోలు!

'శక్తిహీనుడై నీ శత్రువు తాత్కాలికంగా లొంగినా నీవు నమ్మరాదు; కుటిలమైన ధనుస్సు వంగినకొద్దీ బలీయం కదా!' అన్నది జైబునీసా కవయిత్రి. అటువంటి శత్రువుల్లకూడా ఉపయోగం ఉన్నదా అని ప్రశ్నిస్తే ఔననే సమాధానం మనలో నిద్రపోతూఉన్న జాగరూకతను 'మేల్కొల్పేది అతనే; మన మనస్సును గవని కాపలాదారును చేసేది అతనే. 'నీ శత్రువుతో తిరిగే మిత్రుడి దగ్గరనుంచీ దూరంగా ఉండమన్నాడు' సాడీకవి. శత్రువుల రహస్యాలను మనకు చెప్పటానికి వారితో స్నేహంచేసే మిత్రుడైతే మనం భయపడవలసినవసరంలేదుకదా! దూరంగానూ ఉండనవసరంలేదు. దూరంగా ఉంచినట్లు నటించటం అవసరం. అందువల్ల అతనిని మనం శత్రువునిగానే భావిస్తున్నామని గ్రహించి మన శత్రువు అతణ్ణి అతిబంధువర్గంలో చేర్చుకొని మనస్సువిప్పి చెప్పటానికి అవకాశం కలుగుతుంది. ఇటువంటి మిత్రుడు కాకపోతే అతణ్ణి మిత్రుడని వ్యవహరించటమే పొరబాటు.

అల్పుడైన శత్రువును ఎప్పుడూ అవజ్ఞ చేసి ఊరకోవచ్చు. 'వియ్యానికీ కయ్యానికీ సాటి కావాలన్నారు' పెద్దలు. అందువల్ల సాటి శత్రువును గురించే విశేషంగా ఆలోచించవలసి ఉంటుంది. అటువంటి శత్రువే భంగ్యంతరంగా మనకు మిత్రుడు. మిత్రులకంటే సత్యమైన మిత్రుడు. అతనికి ప్రాణభయం సంభవించే సమయంలో తోడ్పడటం 'రాజనీతి' ఈ తోడ్పాటు అతనికోసమూ, మనకోసమూ కూడాను.

ఈ ధర్మసూక్ష్మాన్ని గమనించినవాడు 'మెత్తని పులి' ధర్మరాజు. ఘోషయాత్రా సందర్భం 'సమస్త రాజ్యవిభవంబు మెరసి' దుర్యోధనుడు 'వనమునన్నోసి వందురినవారని' పాండవులను పరాభవించటానికి వచ్చాడు. గంధర్వుల చేతిలో విజితుడై చిక్కుపోయినాడు. 'సద్యస్కంధ' యజ్ఞదీక్షితుడై ఉన్న అతని దగ్గిరికి ప్రజలు రాజును విడిపెట్టించవలసిందని వచ్చి మొరపెట్టారు. 'పూర్వవైర స్మరణకలుషితుడు' భీముడు 'మనకు జాలిక నరెయ్య మనచేయు పనియ గంధర్వవరులు గూడి తెగనొనర్చిరింత లెస్సయగునె యే భారమును లేక యూరకుండ నొందె మనల జయము' అని అన్నతో అన్నాడు. ఇది సామాన్యదృష్టి. ధర్మరాజు ఈ శత్రువులను ఇంత చులకనగా పోగొట్టుకోదలచలేదు. వాళ్లవల్ల అతని కీర్తి లోకములో వ్యాపించవలసివుంది. ప్రతిజ్ఞాపాలనానంతరం ఏ ప్రజలను అతడు పాలించాడో వారు వచ్చి రాజును విడిపింపవలసిందని యాచించారు. ఇటువంటిసమయంలో 'దుర్యోధనశత్రు'వును విడిపిస్తే అతనికి లోకంలో నీతిమంతుడనీ, శౌర్యవంతుడనీ ఎంత ప్రచారం జరుగుతుందో గమనించి తమ్ములను ఒప్పించి పంపించి ఆ శత్రువును నిలుపుకున్నాడు. శత్రువు ఖరీదు తెలుసుకున్న నీతి నిపుణులందరూ ఈ మార్గాన్నే అనుసరిస్తుంటారు.

ఎరిస్టాఫానిస్ అనే గ్రీసుదేశ తత్వవేత్త శత్రుకోటి మూలంగా మానవజాతిలో, మానవజాతిలోనే కాదు సమస్తప్రపంచ ప్రాణికోటిలోనూ కల్పనాశక్తి, సృజనాశక్తి అభివృద్ధి పొందింది అన్నాడు. ఆలోచించినకొద్దీ ఈ వాక్యంలో అనంతసత్యం అభివ్యక్తమౌతున్నది. శత్రువుల మూలంగా సముద్రగర్భంలో చరించే జలచరాలు ఖడ్గాలవంటి దంతాలను పెంపొందించుకుంటున్నవి. క్రిమికీటకాదులు, వాతావరణాన్ని బట్టి వర్ణం మార్చుకోవటమూ, వాయుపథాంచలాలకు ఎగిరిపోవటమూ, నూతన కంఠధ్వనులను కల్పించటమూ నేర్చుకున్నవి. మానవజాతి చరిత్రలను సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే నేటి నాగరికతంతా శత్రువులమూలంగా రూపొందించినదని స్పష్టంగా చెప్పవచ్చు. వారి, ధర్మాలూ, వారి కళాశాస్త్రాదికాలూ, శత్రువును ఎదుర్కోటానికి సంఘీభావప్రోద్బలకాలుగా ఏర్పడినవే. చైనావారికి శత్రువులు లేకపోతే విశ్వవిఖ్యాతి పొందిన చైనా గోడలు కట్టలని వచ్చేదికాదు. ఆంగ్లేయులు నౌకాయానకౌశలంలో అంతటి అగ్రగణ్యులయ్యేవారూ కారు. మన ఆధ్యాత్మికాభివృద్ధికీ ఇదే మూలకారణమని నిరూపించటం కష్టమైన పని కాదు. అంతరంగ శత్రువులు లేకపోతే దేవతలే లేరు. దివ్యత్వానికి దోహదసేవ చేసేది ఎన్నడూ రాక్షసులే. శక్తిసంపన్నుడు ఎన్నడూ శత్రువుల వృద్ధినే కోరుతాడు. 'నలుసు' లేనిది తెలుపు భాసించదు.


'నీకు ఏబది మంది మిత్రులున్నా చాలదు; ఒక శత్రువును తప్పకుండా చూసుకో' అని ఇటలీదేశంలో ఒక నీతివాక్యం ఉన్నదట! మన దేశంలో 'శత్రుశేషం, ఋణశేషం' మిగల్చరాదని ఒక నీతి వాక్యం ఉన్నది. ఋణం చేయుటమే పనికిరాదు; కానీ 'ఋణశేషం'వల్ల ప్రయోజనం ఉంది. దానిని పూరిగా చెల్లిస్తే పుట్టని నూతన ఋణం 'ఋణశేషం' వల్ల లోకంలో దొరకుతున్నది. ఇది కొంతది ఇవ్వకపోతే పాతది పోతుందేమో నన్న భయంవల్లనే కావచ్చు. అటువంటి ఉపయోగం శత్రుశేషంవల్లకూడా సూక్ష్మంగా ఆలోచిస్తే ఏదో గోచరిస్తుంది. ఈ ధర్మసూక్ష్మాన్ని ఎవసార నమ్మినవాళ్లు సంధిమూలంగానో, సమరమూలంగానో హతమార్చిన శత్రువులకోసం అత్యధికంగా విలపించటం సహజం.

సాటి శత్రువు విషయంలో 'బ్రతికి బ్రతకనివ్వు' అనే తత్వం అత్యుత్తమమైంది. అయితే అతని విషయంలో ఎప్పుడూ జాగరూకత వహించవలసిన మాట సత్యం. అతనిలోని గుణాలకు కళ్లుమూసుకుంటే 'ఎంతటి ఇంద్రమహేంద్రజాలుడైనా' ఇబ్బందులనే ఇనుప సంకెళ్లలో చిక్కుపడవలసివస్తుంది. సమయం తప్పిన తరువాత బృహస్పతివంటి బుద్ధిమంతులు మంత్రులైనా ప్రయోజనం ఉండదు. 'శత్రోరపి గుణా వాచ్యా, వాచ్యా దోషా గురోరపి' అనే దేశభాషాసూక్తి ఇందుకే పుట్టివుంటుంది. పురుషోత్తముడు శత్రువుగా మెచ్చుకొనే 'సహస్రాక్షుడనే' జయవిజయులు పూర్వం మూడు

(16 వ పేజీ చూడుడు)



69 జన్మదినోత్సవంనాడు, నూలు వడుకుతూన్న డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు.



డాక్టరు పట్టాభి, వారి అర్ధాంగి రాజేశ్వరమ్మగారు.

నెరసిన వెంట్రుకల ఔషధము

రంగుపూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్స తెల్లనిరంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును గుణం కానిచో ధరఖాస్తు వాపసుచేయబడును. తెలుపు కొంచెమైయుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగాయుండిన రూ 5-0-0

గమనింపు — ఇది మెదడుకు కంటికి మంచి పోషణ ఇచ్చు ఔషధము.

Dinrakshak Aushadhalaya,
No. 214 P. O. Rajdhanavar (Hazaribagh.)

భారతరాజకీయాలు :

రాజ్యాంగప్రణాళిక

భారతరాజ్యాంగచట్టంలోని ప్రాథమిక హక్కులకు సంబంధించిన, చట్టాలు తగు సవరణలతో ఆమోదించింది.

ముంగు సర్వ భారతీయ పౌరులకు, ఉద్యోగులకు సమానావకాశాలుండాలన్న విషయంపై చర్చ జరిగింది.

ఏ ఒక్క పౌరుడుగాని, జాతి, మత, వర్ణ, కుల, స్త్రీపురుషభేద, జన్మస్థానాది, విభేదకారణంగా, ప్రభుత్వ ఉద్యోగాలలో దేనికీ కూడా అనర్హుడని తోసివేయటానికి ఏంతమాత్రమూ అవకాశము లేదు. ఈసంస్థలో నిమ్నజాతులకు ఆయా ఉద్యోగాలలో, విస్తృతంగా ప్రాతినిధ్యం ఉండే అధికారావకాశం ఉంచవలెనన్న విషయం తగురీతిగా గమనించబడుతుంది, అని చట్టంలో ప్రకటితమయిఉంది

డాక్టరు అంబేద్కరు, దీనికి రెండు సవరణలను ఒప్పుకొన్నారు "ఏ వ్యక్తిగాని, మత కారణంగా, ఉద్యోగానికి అనర్హుడని నిషేధించబడరాదను కపూర్ గారి సవరణ ఒకటి. రెండోది అల్లాడి కృష్ణస్వామి అయ్యగారి సవరణ. రెండోక్లాజులో ఈమాటలను కలపాలని కృష్ణస్వామి అయ్యగారు ప్రతిపాదించారు ఈ ఆర్టికల్ పార్లమెంటువారు, కొన్ని ప్రత్యేక తరగతి ఉద్యోగాల విషయంలో, ఆ మండలాలలో ప్రాదేశికంగా ఉంటున్న వ్యక్తులే ఆ ఉద్యోగానికి అర్హులని నిర్ణయించవలసివస్తే, ఈ క్లాజులోని వాక్యము ఏవీ అందుకు అభ్యంతరము కాకూడదని సవరణలో ఉంది.

పౌరుల ఉద్యోగార్హతను మొదటిక్లాజు సర్వసామాన్యంగా నిర్ణయించి భారతీయ పౌరసత్వ సార్వత్రిక హక్కులను విశదీకరించిందికాబట్టి, ఈ సామాన్యస్థితికి ప్రత్యవాయంగా ఈ సవరణలు చేర్చవలసివచ్చిందని నిరూపించారు ప్రత్యేక సంకుచిత పరిస్థితులలో, జన్మసిద్ధమైన స్థానికనివాసము, ఉద్యోగార్హతకు ప్రభుత్వము నిర్ణయించవలసివస్తుంది గాన జన్మసిద్ధమైన ప్రత్యేక హక్కుగా ఆయా స్థానాలలో ఉద్యోగార్హతకు అవకాశం వుండాలని కృష్ణస్వామి అయ్యగారు విశదీకరించారు ఈ రెండు సవరణలూ సభవారు ఆమోదించారు.

ఇక పౌరుల ప్రాథమిక హక్కులపై మరసటి రెండు రోజులూ చర్చ సాగింది భారత పౌరుల స్వాతంత్ర్యపత్ర సారాంశమనబడు ఈ ప్రాథమిక హక్కుల చట్టాన్ని సభవారు ఆమోదించారు. ఈ చట్టంప్రకారం ప్రతిపౌరునికీ సహజంగా ఈ క్రింది ఏడు హక్కులూ ఉంటయి.

(1) వాక్స్వాతంత్ర్యము ; (2) శాంతియుత సమావేశ స్వాతంత్ర్యము ; (3) సంఘస్థాపనా స్వాతంత్ర్యము ; (4) యావద్భారతభూమిలో స్వేచ్ఛావిహార స్వాతంత్ర్యము ; (5) ఇచ్ఛాయుతముగ భారతభూమిలో ఎక్కడైనా నివసించగల స్వాతంత్రము ; (6) ఆస్తిపాస్తులను ఆర్జించుకొనుటకు, క్రయవిక్రయాదికము లొనరించుకొనుటకు స్వాతంత్రము ;(7) ఇచ్ఛాయుతముగ, స్వవృత్తి, వాణిజ్య వ్యాపారాదుల వహించగల స్వాతంత్ర్యము.

స్థూలముగా, ప్రతి వ్యక్తికి ఈ స్వాతంత్ర్యాలన్నీ ఉంటాయి అయితే ఇవి చట్టబద్ధంగా, సమిష్టి క్షేమకరమైన పరిమిత పరిధిలలో ఉండగలందుకై, వీట్లకి ప్రత్యవాయములుగా ప్రభుత్వానికున్న హక్కులుకూడా, ఆ చట్టభాగంలోనే నిర్వచించబడ్డాయి

పత్రికా స్వాతంత్ర్యాన్ని కూడా రాజ్యాంగ నిబంధనగా చేయాలని కొందరు సభ్యులు వాదించారు. ఆయుధ రహితంగా సమావేశమవచ్చు అన్నదానిలో "ఆయుధ రహిత"మన్న మాట ఉండకూడదని ఆక్షేపణలు తెలిపారు.

పత్రికా స్వాతంత్ర్యము వ్యక్తి స్వాతంత్ర్యములో భాగమేననీ, పత్రిక కూడా ఒక వ్యక్తి అభిప్రాయ ప్రకటనమే గనక, వ్యక్తి అభిప్రాయ ప్రకటకున్న హక్కులూ, నిబంధనలూ, నిషేధాలూ, అన్నీ కూడా, పత్రిక విషయంలో కూడా అల్లాగే అన్వయిస్తాయి కాబట్టి, ప్రత్యేకంగా దీన్ని పేర్కొనవసరం లేదన్న వాదాన్ని సభవారు ఆమోదించారు.


వాక్స్వాతంత్ర్యంలో "రాజద్రోహము" అన్నమాటను తుడిచిపెట్టి, తత్స్థానే ప్రజాక్షేమభంగకరంగా నటువంటి, సమేతుతకమైన నిర్బంధాలకు లొంగి, అవినీతికరమూ, పరదూషణాయుక్తము, అపనిందాస్పదమూ, కాని విధానంలో, శాంతియుతంగా ప్రభుత్వపక్షాన్నైనా కూడా హేతుయుతంగా ఆక్షేపించి తొలగింపగల హక్కు సర్వసామాన్యమయ్యే విధానంలో వాక్స్వాతంత్ర్యశాసనం అమలులో ఉండేరీతిగా సభవారు ఈ చట్ట భాగాన్ని ఆమోదించారు.

ఏ వ్యక్తిఅయినా ఒకే నేరానికి ఒకసారికన్నా ఎక్కువగా శిక్ష అనుభవించ అవకాశం లేకుండా చట్టంలో సవరణ నిమిడ్చారు మరణ శిక్షను రద్దు చేయవలసిందిగా కొందరు సభ్యులు ప్రతిపాదించారు కాని, ఈవిషయం ప్రాథమికహక్కులలో చేర్చటం, దూరదృష్టియుతం కాదేమో. కావలిస్తే న్యాయస్థానవిధానాలలో అవకాశమున్నంతవరకూ అవలంబించవచ్చునేమో చూడవచ్చునని సభవారు ఆ విషయాన్ని తోసివేసుకొన్నారు.

వ్యాపారస్వాతంత్ర్యాన్ని ఉటంకించే ప్రణాళిక 16వ సూత్రాన్నికూడా సభవారు ఆమోదించారు. "ఈప్రణాళిక 244వ సూత్ర నిబంధనలకు లోబడియున్నా, పార్లమెంటు చేయగల ఏచట్టానికైనా లోబడియున్నా, యావద్భారతదేశమంతట, వర్తకవాణిజ్యాది సంప్రదింపులు జరుపుకొనే స్వాతంత్ర్యమును ఈ 16వ సూత్రము ఆమోదిస్తుంది." సంతానం గారు ఈసూత్రము చట్టంలో ఉంచటాన్ని సమర్థిస్తూ, 244 సూత్రము, రాష్ట్రాంతర వాణిజ్యాది విషయాల్లో, ప్రభుత్వపు నిరోధక హక్కులను ప్రతిపాదిస్తుందే గాని, యావద్భారత పరంగా వాణిజ్య వ్యాపారాలకు స్వేచ్ఛఉన్నట్లు ముందు ప్రాతిపదికంగా ఉద్ఘాటించడం ఆ సూత్రమాత్రం చేత సంభవించదు కాబట్టి, ఈ వాణిజ్యాది కాలలో స్వేచ్ఛను ప్రాతిపదికంగా సూత్రంలో నిర్వచించాల్సిన అవసరాన్ని విశదీకరించారు సభవారు ఈ సూత్రాన్ని ఆమోదించారు.

తరువాత, మానవులను మానవులుగా దాసదాసీలుగా, అమ్మటంగాని, బలవంతంగా ఉచితంగా వారివల్ల సేవలుకొనే దురాగతాలు న్యాయశాస్త్రరీత్యా శిక్షార్హాలౌతాయని, దానిసవ్యాపారాన్నీ, తదంతర్లీనమైనదానిసత్వపుపడుపు వ్యాపారాదులనూ నిషేధిస్తూ, ప్రాతిపదిక హక్కులను నిర్వచించే సూత్రాలను సభవారు ఆమోదించారు.

14 ఏళ్ల లోపలి పిల్లలనెవరినీ, వారి ఆరోగ్యానికి భంగకరమయ్యే గనులలో రాత్రి పనులలోగాని, తదితర పరిశ్రమలలోగాని, కూలికి నియమించకూడదని నిషేధించే, తగువారి సూత్రాన్ని కూడా సభవార్లు ఆమోదించారు.




కాన్ స్టిట్యూషన్ క్లబ్బులో పట్టాభిగారికి ఢిల్లీ ఆంధ్రులు సన్మానపత్రము సమర్పించినప్పుడు, డాక్టరుగారినిఉద్దేశించి రంగాగారు ఉపన్యసించినారు.



జనరల్ కరియప్ప జనరల్ చౌదరి

లెఫ్టినెంటు జనరల్ కరియప్పగారిని భారతప్రభుత్వము సర్వభారత సైన్యానికి కమాండర్ ఇన్ ఛీఫ్‌గా నియమించారు.

ఇంతవరకు పశ్చిమ సైన్యాధిపత్యంలో జి. ఓ. సి. ఇన్ ఛీఫ్‌గా, లెఫ్టినెంటు జనరల్ కరియప్పగారు పనిచేశారు. జనరల్ సర్ యఫ్. ఆర్. ఆర్. బుఛర్‌గారు, ఛీఫ్ ఆఫ్ ది ఆర్మీస్టాఫ్‌గానూ కమాండర్ ఛీఫ్‌గానూ వ్యవహరించుచున్నారు. 1949 జనవరి 15నుంచి కరియప్పగారు వారిస్థానే తమ నూతన పదవిని స్వీకరిస్తారు.



శ్రీ సోమంచి యాజులుగారు.

ప్రభుత్వం వారికి వ్యవసాయపు సూత్రుల కొత్త స్కీము దాఖలుచేసిన వ్యవసాయపు ఇంజనీరు.

శ్రవ్యనాటిక :

శాకుంతలం

శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ

[వ్యక్తులు కాళిదాసు, శకుంతల, మురారి, పడవవాళ్లు]

౧

శకుంతల—

'వేయిపడవలు
కృష్ణపై తెరల నెత్తినవి—
వేయిపడవల కృష్ణ
వొడలు విరుచుకపాతి
కొండుచటియల నరికివచ్చి—పరువులో
గ్రొత్త సుడులెన్నిటినో త్రొక్కె.'

ఏనుగంత మేఘం క్రమ్ముకురాగా ఉరుముల్తో మెరుపుల్తో భూనభాలు దద్దరిల్లేలా వాన కురుస్తుందేమో. ఎక్కడన్నా కాస్సేపు తల దాచుకోవాలి. అదుగో ఆ కనపడే పాకలోకి పోయి నుంచుంటాను '

కాళిదాసు—'ఇక్కడ ఎవలో వేయి పడవలపాట పాడారు ఈమే కాబోలు.. పడవవాళ్ల పిల్లయి వుంటుంది. ఎంత పుష్టిగా వుందో (గంభీరంగా) ఎవరు నవ్వు? పడవలరేవుకి దారి కొంచెం చూపించగలవా, ఓ అణా యిస్తాను.'

శకుంతల—'ఏ పడవలరేవు?'

కాళిదాసు—'వేయి పడవలరేవు.'

శకుంతల—'నిజంగా మీకు దారి తెలీదా. నేను చూపిస్తే తెలుస్తుందా?'

కాళిదాసు—'ఓ తప్పకుండా. భీమన్న వలసపోవాలి '

శకుంతల—'నాకు తెలుసుగాని చూపించ దలుచుకోలేదు '

కాళిదాసు—'అణాకు చెడతావు. . '

శకుంతల లోకానికి బ్రతుకంతా అణా పైసల్లో యిమిడివుంది.

విసుగెత్తి విసుగెత్తి
విసుగులో దలలెత్తి
దలలెత్తి దలలెత్తి
తలపులో ఎలుగెత్తి—

ఇట్లా పారిపోయివచ్చేశాను, భీమన్నవలసలో మిమ్మల్నెవరేనా ఫలానా పోలిక లున్న అమ్మాయి కనుపించిందా అంటే లేదని నిస్సందేహంగా చెప్పండి, చెబుతారు గదూ?'

కాళిదాసు—'ఎవరో పిచ్చిది కాబోలు. నాకెందుకు నాదారి న్నే పోతాను '

శకుంతల—'ఏమంటున్నారు? నే చేసినది పిచ్చిపనా? ఎంతమాత్రం కాదు. నాగరికతకు భ్రమసి - నన్ను నమ్ముకున్న మేనరికాన్ని వద్దని - నవనాగరికుణ్ణి కట్టుకున్నాను కట్టుకుని కాపరం చెయ్యలేక వచ్చేశాను అంతే '

కాళిదాసు—'అయ్యో పాపం మనస్సు చెడిపోయింది కాబోలు '

శకుంతల—'నేను గనుపించినట్లు మీరెక్కడా అనకండిసుమా!'

కాళిదాసు—'ఏం అంటే? ఏం ప్రమాదం?'

శకుంతల—'ఎక్కడో నేను సుఖపడితే నే చాలని అనుకునే—మా బావ వింటే దుఃఖిస్తాడు—'

కాళిదాసు—'ఎవరు—మీ బావ? అతడు దుఃఖిస్తేమాత్రం ఏమిటీ మీకు వచ్చే నష్టం?'

శకుంతల—'మీకు తెలీదా—నేను పరాయి వాళ్లసొత్తయ్యానని విని సగం కృంగిపోయిన మనస్సుతో పిచ్చివాడిలా కోతులబళ్లో చదువుకుంటున్నాడని విన్నాను'

కాళిదాసు—'అదేమిటి!—కోతుల బడనేది ఎక్కడా వినలేదే నేను'

శకుంతల—'ఎందుకు వినలేదు? రామాయణం కిష్కింధాకాండ ఎన్నడన్నా చదివారా? పోనీ ఆపేరేనా విన్నారా?'.

కాళిదాసు—'ఇది మరీ బాగుంది—ఇంతకీ మీబావ కూడా ఓకోతి అన్నమాట. ఇందుకేనా యింత ఆర్భాటం పద మీయింట దిగబెడ్తాను'

శకుంతల—అబ్బ! చెప్పేది వినండి. కిష్కింధలోని కోతులన్నీ దేశాల్ని చుట్టిచుట్టి పశ్చిమానికి వెళ్లాయి అక్కడ వుండిపోయి పాశ్చాత్యులుగా మారి మళ్లీ మనదేశాని కొచ్చి క్రొత్తగా బళ్లు తెరిచాయి. అక్కడకు పోయి చదువుకొంటున్నాడు - అదేదో వైద్యం కాబోలు '

. కాళిదాసు—'పాపం తెలివైనదే - ఎందువల్ల మతి భ్రమించిందో. (పైకి) నువ్వతన్ని చేసుకోకపోవటం అటుంచి కోతి-కొండముచ్చు అని అందరిదగ్గరా అంటున్నావుగదా. అతనికి కష్టంగా వుండదూ?'

శకుంతల—'అలాంటివాడు కాదే - అతని మంచితనం మీ కెట్లా తెలుస్తుంది? ఎప్పుడూ కోపంకూడా తెచ్చుకోడు. ఒకవేళ అలాంటిది వస్తే అందువల్లకూడా నేనే ఎక్కువ సుఖపడతాను. కోపంవస్తే తనపక్క తనే వేసుకునేవాడు - తన పుస్తకాలు - గదీ - తనే శుభ్రం చేసుకుంటాడు - ఆలాంటప్పుడు ఏం బావా, అంటే మొగానికి చేతులడ్డంబెట్టుకు వ్రేళ్లసందునుంచి నవ్వుతాడు - అంతే గప్ చుప్ - ఎక్కడి దొంగ లక్కడే. అన్నీ మాయమౌతాయి.'

కాళిదాసు—'నీవిలా ఎక్కడనుండి వస్తున్నావు? వానకూడా వచ్చేటట్లుంది. మీది భీమన్నవలసేనా? నేనూ ఆ వూరే వద్దామనుకుంటున్నా '

శకుంతల—'నేను మీతో రాలేను సుమండి మళ్లీ ఆయన వచ్చి కాళ్లవేళ్ల బ్రతిమాలినా రాను ఎన్ని మాటలు చెప్పారనుకున్నారు నీకోసం గుండెకాయ చీల్చియిస్తా - నీ పాదాలవద్ద చనిపోతా - నీకోసం నేను ఏదైనా త్యాగం చేస్తాను - నా రాణివి - నా దేవతవు-నా భాగ్యానివి - నా కంటిపంటవి ఛీ! ఈ మాటలకు మోసపడి - యీ హోదాకు కక్కూర్తిపడి కాదూ, బావను నాకక్కర్లేదని అవమానించింది ఈయన మళ్లీ నాదగ్గర నేను నమ్మేటట్లు నీవే నా సర్వస్వం అని, చివరకు మళ్లీ యింకో చుప్పనాతిని చేరదీస్తే నా మతి ఒక్కమారు చలించదూ? ఛీ! ఛీ! పాపిష్టిమనుష్యులు!'

కాళిదాసు—'అతడు నీకన్యాయం చేసినందుకు - నువ్వు తిరిగి మీ బావకు న్యాయం చేస్తే సరి - అంతేకాని యిలా చెట్టాపుట్టా తిరిగి ఏం ప్రయోజనం? పద పద '

శకుంతల—'నాగుణం ఇంకొకరి కిష్టమైతే - నాగుణాల్ని యింకో స్థానానికి మేతకిస్తానా?'

కాళిదాసు—'(నవ్వుతూ) మీ బావేగా పరవాలేదు '

శకుంతల—'అట్లా గనకండె బావమట్టుకు ఎందుకు వస్తాడ '

ఇల్లాలి కౌ నాకు యిసుక దిబ్బలు యిండ్లు,
చూరులే దీయింట, సూర్యుడే చుట్టమ్మ
ఏ యతిది తా గడుపునే - నాయింట
యీ యతిది కే మిత్తునే?'

కాళిదాసు—'ఈయతిది అంటే అప్పుడే వచ్చాడనే నీవూహ'.

శకుంతల—'కాదు. ఊరికే అన్నాను పిచ్చి దాన్ని '

కాళిదాసు—'ఎందువల్లనో నా మనస్స కరిగిపోతోంది ఇంత తెలివైనదానికీ పిచ్చి ఎందుకో! వదిలేసి వెళ్లటానికి మన స్సంగీకరించదు. సరే వూళ్లోకి తీసుకెళ్లి వదిలేస్తాను.'

శకుంతల—'ఏమిటి గొణుక్కుంటున్నారు. రండి. మీకు నేను చూపిస్తాగా వేయిపడవల రేవు '

కాళిదాసు—'సరే పద. అదుగో నావ యీ ఒడ్డుకు వస్తోంది అదేనా రేవు?'

శకుంతల—'అవును పూర్వం కృష్ణదేవరాయలు ఏటికడ్డంగా పడవల్ని నిలేసి అవలి ఒడ్డున శత్రుసైన్యాలమీదకు హఠాత్తుగా దండయాత్ర సాగించిన చోటు యిది'

కాళిదాసు—'అవును - అలెగ్జాండరు పోరస్‌మీదకు యిట్లానే దాడిచేశాడు - ఇక్కడ దిగుడుదిగుడుగా వుందే - రా! నామాట విను. నువ్వుకూడా రా! అవతలి ఒడ్డు చేరాక మీయింటి కెళ్లిపోదువుగాని - '

శకుంతల—'ఊహూ! నేను రానే రాను-మీరు వెళ్లిపోండి'.

కాళిదాసు—'నీకు మతి చెడిపోయింది నిన్ను ఏ విధంగానైనా రక్షించాలి -ఊ. యిప్పుడు చెప్పు ఎందుకురావు? ఏయ్ పడవఅబ్బీ! ఇంకా ఒడ్డుకు పట్టించు మేం వస్తున్నాం.

శకుంతల—'నేను రానంటూంటే - ఏమిటీ బలవంతం?'

కాళిదాసు—'వీల్లేదు - నువ్వు యింట్లోంచి పారిపోయివచ్చేశావ్ - నిన్ను మీవాళ్ల కప్పజెప్పాలి'

శకుంతల—'ఉండండి చెయ్యి వదలండి! అబ్బ,చంపేస్తున్నారు ఇదుగో జారిపోతున్నా- జారిపోతున్నాను'

సరంగు—'పడవ వదిలేస్తున్నాను. మీరు వచ్చేదా, లేదా?'

కాళిదాసు—'ఉండు సరంగూ - మేం వస్తున్నాం '

శకుంతల—యేం రాం - పోనియ్! పడవ-'

సరంగు—మొగుడూ పెళ్లాల తగూలాట కాబోలు - ఎప్పటికి తెమల్టం- వదిచేస్తాను—'

కాళిదాసు—'ఏమైనా యీవిడ్ని వదలటానికి వీల్లేదు పిచ్చివాళ్లకు బలం ఎక్కువ కాబోలు—లాగుతూన్నా లొంగటం లేదు - ఊ! ఊ!! (రొప్పుతూ) అయ్యో! జారిపోయిందే - దొర్లిపోతోంది - సరంగూ పట్టుకో!'

సరంగు—'ఒరెయి సుబ్బా! ఒరేయి వెంకటేశం! రంగా! బద్దెన్నా! రండర్రా, రండర్రో! మనిషి పడిపోయింది గెన్లో!'

పడవాళ్లు—'వస్తున్నాం - ఎక్కడా - ఎక్కడా—'

సరంగు—'ఈదండర్రా-వలెయ్యరా రంగా - మంచి వడిగా వుంది-వాలుకి పోయి వలెయ్యరా- ఇదుగో బుడగ లొస్తున్నాయి-యిక్కడ ముందు చూడండి—'

కాళిదాసు—'అయ్యో! అయ్యో! నిండు ప్రాణం ఎంతపని జరిగింది!'

పడవాళ్లు—'ఏదీ ఎక్కడా కొంగన్నా చిక్కటంలేదు వడిలో వాలు కొట్టుకు పోయినదో ఏమో - '

సరంగు—'బద్దెన్నా - గట్టుమీదున్న వాళ్లందర్నీ పిలవర్రా వలలన్నీ పరిచి ఏరంతా గాలించాలి ఏదో మొగుడూ పెళ్లాల తగూలాటనుకున్నానుగాని - యిట్లా జరుగుతుందనుకో లేదు'

కాళిదాసు—'ఇదెక్కడవస్థ - మొగుడూ పెళ్లా లనుకుంటున్నారు కాబోలు కర్మం!'

పడవాళ్లు—'ఊ దొరికింది! దొరికింది! సుబ్బడివల్లో చిక్కడ్డది లాగండర్రా - నేను కాస్సి లాక్కుండి - ఒళ్లు గీసుకుపోతుంది'

సరంగు—'అరేయ్. ముందు నెగళ్లెయ్యండి- తుక్క తెచ్చి-ఇంతకూ ప్రాణం వుందో,లేదో?'

కాళిదాసు—'ఏదీ - చల్లగా ముద్దకట్టిపోయింది శరీరం'.

సరంగు—'మరి నీట్లో పడితే తడిసి ముద్దకట్టకేమవుతుంది? శ్వాస అడ్డంలేదు'

కాళిదాసు—'నాకు నాడి తెలియదు,ఎట్లా, బ్రతికివుందో, లేదో - ఉపకారానికిపోతే అపకారం ఎదురయింది.'

సరంగు—'మేం - అట్లా అవతలి కెళ్తాం - పెళ్లానికి పొడిబట్ట కట్టవయ్యా - చూస్తూ కూర్చున్నావేం?'

కాళిదాసు—'నాచేత బట్టకూడా కట్టిస్తారు కాబోలా భగవంతుడా ఇంతకే - యీ మంట బ్రహ్మాండంగా యిలా వెలుగుతూవుంటే - యీ వెలుగులో యీ అపరిచితకు సేవ చెయ్యమని నన్ను నియోగించినట్లు తోస్తోంది విధి.'

సరంగు—'మేం అవతలిఒడ్డు కెళ్లి వస్తాం - బదెన్నా, నువ్విక్కడ సాయం వుండరా! బాబూ! ఆ మంటలో చేతులు కాళ్లు కొంచెం వెచ్చగా కాయండి ఒళ్లంతాకూడా ఓమారు కాకుండా మూడునాలుగుసార్లు అరిచేత్తో రాస్తే వేడి అందుకుంటుంది

కాళిదాసు—'సరే అట్లాగే - ఏమి ఆశ్చర్యంగా వుంది సంఘటన నాకు దారిలో యీ మనిషి తారసిల్లటం ఏమిటి? ఇంతకీ నేను దారి చూపమంటే వచ్చింది పాపం! ఏదో వాళ్ల వాళ్లకు అప్పచెపుదాం అనుకున్నాం గాని- యింతలో యిట్లా జరుగుతుం దనుకోలేదు. ఇంతకీ యీ అమ్మాయితాలూకు మనుష్యులైనా కనుక్కోలేదు ఎవరో? ఓహో! ఏం విచిత్రంగా జరుగుతయి సంఘటనలు. ఏం చేస్తాను- కాళ్లు పడతాను - వేడి అందుకుంటే తెలివొస్తుంది - '

బద్దెన్న—'బాబూ భీమన్న వలసలో ఎవరింటికి వెళ్తారు?'

కాళిదాసు—'మురారి అని దివాణంలో లేడూ? అక్కడకు మధ్యలో యీలా జరిగింది. ఏం చెయ్యను?'

బద్దెన్న—'ఏం చేస్తారు? వచ్చేటప్పుడు చిలకా గోరింకల్లా వచ్చారు ఇంతలో అమ్మగారి కిల్లా జరిగింది ఇంకా నయం, నీళ్లుకూడా త్రాగివుంటే ఏమయ్యేదో—'

కాళిదాసు—'నేను కాదంటే మట్టుకు వీళ్లు నమ్మతారా? ఏదీ - నాడి అందుకుందే— యింక పరవాలేదు కాస్సేటికి స్మృతి వస్తుంది '

బద్దెన్న—'ఐతే - యివిగో, పాలు - యివి కొంచెం వెచ్చచేసి తెస్తాన-కొద్దికొద్దిగానీరసం రాకుండా పట్టండి-తెలివొచ్చిన తరువాత.'

కాళిదాసు—'తడిబట్టలతో వుంచటమా! బట్ట మార్చటమా! ఇది చిక్కు ప్రశ్నే! బద్దెన్నా,నువ్వవతలి కెళ్లు, కొంచం బట్ట సర్దాలి—'

బద్దెన్న—'అల్లాగే - బాబూ!'

కాళిదాసు—'నాకు చేతులు రావటంలేదు. యీపని ఎట్లా చెయ్యను - పరాయి స్త్రీ. అయ్యో! ప్రాణంకన్నా ఎక్కువా? ముందు యీ పంచె పూర్తిగా కప్పుతాను ఈ బ్రహ్మాండాన్ని ఆవరించుకుంటూ వుండే జ్యోతిముందర యీ అపరిచితను నగ్నగావించి చూడలేను. ఆ పాపానికి కండ్లు పొడిచేసుకోవాలి - చేతులతో మారుస్తాను. (కండ్లు మూసుకుని) భగవంతుడా, యీమె శరీరంలోని ప్రత్యంగాన్నీ స్పృశిస్తున్నాను ఇందుకు నన్ను క్షమించాలి అయ్యో! నాకు చీరకట్టడం తెలియదే—పోనీ ఎల్లాగో ఓలా—కట్టేస్తా '

బద్దెన్న—'బాబూ! మురారిగారొస్తున్నారు - రానిచ్చేదా?'

కాళిదాసు—'రానియ్, రానియ్ ఒరేయ్ చూడరా - నా అవస్థ - '

మురారి—'ఇదేమిటి? నువ్వేనా - దీన్ని రక్షించింది ఒరేయ్ కాళీ! ఇది నా భార్యరా!'

కాళిదాసు—'అరె! ఆశ్చర్యంగా వుందే!'

మురారి—'సరే- ఆకట్టడం పూర్తి కానీయ్ ఈ పాలు కాచినవేనా- నేను చల్లారబోస్తాను నువ్వూ యిప్పుడే వస్తున్నావన్నమాట నా బ్రతుకిట్లా ఐపోయింది నేను చెప్పలేదూ - వెనక 'శకుంతల' అని - నే పెండ్లి చేసుకోబోతున్నాననీ - ఆమే యీమె వారంరోజులబట్టే సుస్తీగా వుండి- హఠాత్తుగా మతి చలించి యింట్లోంచి పారిపోయి వచ్చేసింది. నేనూ వెతుకుతూనే తిరుగుతున్నా'

కాళిదాసు—'ఒరేయ్ - ఆ పాలు యిట్లా తీసుకురా! కదుల్తోంది అదుగో చూస్తోంది - పిచ్చిచూపు కాదు - యీమారు మామూలు చూపే - '

మురారి—'ఉండు ఉండు - ఇదుగో పోస్తున్నా - గుటకేసిందా? ఆ! వేసింది. శకుంతలా! శకుంతలా!'

శకుంతల—'ఇప్పుడు నే నెక్కడున్నాను?'

మురారి—'వేయిపడవల రేవులో—'

నారసింహలేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, వికారము, విన్నత్తువ, శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని. పెరిడేపి-నెల్లూరు జిల్లా

బ్రాంచి : 7 సీనువెందలి వీధి, మద్రాసు.

కథానిక

'కుర్రాడు'

[రుడ్యార్డ్ కిప్లింగుకు కృతజ్ఞతతో]

రచన శ్రీ 'సుధ'

లేకలేక కలిగిన ఉన్న ఒక్క కుర్రాడూ లేకుండాపోయిన దుఃఖంతో కుంగిపోయి, స్మశాన వాకిట దిక్కుమాలిన వానిగా విడిచి రాలేని, కరగి కన్నీటి, కాల్వగా ప్రవహించే ప్రేమతో దిగులుగా, దీనంగా చైతన్య హీనంగా, వచ్చే వెంకన్న ముఖం నన్ను కదల లేని కాయంగా చేసింది నాకు హృదయం ఆగిపోయిన ట్లయింది

"బా బూ!" వెంకన్నలోని ఎన్నికలల మహాసముద్రమో ఒక్కమారు దుఃఖముగా విరిగి పడ్డది!

"బాబూ! " గట్టు తెంచుకుని పోయే మహానదిలా కారే కన్నీటితో బద్దలైన హృదయంతో, నోట మాటరాక, కాళ్లమీద పడి పోయాడు అర్థమయింది కుర్రాడు

పాపం, కుర్రాడు! ఈవారం రోజుల నుంచీ కుర్రాడిని చూడలేకపోయిన నా కళ్లు తమ విచారం వెలిబుచ్చుతూ, ఇక చూడలేని నిరాశతో జాలిగా కన్నీటితో

గతవారం రోజులనుంచీ నాలో అవ్యక్తంగా ఏదో వెలితి. మొదటిసారిగా, నేను గులాబి తోట దాటి వెళ్లి నాకూడ "దండాలు బాబూ!" వినిపించలేదు—కుర్రాడు కనపించలేదు దిన చర్యలో ఏదో పెద్దలోపం ఏర్పడినట్టయి పోయింది! పాపం, అంతకు ముందు రోజు తన ఆనంద సౌధానికిజరిగిన !అన్యాయానికి బాధ పడుంటాడు నిన్న డాక్టరు చెప్పిన దానినిబట్టి, 'కుర్రాడు చాలా అపాయస్థితిలో ఉన్నాడు. జబ్బు ముదిరిపోయింది. ముందుగా జాగ్రతపడి సరియైన మందులు వాడంటే ఇంత వరకూ వచ్చేది కాదు ఇప్పుడు బతకడం తండ్రి అదృష్టం మీద ఆధారపడివుంది!' అప్పటినుంచి నా మనసు స్మృతిలో లేదు కుర్రాడు !

కుర్రాడికీ నాకూ ఉన్న అనుబంధకాల ప్రమాణంలో కొన్ని నెలలే అయినా, ఆత్మీయంగా కొన్ని సంవత్సరాలు—

అసలు వెంకన్నకు ఆరేళ్ల ఈకుర్రాడున్నాడని నాకు తెలియనే తెలియదు ఇంతకాలం నుంచీ నా బంగళా ఆవరణలోనే వుంటున్నా, చూడనేలేదు, కొన్ని నెలల క్రితం వరకూ హుం... ఆ నాటినుంచీ కుర్రాడికీ నాకూ అనుబంధం వెంకన్న ఎప్పటినుంచో సేవకుడుగా ఉంటు న్నాడు పాపం భార్య పోయాక కుర్రాణ్ణి తన చేతిమీదే పెంచుకుంటూ వచ్చాడు. నా ఒంటరి జీవితంలో నాకు అన్ని సౌకర్యాలూ చెకూరుస్తూ, ఎంతో విశ్వాసంతో నా దగ్గిరే వుంటు న్నాడు కుర్రాణ్ణి పెంచడంవచ్చిన తరువాత కూడ, ఎప్పుడూ నాకు ఏవిధమైన లోపం రానీయలేదు. బంగళా అంతా తనఅధీనంలోనే వుంచి పోయేవాణ్ణి నా భార్య పోయిన ఆరుమాసాల నుంచీ జీవితంలో నైరాశ్యం, అసంతృప్తి, కలగ జేసుకుని జీవితం దుఃఖమయం చేసుకోకుండా ఏదోలా గడిపి, కాలం వెళ్లబుచ్చడంకోసం పని కల్పించుకోవడం కోసం అవసరమై ఆఫీసు మేనేజిమెంటు స్వయంగానే చూసుకోడం— సాయంత్రం షికారు—రాత్రులు తరచు ఏ స్నేహితులతో మొత్తంమీద ఇంటిలో చాలా తక్కువ కాలం గడుపుతున్నాను

సుమారు ఆరుమాసాల క్రితం

నేను ఆఫీసునుంచి తిరిగివచ్చి, కాఫీ తీసుకుంటున్నా.

"ఇది యతిమాన్నకి పనికిరాందేమో, బాబూ!" ఉన్నవని తెలియకుండా వదిలేసిన ఏ సామానులో నుంచో తీసిన, రూపుచెడిన ఒక బొమ్మ చూపుతూ అడిగాడు, వెంకన్న. ఆ అడగడంలో తన కిష్టం లేక ఎవరో చేసిన బలవంతంవల్ల కాదన లేక విసుగ్గతినరీతి వ్యక్తమవుతూంది. "మీ యజమాని ఇనప్పెట్టిలో దాచుకునేది కాదులే, అది లయితే, నాకు పనికిరానిదివంట వెంకన్న కెందుకో—" నవ్వుతూనే అన్నాను "చ్చమించాలి—నేను అడుకోనాక్కాదు " నేను నవ్వుతున్నా చెప్పుకుపోతున్నాడు

"కుర్రాడు దీనికోసం పేణాలు తీసేస్తు న్నాడు, బాబూ!" అన్నాడు వెంకన్న

"సరే—వాడి కివ్వు" అన్నాను నేను వెంకన్నకు ఇంత కుర్రాడున్నాడని తెలుసుకోడం ఇదే తొలిసారి అయితే, వాడికి ఇ దిక్కుడున్నట్టు ఎలా తెలిసిందనేది నాలో సమస్య

ఆ మరునాడు ..

ఆఫీసునుంచి వస్తూనే గదిలోకి వెడుతున్నా, మెల్లిగా—ఏదో ఆలోచించుకుంటూ. గదిలో నీడలా! ఎవరు? ! నా రాక గమనించనేలేదు—గోడ నన్న చిత్రాలు చూస్తూ తన్మయత్వంలో వీడే కుర్రాడు—వెధవ, నే లేకుండా ఈ గదిలోకి ఎందుకు వచ్చాడు? ఏం పాడుచేస్తున్నాడో రోజూ? కుర్చీలాగి కూర్చున్నా. నిర్ఘాంతపోయి, నో రావులించి కళ్లు తేలేశాడు హడలిపోతున్నాడు. "ఏమిట్రా తీవ్రంగా పరిశీస్తున్నావ్?"

"బాబూ !" ఏడుపు మొదలుపెడుతున్నాడు

"పో—" అంటూ, "వెంకన్నా"—పిలిచేను వస్తూనే వెంకన్న పోబోతున్న కుర్రాణ్ణి చూశాడు ఏదో కొంప మునిగిందనుకొన్నాడల్లే వుంది—"కొంప తీశావు దొంగగాడిద— ఇక్కడి కెందుకొచ్చావు, వెధవ?" అని కొప్పడుతూ భయంతో "రచ్చించాలి బాబు—నా కుర్రాడు వాడు—ఈ ఆరేళ్లనుంచీ పెంచుకొస్తున్నాను—దొంగగాడిద " నన్నేదో క్షమార్పణ వేడబోతున్నాడు

"ఏం జేసేనని? నేను గాడిదనా?" మహా పౌరుషంగా అన్నాడు కుర్రాడు, సుద్దేసింది నాకు

'పోనీ' అన్నట్టు సైగచేశాను, వెంకన్నతో—కుర్రాడు కాళ్లీడ్చుకుంటూ పోయాడు వెంకన్న పనులలో పడ్డాడు ఇదే కుర్రాడిని తొలిసారి చూడటం ఆ మర్నాటినుంచీ ప్రతిరోజూ కనపించేవాడు కుర్రాడు నేను సాయంత్రాలు గులాబితోటలోంచి నడిచి అలా షికారుపోయే వేళకు సరిగ్గా ఆ ఆగ్నేయమూల పొదలలోంచి లేచేవాడు 'దండాలు బాబూ' అంటూ చిరునవ్వుతో స్వీకరిస్తూ "అడుకోం " అంటూ పోయేవాణ్ణి

ఒకరోజున అలా వెళ్లాను కుర్రాడు! వెంకన్న నాదగ్గిరనుంచి తీసుకువెళ్లిన బొమ్మ వాడు చేస్తున్నాడల్లేవుంది! చుట్టూ పువ్వులవి అలంకరించి, వాటిచుట్టూ ఇసుకతో గట్టూ, ఆ చుట్టూ రంగురంగుల గాజుముక్కల ప్రహరీ ఎంతో ఎంతో కళా నైపుణ్యంతో. కుర్రాడు. సౌధం ఇంకా నిర్మాణదశలో వుంది

తోటమాలిని పిలిచి, "ఏమిట్రా ఇదంతా— గులాబులకు నీరు వస్తుందా, ఆ పక్కనుంచి?" అన్నాను

"కుర్రాడు ఏదో అడుకుంటాడుబాబు! మన గులాబీలకు ఏమీ అడ్డు నేను—చిత్తగించండి, ఏం తమాసాగా ఏత్తిన్నాడో కుర్రాడు!" అన్నాడు మాలి.

అవును—నిజమే కుర్రాడు • బొమ్మ చూసి అచ్చంగా బొమ్మ తయారు చేసేస్తున్నాడు! చుట్టూ ఆ వనం, సౌధం, ప్రహరీ! ఏం కుర్రాడు!.. గదిలో గోడనున్న చిత్రాలు పరిశీలిస్తూ తన్మయుడై, పోయాడు—పాపం ఏమిటో అనుకున్నా.. కుర్రాడు! కళాదేవి మూర్తీభవించిన ఏ మహాశిల్పి కాబోతున్నాడో! కుర్రాడు కళారవి! ఇలా కాదు—వాడికి సరియైన ప్రోత్సాహమిచ్చి ముందుగా, వాడు నిర్మించే సౌధానికి తోడ్పడి పూర్తిచేయిద్దాం— అనుకున్నా అలా కొన్నాళ్లు—ప్రతిరోజూ అదే సైముకు నేను గులాబీతోటలోంచి పోవడం పొదల్లోంచి లేచి కుర్రాడు 'దండాలు బాబూ!' ముత్యాలు ఒలికేటట్టు అనేవాడు!

పదిరోజులక్రితం

గులాబితోట దాటేస్తున్నా మనసులో ఏదో పెద్ద కొరత ఏర్పడినట్టయి నిలిచి పోయాను. చూశాను—అవును! 'దండాలు బాబు' ముత్యాలు రాలలేదు! కుర్రాడేడి! పోయి చూశాను! బొమ్మలు రెండూ పడి పోయి ఉన్నాయి—కొత్తదాని చేయి విరిగింది- చుట్టూ అంతా కలియదొక్కేసి పువ్వులు, ఇసుక, అంతా చిందర వందరగా !

నాకు చాలా బాధ కలిగింది కుర్రాడు పాపం ఎంత బాధపడ్డాడో!

తోటమాలిని అడిగి తెలుసుకున్నా అంతకు ముందే ఏదో కుక్కవస్తే నా కుక్క వెళ్లి కలియబడ్డదట రెండూ కొట్లాడి అదంతా అలా చేశాయి! కుర్రాడు మూసుకుని ఏడ్చుకుంటూ పోయాడు

మర్నాడు ప్రొద్దుటే లేచి వెంకన్న మకాం కేసి వెళ్లాను కుర్రాడు ఏడ్చుకుంటున్నాడు, పాపం ఆ దృశ్యం చూడలేకపోయా— అపుడు వాడు నాలోకి చూసిన చూపు • !

"భయంలేదులే, పో నీ రా— ఈ సారి పెద్దది, మంచిది తయారు చేద్దువుగానిలే" ఊరడించి వచ్చేశాను. • దుర్మార్గులెవరో, నాకు కోపంవచ్చి అదంతా అలా తొక్కించేశానని చెప్పేరట. పాపం... కుర్రాడు! నోమాటలు విషంగా తీసుకున్నాడు కాబోలు.. •

మర్నాడు వెంకన్న, కుర్రాడికి కొంచెం జ్వరంగా వుందని చెప్పేడు—నా డాక్టరు దగ్గిరే మందు తెచ్చేనని చెప్పాడు ...

సాయంత్రం అక్కడకొచ్చేసరికి 'దండాలు బాబూ' లేదు ఈవారంరోజులనుంచీ కుర్రాడు లేవగానే, ఏమి కావాలంటే అదిస్తూ వాడి లోని కళాకౌశలం, శిల్పచాతుర్యం ప్రోత్సహించి • ఏదో చేసేయాలని ఏవేవో అనుకుంటున్నా • కుర్రాడు!

ఆ బొమ్మలు, విరిగిన చేతితో సహా తీసి గదిలో బల్లమీ దుంచా కుర్రాడు!—

ఈ వారంరోజులనుంచీ నాలో అవ్యక్తంగా ఏదో వెలితి ..

నిన్న డాక్టరు కుర్రాడి స్థితి చెప్పిన దగ్గర నుంచి నామనసుస్మృతిలో లేదు

ఈ వేళ ఆఫీసునుంచి రాగానే గదిలోకి వెడుతున్నా బల్లమీది బొమ్మలలో కుర్రాడు కనపడ్డాడు.

చటుక్కున వెనక్కి తిరిగి నడుస్తున్నా— నాకు హృదయం ఆగిపోయి నట్టయింది—దిగులుగా, దీనంగా, చైతన్యహీనంగా వెంకన్న ముఖం నన్ను కదలలేని కాయంగా చేసింది... కుర్రాడు!

—

కథానిక

ఇంతే కాబోలు...??

శ్రీ ఆకెళ్ల సూర్యనారాయణ

"ఏమండీ! ఇంట్లో బియ్యం నిండుకున్నాయండీ!" అప్పుడే స్నానంజేసి వచ్చి బడికి వెడదామని పంచె కట్టుకుని చొక్కా తొడుక్కుంటున్న శాస్త్రితో అంది భార్య విశాలాక్షి

"సరే పట్టుకువస్తాను" వంచిన తల ఎత్తకుండానే సమాధానం చెపుతూ పెట్టెమీద పడి ఉన్న పుస్తకాలు తీసుకున్నాడు శాస్త్రి

"పిల్లలకు చద్దిఅన్నము కూడా లేదు. ఎల్లా తెస్తారో ఏమిటో?" దిగులుగా అంటూ భర్త మొహంలోకి చూసిన విశాలాక్షి కేసి శూన్యంగా చూసేడు శాస్త్రి

"జీతాలు యింకా రావు గాబోలు?" చెమ్మగిలిన కళ్ళతో అతనికేసి చూస్తూ అడిగింది

"అప్పుడే ఎక్కడి జీతాలు—క్రిందటి వారమేగా పుచ్చుకుంటప్పి యింతే కాబోలు మన జీవితాలు." నిట్టూరుస్తూ పుస్తకాలు చేత్తో తీసుకొని మెట్లు దిగి వీధిలోకి వెళ్ళిపోయేడు గుడ్ల నీరు పమిటికొంగుతో తుడ్చుకుంటూ అక్కడే చతికిలబడింది విశాలాక్షి


పేరు విశ్వనాథశాస్త్రి అయినప్పటికీ, అందరకూ అతనిని శాస్త్రి అని పిలవటమే అలవాటు అతనిది ఆ ఊరే. స్కూలుఫైనలు తప్పి పోవటంచే హయ్యరుగ్రేడు ట్రయినింగు అయి మెల్లిగా ప్రాపకంవల్ల స్వగ్రామంలోఉన్న బోర్డుస్కూల్లో మాష్టరీ సంపాదించాడు. పది సంవత్సరాల సర్వీసు అతనికి గడచిపోయింది ప్రవేశించినది ఇరవైరూపాయిల జీతంల్లో. శాస్త్రి ఉద్యోగంలో ప్రవేశించినపుడు దేశ కాలపరిస్థితులు మాగున్నాయి తల్లీ, తనూ, భార్యా ముగ్గురూ జాగ్రత్తగానే కాలక్షేపం జేసేవారు. శాస్త్రిది అనుకూలదాంపత్యం. విశాలాక్షికి చెప్పలేని ఓరిమి ఉంది. సంసారంలో ఎన్నో ఇబ్బందులు పడినా, ఎప్పుడూ తన బాధను కించిత్తైనా శాస్త్రికి తెలియనిచ్చేది కాదు శాస్త్రికి ఉన్న ఆస్తి ఒక్క తాటాకుల యిల్లుమాత్రమే కాలం నుండి పోతోంది పరిస్థితులలో విపరీతమైన మార్పు వచ్చింది కాని శాస్త్రి ఆర్థికవిషయాలు మాత్రం గొర్రెతోకలాగుననే ఉన్నాయి. పది సంవత్సరాల సర్వీసులోనూ, అతని జీతం అయిదు రూపాయిలు పెరిగింది. గొర్రెతోక బెత్తెడే. యింక అతని సంపాదన పెరుగదు. అతనికే కాదు. ఇతని సాటి ఆ బోర్డులోని ఆ ఉపాధ్యాయులకూ అంతే. శాస్త్రి అప్పుడప్పుడు తన ఉద్యోగం సంపాదనా చూచుకొని ఎంతో బాధపడేవాడు. తనతో చదువుకొని తనతో పాటు స్కూలుఫైనలు తప్పిపోయిన తన మిత్రులు కొందరు యితర డిపార్టుమెంటులలో వెళ్లి, ఎంతో ఉచ్ఛస్థితి ననుభవిస్తూ, దోసిళ్లాది సంపాదించుకుంటున్నారు వారితో సమాన యోగ్యతలు కలిగినా అధోగతిలోనున్న తన బ్రతుకును తలుచుకున్నప్పుడల్లా, అతని హృదయం కుమిలిపోయేది. ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఎంతో గౌరవముందనుకునేవాడు చిన్నతనంలో బంట్రోతుకంటెకూడ అధమాధమ స్థితిలో నున్నతన ప్రాథమికోపాధ్యాయ స్థితిని తలచుకుని మనోవ్యథతో కుమిలిపోయేవాడు

ఆర్థిక విషయాలు అధోగతిలో నున్నాయని సంసారం పెరగటం మానుతుందా? శాస్త్రి పెద్ద కూతురుకు యిప్పుడు ఎనిమిదేళ్లు. రెండో పిల్లకు ఆరేళ్లు వెడతాయి మూడోపిల్లకు నాలుగోఏడు వచ్చింది. నాలుగో పిల్ల తప్పటడుగులు వేస్తోంది. అదిగాక నెలనుంచి విశాలాక్షికి అన్నహితవు

(16 వ పేజీ చూడుడు)

చెవికంద

చిత్రచిత్ర




"సైరన్ గొట్టందగ్గర పత్తి పట్టితే తగులడి మండుతుంది."

వినబడని ధ్వనులు వేడిని పుట్టిస్తాయట!

మామూలుగా మాటలు వేడిని పుట్టిస్తాయని మన మెరుగుదుము. అంటే ఆలంకారికంగా మాత్రమే. అనగా, "మాటకు మాట తెగులు" కాబట్టి కోపతాపాలు మానవుల మధ్య ఘర్షణలు, ఫలితాలై, వెప్టపుట్టించటం ఎరుగుదుము.

అల్లా ఆలంకారికంగా కాకుండా 'ధ్వని' సంచలనం వల్లనే యథార్థంగా ఉష్ణం కలుగుతుం దని నవీన భౌతిక శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

హైస్కూలు మాత్రంగా చదువుకున్నవాళ్ళకు కూడా, ధ్వనులు ఎల్లా కలుగుతాయో చూచాయగానైనా తెలుసును. మనను ఆవరించుకొన్న గాలి, పదార్థము, అందులో అణువులు వున్నాయి. ఆ అణువులలో ఒకచోట అవిరళంగా గాఢసంచలనం కలిగినప్పుడు, శబ్దతరంగాలు బైలుదేరి ధ్వనులుగా మనకు వినబడుతాయి. ఇక్కడ శబ్దగుణము గాలిలోని అణువుల సంచలనానికుంది. ఏ అణువు కా అణువు తన ఉన్నస్థానంలోనే డోలాయమానంగా శీఘ్రసంచలనం అనుభవిస్తుంది. నీళ్ళల్లో రాయి వేసినప్పుడు నీటి తటంమీద తరంగాలు రాయి వేసిన చోటునుంచి బయలుదేరినట్లు, గాలిలో కదలిక కలిగించినప్పుడు ఈ సంచలన మూలస్థానంనుంచి ఆ



టెక్నిషియన్లు ఈ సూపర్ సైరన్ ధ్వనులవల్ల చెవులుపాడవకుండా రక్షణలుఉంచుకొంటారు.

సంచలనం అణువునుంచి అణువుకు పాకి, శబ్దతరంగమై గాలిలో నలుమూలలా విస్తరించుకొంటుంది. మన చెవులపై ఆ తరంగము పడ్డప్పుడు, ధ్వనిగా వినబడి మనం అవగాహన చేసుకోగలుగుతాము. కాబట్టి మనం మాట్లాడినప్పుడు, గాలిలో నీటిలో బెడ్డలు విసిరిన పనే చేస్తున్నాము.

ఇల్లాంటి తరంగరూపమైన కదలిక అణుపదార్థ సహితమైన చోటా అణుపదార్థ రహితమైన చోటా కూడా ఉంది. వేడి, వెలుగూ, విద్యుదయస్కాంత తరంగాలూ (Electric magnetic waves) మున్నగునది పదార్థ రహితంగాకూడా శబ్దిస్తాయి. ("శబ్దము" -ఆకాశగుణము అని మన పూర్వులు చెప్పినదాన్నిబట్టి, ఎలక్ట్రోమాగ్నెటిక్ తరంగాలకే శబ్దతరంగాలు అన్నమాట బాగా అన్వయిస్తుందని తోస్తుంది. కేవలం గాలి మొదలైన పదార్థం ఆవారం చేసుకొన్న శబ్ద తరంగాలు, ధ్వనితరంగాలు అనటం నయమేమో?)

మన కంటితో సామాన్యంగా చూడగల, వెలుగురంగులు (తరంగ సంచలన తీవ్రతనుబట్టి రంగులు ఏర్పడుతాయి) నీలిమనుంచి, ఎరుపు రంగుదాకా, ఇంద్రధనుస్సులో గల రంగుల మధ్యాంతరకానికి చెంది ఉంటాయి. కంటికి కనబడని, తీవ్రమైనవి, మందమైనవి కూడా వెలుగు తరంగాలు, మన దృష్టి కందనివి, అతి నీల కాంతి కిరణాలు, అవిశోణకాంతి కిరణాలూ, (Ultra violet and Infra red rays) అని ఉన్నయని, శాస్త్రవిద్యార్థులకు పరిచయమే.

అదేరీతిగా, గాలిలో కలిగే ధ్వనులలోకూడా, మన చెవి కందని అతి తారధ్వని తరంగాలూ, అతి మంద్ర ధ్వని తరంగాలూ ఉన్నయి. ఇందలి మొదటిరకం తరంగాలను సూపర్ సోనిక్సు (Supersonic Sound waves) అంటారు. వీట్ల సంచలనంవల్ల మనకు ధ్వని ఏమాత్రమూ వినబడదు. కాని ఈ ధ్వని తరంగాలు చేయగల పనులు. అనేకం ఉన్నాయి. ఇవి వేడిని పుట్టిస్తాయి. ఆ ఉష్ణంతో కాఫీలు కాచుకోటం, కాగితాలు తగలబెట్టటం మొదలైన నిత్యకృత్యాలుకూడా జరుపుకోవచ్చు. ఈ తరంగ ప్రసారంవల్ల, ఆహారపదార్థాలను స్టెరిలైజ్ చేయవచ్చును. మిశ్రమ పదార్థాలను బాగా కలిసేటట్టు చెయ్యవలసివస్తే—ఉదాహరణకు రెండు రంగులు బాగా తుణ్ణంగా కలిసేట్టు చేయాలంటే, ఈ అతితారధ్వనితరంగాల ప్రయోగంతో చేయవచ్చు. పొగ, పొగమంచు మొదలైనవాట్ల నన్నిటిని చెదరగొట్టి వాతావరణాన్ని తేటగా పరిశుభ్రంగా చేయాలంటే ఈ ధ్వని తరంగాలు పనికివస్తాయి. చివరికి బట్టలను 'డ్రైవాష్'లో శుభ్రపరచాలన్నాకూడా ఈ తరంగాలు ఉపకరిస్తాయి.

ఉన్న నీటిఅణువులను, ఉధృతం
కదల్చివేస్తుంది. కాని సర్వసా
రణంగా అణువు తన స్థావరాన్ను
కొంచెం తొలగించబడ్డప్పుడు, మళ్లీ
స్థానం చేరుకొనేందుకు ప్రయత్నిస్తుం
ఉదాహరణకు ఉయ్యాలను తీసుకొం
ఉయ్యాలను ఒకవైపుచివరికి ఉ
వదుల్తాము. ఉయ్యాల తన స్థావరమై
స్థానం చేరుకొనేందుకు వేగంత
వెనక్కి మరలుతుంది. కాని
వేగంవల్ల, ఆ స్థానం చేరినం
మాత్రాన ఆగకుండా రెండోవైపు
ఊగుతుంది. అయితే రెండో
కూడా స్థావరమైన స్థానం కాదు.
వేగంతో ముందుకు సాగిందేకా
మళ్లీ మామూలుగా జడంగా ఉన
ప్పుడు ఉన్నస్థానానికి రావటాని
మళ్లీ వెనక్కి ఊగుతుంది. ఇల్ల






ఈ "సూపర్ సైరన్" గొట్టంలో కాఫీ తయారు చేయవచ్చును. ఫ్లాస్కులో నీళ్లుపోసి సైరన
"గ్లాస్‌వూల్" వేడెక్కి ఫ్లాస్కులో నీళ్లను ఉడకబె

ఇంత ప్రయోజనకారి అయిన ఈ నిశ్శబ్ద ధ్వనులను కావలసినచోట ప్రసరింప చేయాలంటే, 'సైలెంటు సౌండు జెనరేటరు' అనే ఒక చిన్న యంత్రాన్ని వాడితే చాలును. ఈ యంత్రం చిన్న టేబిల్ రేడియోసెట్టు అంతే ఉంటుంది. ఒక ఎలక్ట్రిక్ స్విచ్ తగిలిస్తే ఈ నిశ్శబ్ద ధ్వనులను ప్రసరిస్తుంది.

ఈ యంత్రంవల్ల కలిగే అతీత ధ్వనులకు అనేకమైన ప్రయోజనాలు ఉన్నయని శాస్త్రజ్ఞులు కనిపెట్టున్నారు. ప్రతి పరిశ్రమలోనూ, ఏదో ఒక విధంగా ఈ "అతీతధ్వని" ప్రయోగాలకు ప్రయోజనం ఉంటుందనే గ్రహిస్తున్నారు ఈ శబ్దశాస్త్రజ్ఞులు.

మళ్ళీ ఒకసారి "ధ్వని" తత్వం చర్విత చర్వణం చేసికొందాం. ధ్వని అనేది ఒక తరంగం— వాయుపదార్థ మూలకంగా ప్రసారిత మౌతుంది. ఒక చిన్న రాయి ప్రశాంతంగాఉన్న నీటిలో వేసినప్పుడు అలలు బయలుదేరటం చూస్తాం. రాయిపడ్డచోట, అక్కడ

మొదట మనం ప్రక్కకు లాగినప్పు
ఇచ్చినబలం పూర్తిగా తగ్గుకుంట
క్షీణించివచ్చేదాకా ఊగి, యథ
స్థానానికి వస్తుంది. ఇక్కడ ఊపువే
చిన్నదైనా పెద్దదైనాకూడ ఒక్కొక్క
ఊపుకు సహజంగా ఊపినప్పుడు పట్టే
కాలంమాత్రమే ఒకటిగానే ఉంటుం
దీనినే సింపిల్ హార్మోనిక్ మోష



నీటి ఆవిరితో పొగకమ్మినట్లు ఉ
మా


నిశబ్దాలు

ప్రయోజనాలు

అంటారు. తన స్థావరమైన స్థానంలో నుంచి కదిలించబడ్డ ప్రతి అణువూ కూడా, (పరిమితులలో నున్నంత వరకు)' మళ్లీ తనస్థావరమైన స్థానం చేరుకోటంలో, ఈ ఉయ్యాల గతినే అవలంబిస్తుంది. ఈ సంచలనంలోని తీక్ష్ణత్వవల్ల, ఆ అణువుయొక్క ప్రక్క అణువుకూడా ఇదేమాదిరి సంచలనానికి గురిఅవుతుంది. ఆ విధంగా, అణువులు ప్రయాణం చేయనక్కర లేకుండా, ఈ శక్తి మాత్రం, అణువు నుంచి అణువుకు తరంగాలుగా పాకుతుంది. శక్తి ప్రసారము విశ్వములో ఎక్కడే జరిగినాకూడా, ఈ తరంగ రూపంలోనే వ్యాపిస్తుంది. వెల్తురు, వేడి, విద్యుదయస్కాంత శక్తి మొదలైనవన్నీ ఇల్లాగే విశ్వప్రసారం సాగించుకొంటాయి.

స్తాయి. అయితే ఒక సెకనులో ఈ తరంగాల సంఖ్య మారిన కొద్దీ, ఆ తరంగం స్వరూపమే మారుతూంటుంది.

సంగీతములో, ఈ ధ్వని తరంగాల విభేదాలను "స్వరాలు" అని చెప్పి గుర్తిస్తాము. ఒక్కొక్క స్వరము ఒక్కొక్క ప్రత్యేక తరంగ దీర్ఘతను (Wave-length) కలిగి ఉంటుంది. "స్వరము" మారిందంటే వేవ్ లెన్గ్తు మారిందన్నమాట. ఒక సెకనుకు పుట్టున్న తరంగాలసంఖ్య తక్కువయిన కొద్దీ స్వరము తక్కువ అవుతుంది. ఎక్కువయిన కొద్దీ స్వరము ఎక్కువవుతుంది. మనకు వినబడే స్వరాలలో మంద్రస్వరంలో సెకనుకు 16 తరంగాలు మాత్రమే పుట్టున్నాయన్నమాట. మనం వినగల



ఈ ధ్వనులను ఉత్పత్తిచేసే "సూపర్ సైరన్"

స్వరాలలో, సెకనుకు 12,000,000 తరంగాలదాకా ఉద్భవించే, అతితార స్వరాలుకూడా తెప్పించవచ్చును. కాని ఈ ధ్వని ప్రసారాన్ని కావలసిన వస్తువులన్నిటిమీదా ప్రయోగించటానికి యంత్రం అంత అనువుగా ఉండదు.

ఇంతకన్న ఇప్పుడు "మెకానికల్ సూపర్ సైరన్" అనే యంత్రంలో ఈ ధ్వని ప్రసారం సాగిస్తున్నారు. దీనితో సెకనుకు 34,000 తరంగాలుండే స్వరాలదాకా కల్పించవచ్చును.

గాలిని బాగా ఎక్కువవత్తిడిలో ఈ "సైరన్"లోని పెట్టెలోకి నింపుతారు. అత్యధికపీడనంలో ఉన్న గాలిని, అతి సన్నని రంధ్రాలద్వారా వదులుతారు. కాని ఈ గాలి ఈ రంధ్రంలోకి ప్రవేశించేముందరే, ఒక అంపపువళ్లలాంటి ఆకులున్న చక్రం అతివేగంతో తిరుగుతూ, గాలిదోవలో ఉండి, గాలినికూడా చిన్నచిన్న బిందువులుగా నరుకుతుంది. ఒక్కొక్క బిందువు ఆ వేగంలో ఒక్కొక్క ధ్వనితరంగం అవుతుంది సైరన్ గొంతులోనుంచి, ఈ "స్వరం" చెవులకు వినరాని 'అతితారస్వరం' బైటికి వస్తుంది. లోపలి చక్రాన్ని తిప్పేటప్పుడు ఏ వేగంతో కావలిస్తే ఆ వేగంతో తిప్పటంవల్ల వివిధస్వరాలను కల్పించవచ్చును. ఈ చక్రాన్ని నిమిషానికి 1800 చుట్ల వేగంతో తిప్పితే సైరన్‌లో నుంచి వచ్చే స్వరాన్ని చెవులకు ఏమాత్రం రక్షణ లేకుండా విన్న మామూలుమనిషి బెంబేలు ఎత్తిపోయి అపస్మారం, డోకులూ వచ్చేస్తాయి. చక్రాన్ని 'నిమిషానికి 20,000 చుట్లు చొప్పున తిప్పుతూంటే, సైరనులోనుంచి సన్నగా కీచుమని తప్ప ఏమీ వినబడదుగాని, సెకనుకు 30,000 తరంగాలు ద్భవిస్తున్న "స్వరం" బైలుపడుతూంటుంది.

ధ్వనితరంగాల వేడి

ఈ వినపడని తరంగాలతో అనేక అద్భుతకార్యాలు చేయవచ్చును.

ఈ సైరన్ ముఖంలో, ఒక దూది ఉండను పెట్టిఉంచితే, కొద్ది సెకనులలో దూది రాజుకొని మండటం ప్రారంభిస్తుంది. ఈ సైరన్ పనిచేస్తున్నప్పుడు గిన్నెలో నీళ్లుపోసి సైరన్ గొట్టంపైన పట్టుకొని ఉంటే, అయిదు, ఆరు నిమిషాలలో నీళ్లు ఉడికి పొంగులు వస్తాయి.

ధ్వని శక్తియే కదా! ఈ సైరన్‌లో నుండి వచ్చే ధ్వనిశక్తి, 2 కిలోవాట్ల శక్తికి సమానము. అంటే ఇళ్లలో వాడే 40-వాట్ ఎలక్ట్రిక్ దీపాలను ఏభై యింటిని వెలిగించటానికి కావలసినంత శక్తి అన్నమాట. ఈ శక్తిని అనేక విధాలుగా ఉపయోగించుకోవచ్చును.

ఈ ధ్వనులతో పదార్థాలలోని సూక్ష్మక్రిములను, వ్యాధి క్రిములను, అతితేలికగా నాశనం చేయవచ్చును. గాలిలో దుమ్ము ధూళి అట్టే నిలిచి ఉంటే ఈ ధ్వనిప్రసారంవల్ల ఆ దుమ్ము దిగి క్రిందికివచ్చేసి వాతావరణం శుభ్రపడేటట్లు చేయవచ్చును. పాలను స్టెరిలైజ్ చేసేందుకు పెద్దపెద్ద పాల సంఘాలు వీటినే వాడుతున్నాయి.

పొలాల దగ్గిర ఈ స్వరాలలో తగినవాట్లను వాడటంవల్ల, మొక్కలకు పట్టిన చీడపురుగులూ అవీ నశించటమే కాకుండా, మిడుతలు పక్షులు మొదలైనవాటినికూడా బెదిరించి పొలంచాయలకు రాకుండా చేయగలుగుతున్నారు.

వైద్యశాస్త్రంలోనూ, తదితర పరిశ్రమలలోనూ, ఉంటూన్న అనేక క్లిష్టసమస్యలను ఈ ధ్వనిప్రసారంవల్ల పరిష్కరించవచ్చునని శాస్త్రజ్ఞులు ఆశిస్తున్నారు.






...ట్టం మూతిలోపలికి ఉంచుతారు. ఫ్లాస్కు చుట్టూ "గ్లాస్ఉల్" అమరుస్తారు. ధ్వని వేగానికి ...ంది. ఫ్లాస్కుపైన ఉన్న గరాటీలో కాఫీ ఫొడి ఉంటుంది.

మూల సంచలనంలోని తీవ్రతను బట్టి ఒక సెకనులో పుట్టే ఈ తరంగాల సంఖ్య వేరుగా ఉంటుంది. కాని తరంగాలు ఎల్లాంటివైనా శక్తిప్రసార వేగము మాత్రము ఒకటే స్థిరంగా ఉంటుంది. ఉదాహరణకు, కాంతి, వేడి, మొదలైన విద్యుదయస్కాంత తరంగాలన్నీ ఒకే వేగంతో ప్రసరి


చిన్నస్వరం దాదాపు అదే. ఇక అటు తారంలో, సెకనుకు 18,000 తరంగాలు ఉద్భవించే "స్వరం" దాకా వినగలము. ఆపై స్వరాలను వినలేము. వాటినే సూపర్ సోనిక్సు అంటారు.

ఈ తార అతీత స్వరాలను, విద్యుచ్ఛక్తి ద్వారాగాని, లేదా, యాంత్రికంగాగాని శీఘ్ర సంచలనం వల్లగాని ఉద్భదింపజేయవచ్చును.

ఒక క్వార్ట్జు, స్ఫటికశిలలో విద్యుచ్ఛక్తిని చాలా ఎక్కువ ఫ్రీక్వెన్సీ గల ఆల్టర్నేటింగ్ కరెంటుగా (High Frequency Alternating Current) ప్రసరింప చేస్తారు. విద్యుత్ప్రవాహము అటూయిటూ అతి వేగంగా, మారటంవల్ల, స్ఫటికంకూడా అతివేగంతో, విస్తరించుకోటం కుంచించుకోటం జరుగుతుంది. (ఇదికన్నులకు కనబడదు) దీనివలన ఇంతవరకూ చెప్పిన సూపర్ సానిక్ ధ్వనులు ఉద్భవిస్తాయి. ఇదీ సూపర్ సానిక్ ధ్వనులను ప్రసరింపజేసే యంత్రములో మూలసూత్రము. ఈ



...గొట్టంలో, ఈ ధ్వని తరంగాలు ప్రసరిస్తే, ...ఏ విరిగిపోతుంది.



ఈ సైరన్ నుంచి వచ్చే తరంగాలలో, గోలీలు తేలుతున్నాయి.

బాలానందం

ఐదుగురు స్నేహితులు

మూలం: గ్రిమ్స్ ఫెయిరీటేల్స్
అనుసరణ · శ్రీ అత్త్యం జగన్‌మోహన్

పూర్వకాలంలోని జుమేలియా రాజ్యాన్ని జాదూ అనే మంత్రకత్తె పరిపాలిస్తూండేది. ఆమెకు భర్త పోయాడు. ఒకేఒక కూతురు. పేరు ప్రమీల.

ప్రమీల చాలా అందమయింది, మంచిది. చిన్నప్పట్నించీ తెలివితేటలు కలిగివుండేది.– ఇప్పుడామెకు 16ఏళ్లు వచ్చాయి. చాలామంది రాకుమారులామెను పెళ్లాడుదామని వచ్చేరు. కాని జాదూ ఒక నియమం పెట్టింది. అదేమిటంటే–ఆమెచేసే మూడుపరీక్షలలోనూ నెగ్గాలి. లేదా వాళ్లని చంపివేస్తుంది. పాపం, చాలామంది వచ్చి, నెగ్గలేక చచ్చిపోయారు.

అప్పుడే ప్రమీలకు 18 ఏళ్లు వచ్చాయి. ఆ అమ్మాయికోసం యిప్పుడెవళ్లూ రావడంలేదు. ‘బ్రతికుంటే బలుసాకు తినోచ్చని’ అంతా ఏదో “గంతకు తగ్గ బొంతలతోనే” సంతృప్తి చెందుచున్నారు.

వేరొక రాజ్యాన్ని ఒకరాజు పాలిస్తున్నాడు. అతనికి 20ఏళ్ల ‘కుమార్’ అనే ఒక కొడుకున్నాడు. కుమార్ చాలా ధైర్యశాలి, రూపవంతుడూనూ. అతనికికూడా ప్రమీలసంగతి తెలిసింది. తనుకూడా ప్రయత్నిస్తానని బయలుదేరాడు. తండ్రి ఎన్నివిధాల వద్దని బ్రతిమిలాడినా వినలేదు. ‘ససేమిరా’ అన్నాడు.

రాజకుమారుడు కాబట్టి, రీవిగా సరంజామాతోటి వున్నా ఒక పంచకళ్యాణి గుఱ్ఱాన్నెక్కి బయలుదేరాడు జుమేలియా దిక్కుగా. కాని, కొంచెం దూరం వెళ్లేసరికి స్వారిచేయటానికి కూడా వీలులేనంత దట్టంగావున్న అరణ్యం అడ్డంవచ్చింది. పాపం, ఏం చేస్తాడు? అందుచేత కొద్దిగా డబ్బూ, ఆయుధాలూమాత్రంతీసుకొని గుఱ్ఱాన్ని త్రిప్పి పంపివేశాడు. దానికి విశ్వాసం, విజ్ఞానం వుండబట్టి తిరిగి సరిగా కోటకే చేరింది.

కుమార్ ఒక క్రోసు దూరం నడిచుంటాడో– లేదో– యింతలోనే ఒకపెద్ద–అంటే యింతాఅంతాకాదు– చాలా పెద్ద మనిషి కనిపించాడు. వాడిని “యిక్కడేం చేస్తున్నావురా?” అంటే, “అబ్బే, ఈ ప్రాంతారణ్యంలో వుండే పులులూ, సింహాలూ, యింకా రకరకాల జంతువులని, రోజూ ఏరుకొని తింటూ బ్రతుకుతున్నాను.” అన్నాడు. ఐతే, వీడు ‘నా కెందుకైనా’ పనికివస్తాడని అనుకొని, “నాకూడా వస్తావా?” అని అడిగాడు. “వాడు” సరే అన్నాడు.

ఇంకొంత దూరం వెళ్లగా ఒకడు నేలమీాద పడుకొని, ఏమిటో వినేస్తున్నాడు. కుమార్ “ఇక్కడేం చేస్తున్నావ్?” అని అడిగాడు. వాడు “లోకంలో జరుగుతున్న అన్ని సంగతులూ వింటున్నా”నన్నాడు. “నాకూడా వస్తావా?” అన్నాడు కుమార్. “అల్లాగే” నని వాడుకూడా బయల్దేరాడు.

కొద్దిదూరం వెళ్లేసరికి కుమార్కొక సరదా పుట్టింది. వినుడుగాడు చెప్పినమాట నిజమైనదా? కాదా? అని పరీక్షిద్దామనుకొని, “ఇప్పుడు జుమేలియా అంతఃపురంలోని ప్రమీల ఏం చేస్తోంది?” అన్నాడు. వాడు కొద్దిగా విని అన్నాడు “జాదూతో ఎల్లాగోలాగున తనకు తొందరగా పెళ్లి చేయమంటూందని.”

అల్లాగ కబుర్లు చెప్పుకుంటూ నడుస్తూండగా ఒక కొండదగ్గరకు జేరేడు. ఆ కొండమీాద ఒక మనిషి, ఏమిటో చూసేస్తున్నాడు దీక్షగా. వాడిదగ్గరకు వెళ్లి, “యిక్కడేం చూస్తున్నావ్?” అన్నాడు కుమార్. “లోకంలో ఉన్న అన్ని సంగతులూ చూసి గ్రహిస్తున్నాను” అన్నాడు వాడు. కుమార్ వాడినికూడా, కూడారమ్మని, వాడు సరేననగా, తీసికొని జుమేలియాదిక్కుగా మళ్లీ పయనంసాగిస్తున్నాడు.

కొద్దిదూరం వెళ్లేసరికి చూచేవాడు చెప్పింది నిజమానో? కాదో? అని అనుమానం వచ్చి, “యిప్పుడు జుమేలియా అంతఃపురంలోని ప్రమీ లేం చేస్తోంది? ఎక్కడున్నది?”–కుమార్ అన్నాడు. వాడొకదఫా జుమేలియా రాజ్యంకేసి చూసి, “పడకగదిలో పడుకొని ఏదో ఆలోచిస్తూంది” అన్నాడు. కుమార్కి ఏసంగతీ తెలీదుగా–అయినా నమ్మి ఊరుకొన్నాడు.

ఇల్లాగ కులాసాకబుర్లతో ప్రయాణం చేస్తుండగా మిట్టమధ్యాహ్నంవేళ ఒకడు ఎండలో కూర్చుని వణుకుతున్నాడు. “అదేంటి?” అని ఆశ్చర్యంతో కుమార్ ప్రశ్నించాడు. “అబ్బే! నాకు చలిలో వెచ్చగానూ, ఎండలో చల్లగానూ ఉంటుందండీ!” అన్నాడు తడుముకోకుండా వాడు. “అరే!” అన్నాడు కుమార్, “వీళ్లంతో బలే విచిత్రమైన వ్యక్తుల్లా గున్నారే” వాడినికూడా రమ్మని తీసికొని బయలుదేరాడు.

ఇంకొద్దిగా దూరం వెళ్లగా, యింతలోనే కుమార్ కాళ్లకు ఏదో తగిలి బోర్లాపడ్డాడు. లేచి ఏమిటా అని చూసేసరికి అవి ఎవరివో ‘కాళ్లు’వలె కనిపించాయి. వెంటనే అల్లాగ వెళ్లగా యించుమించు ఒక మైలు వెళ్లిన తరువాత ఆమనిషి కనిపించాడు. అతగాడికే, యింత పెద్ద కాళ్లున్నాయ్. నుంచోగానే ఒకపర్వతం ఎత్తున్నాడు. కాని ‘గాలికే పడిపోతాడా’ అన్నంత సన్నగా ఉన్నాడు. వాడినికూడా తీసుకొని బయలుదేరాడు. అక్కడకే కనిపిస్తున్న జుమేలియా ముఖ్యనగరాన్ని సునాయాసంగా మొత్తం ఆరుగురూ సాయంత్రానికల్లా జేరారు.

సేద దీర్చుకొని మరునాడు ఉదయం, జాదుసభకు వెళ్లి తాను ప్రమీలను పెళ్లిచేసుకొనటానికి వచ్చానని చెప్పాడు. ‘అట్లాగైతే నేను చేసే మూడు పరీక్షలలో నెగ్గాలి. లేకపోతే చంపేస్తాను’ అని బెదిరించింది జాదూ.

‘అయినాసరే!’ అని, తనలో తాను ‘ప్రయత్నించి చూడాలి కష్టపడి యింతదూరం ఐదుగురు స్నేహితులతో వచ్చి, నిరాశతో పిరికిగా పారిపోతానా?’ అనుకున్నాడు కుమార్.

రేపు పెళ్లనగా, యివ్వాళ వాళ్ల ఆవులమందలను చూపి, “తెల్లవారేసరికి వాటిని తినివేయాలి, ఇది మా విందు” అన్నాది జాదూ. కుమార్ చలించకుండా అన్నాడు, “అయితే విందుకు నాకు ఒక్క మిత్రుడినైనా రప్పించటాన్కి అంగీకరించాలి”. జాదూ ఆమాత్రానికేం ఫర్వాలేదని, అంగీకరించింది. వెంటనే తినేగాణ్ణి తీసుకొని వచ్చి ఒకగంటలోనే పూర్తిచేశాడా విందు. జాదూ ఆశ్చర్యపోయింది.

మరునటి రోజున, రాత్రంతా ప్రమీలను కాపాడాలని, లేకపోతే చంపేస్తానని, చెప్పి ప్రమీలనా రాత్రికి వప్పజెప్పింది ఆరుగురు చుట్టూ పడుకొని మధ్యను ప్రమీలనుంచారు. వంతులవారిగా మేల్కొన్నారు. కాని ఎప్పుడో కనుమరుగులో అంతర్ధానమైంది. వెంటనే చూపుడుగాడు లోకమంతా చూసేశాడు. ‘అబ్బో 3000 మైళ్ల దూరంలో ఆకాశాన్నంటే ఓ మహా పర్వతం శిఖరాగ్రాన ఉన్నది’ వినుడుగాడు విని, వెంటనే అక్కడి కొక తుపాను రానున్నదని గ్రహించాడు. జాదూ కా సంగతి తెలియక, తన మాయవల్లమాత్రం అక్కడ దాచింది. వెంటనే మూడు క్షణాల్లో 3000 మైళ్ల దూరానున్న రాకుమారి ప్రమీలను పొడుగుకాళ్లవాడు తీసకొచ్చేశాడు. తిరిగి వుదయాన్నే క్షేమంగా ఆమెను జాదూ కప్పగించారు.

అప్పటికే ప్రమీలకు కుమార్మీాద యిష్టమెక్కువయింది. జాదూకుకూడా పట్టుదల ఈర్ష్య ఎక్కువైనాయ్.

మరునటిరోజున, యింక తనుచెప్పిన పని ఎవరితరమూ కాదన్పించి, ఆ ప్రాంతారణ్యం అంతా నరికి వివాహ అగ్నిగా ఏర్పాటుచేసి అందులో ఒక స్నేహితుడు ప్రాణాలు అర్పించాలన్నది. కుమార్ దానికికూడా సరేనని, తినేతగాడిచేత ఒక అరగంటలో అరణ్యం నరికించి, చలి – వేడిగాణ్ణి అందులో వుంచి మంట పెట్టారు. వివాహం పూర్తయింది. అగ్ని చల్లారింది. చలి–వేడిగాడు, వణకిపోతూ బయటికి వచ్చి, “నాజన్మలో ఎప్పుడూ ఇంతచలి అనుభవించలేదు” అన్నాడు ఆ విపరీత వ్యక్తి.

అత్తగారు జాదూ రాజ్యాన్ని వాళ్లకిచ్చివేసి, తన పాపాలు పోగొట్టుకొనేందుకు అరణ్యానికి బయలుదేరుతూ, ఒక మంత్రవిమానాన్ని బహూకరించి వెళ్లిపోయింది.

మంత్రవిమానంమీాద అందరు స్నేహితులతో క్షణంలో తనరాజ్యాన్ని జేరి, రెండురాజ్యాలను కలిపి, ప్రమీలతోకూడి చక్కగా పాలింప ప్రారంభించాడు. ఈరోజునకూడా వున్నారు వాళ్లు కులాసాగా. యిదీ కథ!

నీచులను చేరదీయరాదు

చి॥ వేమూరి వెంకటేశ్వర్లు

ఒక అడవిలో ఒక ఋషి తపస్సు చేయుచుండెను. ఎక్కడనుండియో ఒక కుక్క ఆయన ఆకుటింటి వద్దకు వచ్చెను. అట్లుండ ఒకనాడు ఆ కుక్కను చంపుకై ఒక ముంగిస తఱుముకొని వచ్చెను. కుక్క భయపడి ఋషివద్దకు వచ్చెను. ఋషి మిక్కిలి దయకలవాడు కావున ప్రాణభయము అందరకు ఒక్కటియే యనియు, ఎంచి యిట్టులే మఱి మరి దానిని సివంగులు బెదరింపకుండునట్లు చేయువలయు నని తలంచి ఆ కుక్కను సివంగిగ మార్చెను. ఈ సివంగిని చూచి ప్రాతసివంగి భయపడుచుండెను.

ఇట్లు కొన్నాళ్ళు కాగా క్రొత్త సివంగిని ఒక పులి చంపవచ్చెను. అప్పుడు ఋషి సివంగిగనున్న కుక్కను పులిగా మార్చి గెలిపించెను. మరి కొన్నాళ్లకు పులిని ఏనుగ చంపవచ్చెను. అప్పుడు ఋషి పులిగ నున్న కుక్కను ఏనుగగా మార్చెను. అట్టులే దానిని చంపుటకు సింహము రాగా, దానిని సింహముగా మార్చును. ఈ విధముగ కుక్క సింహమై యిష్టము వచ్చినట్లు సంచరించుచు ఋషినిచూచి యిట్లు తలచెను:

ఈ ఋషి మిక్కిలి దయగలవాడు. మహాతపశ్శక్తి గలవాడు. నేనిప్పుడు విచ్చలవిడి మృగముల జంపుచున్నాను. ఏదైనా మృగము నావలెనే వచ్చి యీయన శరణు చొచ్చెనా దానిని సింహముగ జేయును. తరువాత నాగతేమి? కావున యీఋషిని జంపి నేను సర్వదా సింహమై భయములేక చరించెద నని ఆలోచించుచుండెను. ఆ ఋషీశ్వరుడు దాని యాలోచన ఎరిగి “ఓసీ, నీచశునకమా! నీయల్పబుద్ధి విడువవైతివి. నీవు యథాప్రకారముగా కుక్కవు కమ్ము” అని దానిని ఋషి కుక్కగా మార్చెను. కావున మనము నీచులను చేరదీయరాదు.

పరమానందాయ్
(7 వ పేజీ తరువాయి)

కేవలం తా నామాటలు అన్నానని పరమాయి విశదీకరించ సాగాడు

డాక్టర్ల సంఘంలోమాత్రం పరమాయి ని గురించి తద్భిన్నమైన విరుద్ధాభిప్రాయాలు కల్గాయి ఒకవర్గంవారు పరమాయి శుద్ధబుద్ధని నిర్ణయించారు. రెండోవర్గంవారు—కాదనీ, విడిదంతా దొంగవేషమనీ, సైన్యాన్ని వేళాకోళం చెయ్యటానికే వచ్చాడనీ వాదించారు.

సంఘాధ్యక్షుడు పరమాయి దగ్గిరకు వచ్చి మొగంలో మొగంపెట్టి కళ్లు జేవురిస్తూ—

"నువ్వు చేసేదంతా మహా తెలివని అనుకొంటున్నావా ఏమిటిరా పంది వెధవా"అని ఉరిమాడు

"చిత్తమండయ్యా—నేను ఏమీ అనుకోటం లేదండి" అన్నాడు పరమాయి.

ఇంకో డాక్టరు కత్తి ఝుళిపిస్తూ "ఇమ్మెల్ ఢోన్నెల్ వెట్టల్! ఏమీ అనకోటంలేదుట—వెధవా! ఏరా! ఏం అనకోవా నువ్వా—ఎప్పుడు ఏమీ అనుకోనే అనుకోవట్రా? ఎందుకు అనకోవురా అడ్డగాడిదా?" అని అడిగాడు.

"చిత్తమండయ్యా! అనుకోటాలు పనికి రావనీ, సైనికు డెప్పుడూ ఏమీ అనకోటానికి వీలులేదనీ, ఎన్నేళ్లకిందో 91 రెజిమెంటులో నే సైనికుడనుగా ఉన్నప్పుడే మా రెజిమెంటు కేప్టెన్ చెప్పేవాడండి. ఆయన అనేవాడండీ—'సైనికులు ఏమీ ఆలోచించకూడదు ఆలోచించవలసిన పని అంతా పై ఆఫీసర్లే చేస్తారు. ఆలోచన మొదలుపెడితే సైనికుడు కూడా పఠిమామూలు మనిషిలాగా అధ్వాన్నంగా అయిపోతాడు అలోచన'"— అంటూ పరమాయి చెప్పకోనిపోతున్నాడు మధ్యలో సంఘాధ్యక్షుడు పరమాయిని "నోర్మూయ్" అని ఒక్క ఉరుము ఉరిమాడు. "నీసంగతంతా విన్నాంలే! తెలుసు, తెలుసు ష్వీఫ్ఫ్ వ్క్! నువ్వేం మందమతివి కావు—నువ్వు దొంగవు, టక్కరువు, లుచ్ఛావు, దగుల్బాజీవి—రౌడీవి—ఎందుకూ పనికిరాని పురుగువు—తెలిసిందిరా, ఫుంఢాకోర్!"

"చిత్త మండయ్యా, ఔనండయ్యా"

"నోర్మూయమన్నా నా, లేదురా నిన్నూ—వినబడలేదా?"

"చిత్తమండయ్యా, నోర్మూసుకోమని తమరు అనటం విన్నానండయ్యా!"

"ఓరి యిమ్మల్ యెర్గాట్! అయితే నోర్మూసికొని పడి ఉండరా వెధవా! నోర్మూయమన్నప్పుడు నీ వాగుడు మా కవసరం లేదని నీకు పూర్తిగా తెలియదేం పాపం!"


"చిత్తమండెయ్యా నా వాగుడు మీకు అక్కరలేదని, నాకు పూర్తిగా తెలుసునండి"

మిలిటరీవైద్యులు ఒకళ్లవంక ఒకళ్లు చూసుకొన్నారు సర్జంటు పేజరు వంక తిరిగి, "ఇదిగో, ఈ మనిషిని తీసుకుపోయి, మేం మళ్లీ ఆర్డరు పంపేదాకా, అక్కడ ఆఫీసులో నిలబెట్టి ఉంచు దిట్టంగా తుమ్మచెక్కలాగుండి రోగం పాడూ ఏమీ లేకుండా, దొంగరోగం అని వేషం వేస్తున్నాడు పైపెచ్చు, వీడి కిదంతా ఆటగా ఉంది ఆఫీసర్లంటే వెక్కిరింతగానూ వెటకారంగానూ ఉంది ఇదంతా తన తమాషాకోసమే చేస్తున్నారని అనుకొంటున్నాడు. డిటెన్షన్ బారక్సులో చేరగానే సైన్యంలో చేరడమంటే "తడాఖా" ఏమిటో తెలిసివస్తుంది"—

అంటూ ఉరుము లురుముతూ పరమాయిని బైటికి తీసుకుపొమ్మని సార్జంటుకు ఆర్డరిచ్చారు

సార్జంటు పరమాయిని నడిపించుకు పోతూ—"నీలాంటోళ్ళి తుపాకి నెయ్యాల్రా ఎదవా" అంటూ కేకలేస్తున్నాడు.

అక్కడ డాక్టర్ల సంఘము, దొంగరోగుల లిస్టులోనుంచి వేషధారులను ఏరి సైన్యంలోకి పంపించెయ్యటం మొదలుపెట్టింది ఒకడు, కాలు బాంబుదెబ్బకు ఎగిరిపోయినవాడూ, ఒకడు దేహమంతా వ్రణమై పోయినవాడు—ఇద్దరినీ తప్ప, క్షయరోగం ఆఖరిదశలలో నెత్తురు కక్కేస్థితిలో ఉన్న ముగ్గురితోసహా అక్కడున్న వాళ్లందరినీ "యుద్ధానికి పనికివస్తా"రని సర్టిఫైచేసి, సైన్యంలోకి పంపుతున్నారు



తాళ్ళపాకవారి పదములు

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

అన్నమాచార్యుల రచన (సంపు ౩, ప ౩౧౦)

వరాళిరాగం - ఆదితాళం

రాగలక్షణం

వేంకటమఖిసంప్రదాయంలో ఇది ౩౯వ మేళము శు-రి, శు-గ, ప్ర-మ, శు-ధ, కా-ని స్వరములు గలది ఆరోహణావరోహణములందు సంపూర్ణసంచారము గలది ఆరోహణంలో 'స గ రి గ మ ప ద' అనే వక్రఋషభ సంచారం ఉండవలెనని కొందరి పట్టుదల నిజముగా ఆవశ్యకం కాదు సోమనాథుని మతమందు దీనికి సాధారణగాంధారం (రా వి ౩ వివేకం ప ౨౮) దీనికతడు 'శుద్ధవరాటి' అని పేరుపెట్టినాడు. కాని వేంకటమఖిగూడ 'శుద్ధవరాళి' అనే ఈ రాగాన్ని పేర్కొన్నాడు కనుక రెండూ భిన్నరాగా లనకోలేము సాధారణగాంధారముగల రాగము 'పంతువరాళి' అని తర్వాతివారు పేర్కొన్నారు 'పంతు' శబ్దమునకు శబ్దరత్నాకర మిచ్చిన 'మేలిమి' అనే అర్థానికంటె, కిట్టలు నిఘంటువులో 'పంథ' శబ్దభవంగా గ్రహించినదే యుక్తతర మనుకొంటాను 'పంతువరాళి' అనగా వరాళిమార్గంలో కొంచెం భిన్నంగా ఉండే రాగ మన్నమాట. ఇట్టిదే 'గౌళిపంతు' ఆ పంతువరాళిగూడ తరువాతికాలంలో స్వరసంవాదనియమాలకు లోగి సాధారణం వదలి అంతరగాంధారమును దెచ్చుకొన్నది. దాని నిప్పటివారు పేరు మార్చి 'కామవర్ధిని' అంటూ వున్నారు. ఇంకా ఉత్సాహవంతులైన తరుణులు 'పంతువరాళి' లోని కీర్తనలను కొన్నిటిని స్పష్టంగా సాధారణగాంధారం ప్రయోగించి పాడ సాహసిస్తున్నారు 'ఎన్నాళ్లు ఊరకే యుందువో' అనే త్యాగయ్యగారి కృతి కీయవస్థపట్టినది ఇప్పు డందరమూ వింటున్నాము ఈ యెగుడుదిగుళ్లు సంగీతవిద్యకు తప్పని తోంచటలేమో.

ఇందలి శుద్ధగాంధారము చతుశ్శ్రుతి ఋషభస్థానంలో పుట్టి కంపితగమకములతో సాధారణగాంధారము దాక ఊగుచుండును. కాని చతుశ్శ్రుతిఋషభమునకే ఇది మారుపే రని భావించు కొందరు చేయుప్రయోగం రాగస్వరూపానికి చేటు దెచ్చునట్టిది రి గ మ ధ ని స్వరాలైదూ స్వస్థానంలో శుద్ధంగా నిలువక తూగుచునేయుండును. దీని నిషాదాన్ని వేంకటమఖ్యాదులు చెప్పినట్లు 'కాకలి' అనడంకంటే, సోమనాథు డన్నట్లు 'మృదుషడ్జ' మనడం మేలు కనుకనే ఇందు 'ప ధ సా' అనే ప్రయోగం సహజంగా కానవస్తుంది ఇదిగూడ వెంకటమఖి చెప్పిన అష్టఘనరాగాలలో నొకటి

[పల్లవి]

(౧) ,, స రి గా మా ప ధ ప ధ ప మ గా గ గ రి స । సా స గ రి స రి స రి నీ సా ,, ,, సా రి గ
మో వు ల చి గు రు ల చి మ్ము ల వే ద ము

(౨) రి ని స రి మ గ మా పా ధ ని ధ ప ప మ గ గ రి । సా సా , గ రి స రి స రి నీ సా ,,,, సా రి గ
మో వు ల చి గు రు ల చి మ్ము ల వే ద ము

(3) స రి నీ స రి మ గ మా ప ధ ప ధ సా , ని ధ మ గ గ । రి స ,, ,,
మో వు ల చి గు రు ల చి

(౧) ,, మ మ గా మా పా , స నీ స రి సా । ,, సా రి ని ధ ప మ మ ప ధ ప మ గ గ
ఆ వు ల మం ద ల లో ని ఆ వే ద ము

(౨) రి ని ప ధ ప ధ ప మ గా గ మ ప ధ ప ధ నీ సా గ రి రి స సా । ,, ని స రి సా రి ని ధ ప మ మ పా ధ ని ధ ధ ప మ గ గ
ఆ వు ల మం ద ల లో ని ఆ వే ద ము

(3) రి ని , ప స నీ ధ ప ని ధ ప మ ప ధ మ ధ ని స ని గా , రి సా । ,, ని ని రి ని ధ ప ప మ గ మ
ఆ వు ల మం ద ల లో ని ఆ వే ద ము
ప ధ ని స రి గ రి స ని ధ ప మ ॥ గ రి స ని (మోవుల)

[చరణం]

(౧) ,, ప ధ పా పా , మ పా , ధ పా , ధ పా , ధ ధ ప మా । ,, ప ధ నీ ధ ని పా ,,,, ప మ
మం చ ము పై చ ది వే ది మ ర వ కు మీ

(౨) గ మ , ప ధ మ గ మా ప ధ ప ధ సా , ని ధా , ని ధ ప మా । ,, ప ధ నీ ని రి నీ ధ పా ,,, పా ధ ని
మం చ ము పై చ ది వే ది మ ర వ కు మీ ఆ
ధ ప మా మ మ ని ధ మ గ గా గ రి స రి గా । ,, గ ధా పా , ప మ గా మా పా ,,,,,,
కొం చె పు లే బ లు కు ల కో న వే ద ము

(౧) ,, స ని ధ ధ మ ప ప ధ నీ స రి స రి సా । ,, గ గ గ రి రి స స గ రి ని స రి సా
పిం చె పు శి ర సు తో డ పి న్న నా డే చ ది వి న

(౨) ,, స ని ధ ప ని ధ ప మ ప ప ధ నీ స ని గ రి రి స సా । ,, గ గ మ గ రి స సా రి గ రి రి స ని స రి సా
పిం చె పు శి ర సు తో డ పి న్న నా డే చ ది వి న

(౧) , ప ప ధ సా సా నీ స రి ని ధ పా । , మ మా , మా , ప ని ధా ప మ మ ప ధ మ గ గ గ
తుం చి తుం చి న మా ట ల తో లు వే ద ము

(౨) రి ని ప ధ ని స రి గ రి స సా ని ధ ని రి నీ ధా ధ పా । , మ గా , గా , ని ధ ప ప మ గ మ ప ధ ని స
తుం చి తుం చి న మా ట ల తో లు వే ద ము
రి గ రి స ని ధ ప మ ॥ గ రి స ని (మోవుల)

ఇటే ఈ క్రింద చరణములు:

(౨) చల్లలమ్మే గొల్లెతల - చక్కని జంకెనలకు
గొల్లపల్లెలోన దొర - కొన్న వేదము,
తల్లిబిడ్డ లంకయం - దతె నొక్కవారిగా
బిల్లన గ్రోవి నేర్పిన - పెను వేదము ॥

(3) పంకజభవాగుల - బత బతి జదివించే
లంకెలు వెలగిన మే - లపు వేదము,
వెంకటనగముమీద - వలయ నిందిర గూడి
కొంకక చదివిన చొక్కుల వేదము ॥

లఘుటీక

వేద మూరకే వల్లించువారినిగూర్చి చదువవలసిన వేద మది గా దిది యని ఉపదేశించున ట్లున్నదీ పాట. కృష్ణమూర్తిని వేదముగా సదృశ వనించుటస్పష్టము

మోవుల చిగుగుల చిమ్ముల వేదము=పెదవుల చిగురుకాంతులను చిమ్మునది, మంచముపై=మరణశయ్యపై తక్కినప్పుడే వేదం చదివినా విడిచినా అవసానకాలంలోమాత్రం ఈ వేదం మఱవరాదు.

కొన వేదము=వేదాల కన్నిటికీ పరాయణము, తుంచితుంచిన మాటలు=తొదలుమాటలాడునట్టి, ఒక్కవారిగా='ఒక్కవావిగా' అని పాఠ ముండునేమో!

పంకజ. లంకెలు చెలఁగిన=బ్రహ్మాదులకు ప్రతిసమయంలోనూ జ్ఞానము ప్రసాదించే నిర్బంధనములు గల.

ఇందిర. చొక్కుల=లక్ష్మితోడ నిస్సంకోచంగా చొక్కు లనభవించిన; వేదము=జ్ఞానస్వరూపుడు. 'సర్వవేదమయో హరిః' అన్నారు పెద్దలు

శత్రువులూ-శత్రుత్వమూ

(8 వ పేజీ తరువాయి)

జన్మల్లోనే మోక్షం లభించే 'వైరభక్తి' మార్గాన్ని కోరుకొన్నది ఇందుకే

'సంశయాత్మా వినశ్యతి' అని భగవానుడు గీతలో ప్రవచించినా సంశయించటం మానవ జాతికి లక్షణమై పోయింది శత్రువు గర్హణ యోగ్యుడు కాడని అప్పుడప్పుడూ నిశ్చయించుకున్నా, అతణ్ణి నిత్యమూ అంటి పట్టుకున్న 'మాయావరణం'నుంచీ బయటపడలేక పోవటం జరుగుతున్నది. 'ఈర్ష్యాపరుడైన శత్రువు అర్థరహితుడైన మిత్రుడికంటే అత్యధికుడు' అన్న షిల్లరు మహాకవివాక్యార్థం జనసామాన్యానికి సర్వసాధారణంగా గోచరించదు శత్రుత్వానికి ఈర్ష్య మూల బీజం ఇది వృద్ధిపొందుతున్న కొద్దీ ఉభయపక్షాలలోనూ కల్పనా శక్తి అధికమౌతుంది ఒకరిని మించాలని మరొకరు పాటు పడటానికీ ఈమూలప్రకృతి కారణభూత మౌతున్నది. ఏయుగంలోనైనా అత్యుత్తమ సాహిత్య సృష్టి జరిగిందన్నా కళాకౌశలము నిరూపితమైనదన్నా, శాస్త్రార్థవివేచన విజృంభించిం దన్నా అభివ్యక్తంగాని ఈ ఈర్ష్య మూలాధారభూతమై ఉన్నదన్నమాటే. అర్థరహితుడైన మిత్రుడు మనకు ఏవిధంగానూ ఉపయోగకారి కాడు; పైగా అతని అర్థరహితత మన మీద కూడా ప్రభావం నెరపటానికి ప్రారంభిస్తే ఆశయ వినాశమే జరగవచ్చు. అందువల్ల 'అర్థరహితుడైన మిత్రుడికంటే ఈర్ష్యాపరుడైన శత్రువు అత్యధికుడన్న విషయం' స్థాపితమౌతున్నది.

మిత్రులు ఎప్పుడూ నీమంచినే ఆలోచిస్తారు; శత్రువులో నిత్యమూ నీ లోపాలనే వెతికి లోకానికి చూపుతుంటారు భంగ్యంతరంగా నీ లోపాలను గ్రహించి సవరించుకునే సదవకాశాన్ని కల్పించేది నీ శత్రువులే గురువులు ఎప్పుడూ లోపాలనే వేలెట్టి చూపించి నిన్ను బాగుచేస్తారని పెద్దలంటారు. ఈషణ్మాత్రమైనా ధనవ్యయం లేకుండా నీ లోపాలు చెప్పి నీ బాగుకు కారణభూతులైన నీ శత్రువులను గౌరవించాలని ఉంటుందంటే అసత్యంగానీ, అసంబద్ధతగానీ ఉండ దనుకుంటాను. కాబట్టి నీలో 'ఏకలవ్యత్వం' ఉంటే శత్రువుని 'ద్రోణ గురువు' గా పూజించటం నేర్చుకో. అతని గుణాలను గ్రహించి అనుకరించి మించటానికి యత్నించు; దోషాలను అనుకరిస్తే అధఃపతన మన్న మాట మటుకు మరిచిపోవద్దు.

సాటి శత్రువును జయిద్దా మనకోటం 'ఆరోగ్యకరమైన' పని కాదు. జిజ్ఞాసు లెవ్వరూ నీ చిత్తవృత్తిని హర్షించరు ఒకవేళ మనం తాత్కాలికమైన విజయం పొందవచ్చు అయినా అది అంత ప్రయోజనకారి కాకపోటమే కాకుండా భవిష్యత్తులో బహుళభారాన్ని నెత్తిమీది కెత్తుతుంది. ఏ కారణం చేతనైనా అప్పటికి లొంగిన శత్రువు నిత్యమూ మనస్సులో రాజిరాజి నీ 'నిద్రాసమయం'లో విజృంభిస్తాడు.

'బలవంతుడ నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా ?' అన్నాడు ఓ శతక కర్త. నీవు శక్తిమంతుడవైతే ఎందరితో శత్రుత్వమైనా ఏ మీ భయపడవలసిన అగత్యంలేదు నీ కీర్తిని వ్యాపింప జేయటానికీ, నిన్ను విశాలవిశ్వానికి పరిచయం చేయటానికీ సాటి శత్రువు అత్యావశ్యకం అతడు ఎత్తిన నీ కీర్తి ధ్వజం నీకీర్తిలత 'వీను వారాసుల కవ పటికొండపైకలయ బ్రాకించే' దోహదకారుడు.

శత్రుత్వమిత్రత్వాల్లో తాత్కాలిక మిత్రత్వమూ, తాత్కాలిక శత్రుత్వమూ ఉంటూ ఉన్నవి ఇటువంటి సందర్భాలలో సహజంగా శత్రు వవ్వడో, మిత్రు డెవ్వడో నిశ్చయించటం కష్టం 'నీచేత అపకారంపొందిన శత్రువుకంటే నీకు అపకారం చేసిన శత్రువు బలవత్తరమైనవాడు'-ఒక తత్వవేత్త. ఈ ఇద్దరిలోనూ మొదటి జాతి శత్రువుకు శత్రుత్వము స్వతస్సిద్ధంగా లేదు అతని హృదయ క్షేత్రంలో ఆ బీజాన్ని నాటే కృషీవలుడివి నీవే రెండవజాతి శత్రువులో ఆ బీజం దానిఅంతట అదిపడి మొక్క మొలిచింది. అందుకోసమని అతని విషయంలో జాగ్రత్త!

ఒకానొక ఆంగ్లకవి అన్నట్లు 'శత్రువులు మన బాహ్యాత్మలు' హేమార్ధాంతలవల్ల మనలోపాలను గుర్తించలేకనో, గుర్తించికూడా బహిర్గతం చెయ్యలేకనో మిత్రులు బాధపడుతుంటారు. శత్రువులు బట్టబయలు చేస్తుంటారు. 'నీ గుణాలను పైకి వెచ్చుకొనేది నీమిత్రులూ, అంతఃకరణలో వెచ్చుకొనేది నీ శత్రువులూ' అన్న గురుదేవుడు రవీంద్రుని వాక్యంలో అనంతసత్యం ఇమిడి ఉంది.

అధికృతి కోరుకొనే వ్యక్తి అరివర్గాన్ని అవగతం చేసుకోటమే కాదు; శత్రువుకు ఎంత వెల ఉన్నదో గుర్తించి అతని ఎత్తు బంగారం కుప్ప పోసి అయినా ఒకణ్ణి కొనుక్కుంటాడు.

శత్రుత్వం మానవ మానసిక రత్నాకరంలో దొరికే ఒకానొక అమూల్యరత్నం. దాని అనంతకాంతి కోణాలను అవగతం చేసుకున్నవాడికి ఆశ్చర్యంగానీ, ఆవేదన గానీ సంభవించదు. అది అమూల్యవస్తువని గ్రహించి అతని మానసికభాండాగారంలో జాగ్రత్తపెట్టుకొని వివేచనతో పరిశీలించి పరమానందాన్నీ, పరమ ప్రయోజనాన్నీ పొందే సాధకు డౌతాడు.

ఇంతే కాబోలు ?

(11 వ పేజీ తరువాయి)

ఉండటం లేదు "మావాడికి యీసారైనా మగ పిల్లవాడు కలిగితే బాగుండును భద్రాద్రిరాముని దయవల్ల" అంటోంది శాస్త్రి తల్లి అప్పుడే. తిండిపుష్టిలేని శాస్త్రికూతుళ్లు స్వతహా తల్లిదండ్రుల వలె అందంగా ఉన్నా చాలా బహీనంగానే ఉన్నారు పాతిక సంవత్సరాలు నిండని విశాలాక్షి మొహంలో ముసలితనం తొంగి చూస్తోం దప్పుడే ముప్పై ఏళ్ల శాస్త్రి రిటైరు అయ్యేవాడి మోస్తరుగా ఉన్నాడు. ఈ మధ్య కరువుభత్యమని చెప్ప పదహారు రూపాయిలు హెచ్చించారు ఏ మెచ్చినా గుండమరా అందటం లేదా సంసారానికి

పదిగంట లవుతోంది బడిలో కుర్చీలో కూర్చున్న శాస్త్రికి ఏమీ తోలుపోవడం లేదు. షావుకారుకు ముప్పై రూపాయిలు బాకీ ఉన్నాడు. నిన్నటరోజున నానా మాటలు అన్నాడు నడివీథిని పెట్టి తిరిగి అప్పు యివ్వడు. భార్యకు పిల్లలకు చీరలు చొక్కాలు లేవని బోర్డులోనుంచి అరవై రూపాయలు 'లోను' తీసుకున్నాడు. అందువలన నెలకు అయిదు రూపాయలు జీతంలో పట్టేస్తున్నారు. ప్రావిడెంటు ఫండు గూడు రూపాయిలు, మొత్తం ఎనిమిది రూపాయలు పోను శాస్త్రికి నెలకు ముప్పైగూడు రూపాయలు చేతికి ముడతాయి రోజుకు రెండు గూడు శేర్ల బియ్యం ఉడికే సంసారమాయె. రోజులు చూస్తే మండిపోతున్నాయి రూపాయికి రెండు శేర్ల బియ్యం యిస్తున్నారు చేతిలో దమ్మిడీ లేదు యింకా మూడు వారాలు గడిస్తే కాని జీతాలు రావు. వచ్చిన జీతం పిల్లల మందులకూ, చిల్లర బాకీలకూ, వారం రోజుల బియ్యానికి మాత్రమే సరిపోయింది. అతని కేమీ పాలుపోవటం లేదు. ఏంచేస్తాడు కడుపులో కాఫీచుక్కైనా లేదు నీరసం, మనోవ్యథ, యింక పిల్లల కేమి చదువు చెప్పగలడు ?

కుర్రాళ్లు గొల్లున అరుస్తున్నారు హెడ్ మాష్టరు రెండుసార్లు హెచ్చరించాడు శాస్త్రిని. డ్రాయరుమీద రూళ్లకర్రతో రెండు నార్లు కొట్టేడు తాత్కాలికంగామాత్రం సద్దణగి మళ్లా హెచ్చింది గోల. ఉద్యోగస్థుల కందరకూ జీతాలు పెచ్చాయి. కాని ఆ బోర్డు ఉపాధ్యాయుల గోడు వినేవాడే లేడు ప్రజామంత్రులు భావి పౌరులను తయారుచేసే ఉపాధ్యాయుల జీతాలు హెచ్చించామని ప్రకటించి చాలకాలమైంది కాని శాస్త్రికి ముట్టేది నెలకు ఒక వారమునకు సరిపడె జీతం.

మళ్లా రూళ్లకర్రతో టేబిలుమీద కొట్టి నీరసంతో పూడుకుపోతున్న గొంతుకతో అరిచేడు- "తియ్యండి పుస్తకాలు, ఏభై గూడో పేజీలో మొదటనుంచి పదిపంక్తులు చూచివ్రాయండి అల్లరి ఒక్కసారి సద్దణగింది కుర్రాళ్లు గబగబా పుస్తకాలు తెరచి పలకలు తీసుకొని వ్రాయటం మొదలెట్టేరు శాస్త్రి ఆవేళ చెప్పిన చదువదే చెప్పగలడు చక్కగాకూడా చెపుతాడు కాని ఏమి చేయగలడు ? అతని కడుపులో ఆకలి, కడుపుకు చాలని జీతంతో మోయలేని సంసారభారం, అతనిని నిర్వీర్యం చేశాయి. పరీక్షాధికారులవల్ల "చురుకైన తెలివిగల టీచరు" అన్న రిమార్కు సర్టిఫికేటులో పెద్దదిగా వ్రాయించుకొన్న శక్తిగలిగిన శాస్త్రి చెప్ప తగ్గ చదువేనా యిది యీ చదువుతోనేనా భావిపౌరులను తయారుచేయగలిగేది ? లజ్జాభారంతో క్రుంగిపోయింది అతని హృదయం అర్థాకలితోనున్న అతని శరీరపటుత్వం అంతకంటె ఎక్కువగా చెప్పటానికి తగిన ఓపిక యివ్వటలేదు పెద్ద పెద్ద పేరతో, మన్ననలతో కొనియాడబడే ప్రాథమికోపాధ్యాయుడు పొందే సుఖ మదే కాబోలు ఏవేవో ఆలోచనలతో పరుగెడుతూండే అతని మనస్సు గింగురెత్తించే గంట విని ఉలిక్కిపడింది

అందరితో బాటు తనూ బైటకు వచ్చాడు ఎదురుగా పెద్దకూతురు వచ్చింది "నాన్నా! చెల్లెళ్లంతా ఏడుస్తున్నారు—అంది. అన్నానికి. అమ్మ బియ్యాం తెమ్మంది"

"అల్లాగే నమ్మా తెస్తాను నువ్వు పద యింటికి." అతని బుర్రలో వెయ్యి గొర్లు పరుగెడుతున్నాయి

"మేష్టారండీ! పుస్తకాలు తెచ్చిపెట్టమని మా అమ్మ డబ్బు యిచ్చిందండి" తలొంచుకుని వస్తున్న శాస్త్రితో అన్నాడు—ఎదురుగా ఒక స్కూలు కుర్రాడు రెండురూపాయలు చేత్తో పుచ్చుకుని శాస్త్రికి రూపాయిలు చూచేటప్పటికి ప్రాణం లేచివచ్చింది

"యిల్లాతే అల్లాగే తెప్పిస్తానులే వెళ్లు". కుర్రాడి చేతిలోని రూపాయిలు తీసుకొన్నాడు. బియ్యం కొట్టువైపు నడచేడు అతని ఆత్మతృప్తం పొందింది. తిరువాత పుస్తకాలు తెప్పిస్తానంటోంది అతని మనస్సు యీవిధంగా ఎంతకాలమని బ్రతికగలమంటోంది అతని జీవితం

శాస్త్రి గుమ్మం ఎక్కేటప్పటికి ఆకలికి ఆగలేక ఏడుస్తూన్న పిల్లల్ని ఊరకో బెడుతూ భర్తరాకకోసం చూస్తోంది విశాలాక్షి. సావిట్లో ఒక మూల పండుకొని ఉంది ముసలితల్లి.

బియ్యంతో ఉన్న ఖండువామూటను చేత్తో తీసుకొని పిల్లల్ని భర్తదగ్గిర వదిలి లోపలకు వెళ్లింది విశాలాక్షి

"అబ్బాయి బియ్యం తెచ్చాడా పిల్లా ?" కోడలిని అడుగుతూ, వంటచేయటానికి లోపలకు వెళ్లింది—శాస్త్రితల్లి.

3

మరునాడు తెల్లవారింది యథాప్రకారం గానే సూర్యు డుదయించాడు. శాస్త్రి స్నానం జేసి బట్టలు వేసుకుంటున్నాడు బడికి వెడదామని.

బియ్యపు డబ్బా వంచుతూ అంది

"ఈ పూటకే వస్తాయి. రాత్రికి బియ్యం లేవు' మగనిముఖంలోకి బాధతో చూస్తూ విశాలాక్షి అన్నది

"సరే. పట్టుకుస్తాను నంచినతల ఎత్తకుండానే పెట్టెమీదనున్న పుస్తకాలు తీసుకుంటూ అన్నాడు.


"ఇంతే కాబోలు యీ జీవితాలు." భావి పౌరులను తయారుచేసే పల్లెటూరి బడిపంతులు శాస్త్రి మెట్లు దిగుతూ అన్న యీపై మాటలు స్పష్టంగా విశాలాక్షి చెవులలో దూరి గాలిలో కలసిపోయాయి నిశ్శబ్దంగా.

ఆంధ్ర గ్రంథమాల
పుస్తకముల పట్టిక

హాలికోద్ధారము-	0-4-0
మానవస్వత్వములు	0-4-0
హిందీ తెలుగు బాలశిక్ష	0 6-0
,, మొదటివాచకం	0-6-0
శ్రీ మహాఋషినిఘంటితయోగ శాస్త్రము	5-0-0
గీతాబోధ-	0-4-0
ప్రార్థనగీతావళి	0-4-0

ఆంధ్రగ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు

సాహిత్యమీమాంస:



సూరనార్యుని సుగాత్రి

శ్రీ బృందావనం రంగాచార్య

ప్రతిభా, వ్యుత్పత్తులుగల కవిపాత్రలు జీవితయాత్రచేయు మానవకోటితో నిత్యసన్నిహితసంబంధము గలవి—ఇది యాశ్చర్యావహమైన విషయము గాకేరదు సంఘశ్రేయస్సే పరమలక్ష్యముగా కావ్య ముద్భూతము గావలెను. కాన యుత్తమకవితలో సమాజము నుద్ధరింపగల సందేశ ముండవలయును. కవి వ్యక్తిగతముగ నేమియును నిర్వచింపబూనకొనక పాత్రలచే దన యుద్దిష్టవిధిని నిర్వహింపజేయుటలో నేర్పున్నది. అందువలననే యుత్తమకవిపాత్రలు మానవజీవితముతో సన్నిహితసంబంధము గలవి యనుట.

సజీవపాత్రసృష్టిలో కవిత్రయమువారి తరువాత లెక్కింపదగిన పింగళి సూరనార్యుని దీ విషయమున నందెవేసిన చేయి

కళాపూర్ణోదయమువందలి సుగాత్రిపాత్రము నించుక పర్యాలోకించిన మనకీ యౌదార్యము విదితము గాగలదు—భారతీయ గార్హస్థ్య ధార్మిక జీవనము నెంతయో పవిత్రవంతముగ ప్రతిఫలింపజేయుటకై కవి యొనర్చిన కృషి అనుపమము.

సుగాత్రి నిర్మల ప్రకృతి రామణీయకమున కాలవాలమగు శారదాదేవాలయ ప్రాంగణమున విచ్చలవిడి విహరించు ప్రకృతిమాత అల్లారు ముద్దుబిడ్డ. శారదాభక్తిపరతంత్ర పుట్టినది పవిత్ర భూసురవంశము. పెరిగినది పుణ్యతపోవన భూమిలో. తిరిగినది శాస్త్రవేత్తలగు సత్పురుషుల సాన్నిధ్యమున—తండ్రి నెరుగదు. తల్లియే ఆమె సర్వస్వము.

సుగాత్రి హృదయము బాల్యమునుండి పరిపూతమై, పరిఫుల్లమై ఆదర్శభారతనారీత్వ ప్రతిబింబమై సూరనకథా ఘట్టమున నాంధ్రమహిళాలోకమునకే కాక భారతనారీ ప్రపంచమునకే దివ్యసందేశ మొసగుచున్నది. కళాపూర్ణసౌవర్ణశిఖరమున కీయమ వెలలేని మణిహారము, ప్రతిలేని పసిడితునక.

దాంపత్యమున దటస్థించు సాజమైన యుపద్రవము లెన్నిగా సుగాత్రీశాలీనులకథ యందు మన కనుభూతికి రాకలవు పత్యనురక్త సుగాత్రి ఇల్లటపు టల్లుడు శాలీనుడు.

శాలీనుని మనమును జూరగొనునది ప్రకృతిసిద్ధమైన లావణ్యము. అది తెలియని సుగాత్రి శాలీనునినుండు ప్రత్యక్షమగునది కృత్రిమ లావణ్యమునకు దోహదప్రాయములగు నగలు దిగవైచుకొని.

భిన్నప్రకృతులుగల, విడిపోవ వలనుపడని, వ్యక్తిద్వయమునకు సంబంధించిన భావసంఘర్షణ మెంతయు నింపుగ వర్ణింపబడిన దీ కథాభాగమున.

"అతడు తనకడ కా కన్య, ప్రథమసం
గమవేళ కడు నలంకారకలిత
జేసి యనిపి జాని నెలలింతనంతను
బొంచియుండ దద్విభూష జూచి
మహిమ దలకి పట్ట మదిని సంకోచించె
తరుణి యుండి యుండి తిరిగిపోయె"


ఇది యాలుమగల సితి—మగని మనసును రంజింపజేయలేని మగువను మగడెట్లు పాలింపగలడు? పతిహృదయమును సతి కొల్లగొనినవాడే గదా జీవితోద్యానమున వెండివెన్నెలల గురిపించుకొనగలుగునది—లేకున్న—

అయ్యగారు తరంబుగ, నమ్మగారు
దక్షిణంబును నగుట తథ్యముగాదె

ప్రపంచ ప్రసిద్ధమైన యీయథార్థరచనా గౌరవమును జిత్రించుటకుగాను కవి కల్పించిన ప్రతిసన్నివేశము, సజీవము.

భార్యకును భర్తకును బొత్తు తక్కువగ నున్నదను విషయము ముందుగ చెలికత్తెలకందును. హృదయబాధావిశేషమున పాలు బంచుకొనునది సుహృన్మణులే గదా?

సుగాత్రి చెలికత్తెలు మొదటిరోజున నే హెచ్చరిక లిచ్చుట, రొగతాళి సల్పుట మొదలైనవి జరిగిన తరువాత "నేడు గాకున్న రేపు



కాశ్మీర్ యుద్ధంలో పాల్గొంటున్న భారత సైనికులు డ్రాసరంగానికి వెళ్లుతూ వుండగా మురాద్‌బాగ్ వద్ద పల్లెవాసులు వారిని చుట్టుకొని, మాసాల తరబడిగా తమకు అజ్ఞాతమైయున్న బాహ్య ప్రపంచవిషయాలను గురించి, ఎంతో ఆదుర్దాగా ప్రశ్నించుచున్న దృశ్యం

జూచెదము మటతె మీపాదములు" అని తృప్తినందిరి. నిజమెరుగని పిచ్చిపిల్లలు పాపం!

కాని, చెలికత్తెలద్దమైతము దన భర్తరహస్యమును వెల్లడించుట కిష్టపడక భర్తపై గల తెగిపోని గౌరవభావమును ప్రకటించినది.

ఆయజల మాత్రమాకొక్కకేయినే యాతని హృదయభావమును గ్రహించి కప్పిపుచ్చియిట్లు బలికిన దనుకొనవీలులేదు గాని ప్రగాఢగౌరవభావప్రకటనమున కిది యొక ప్రబల తార్కాణమని నుడువచ్చును.

కాని, యంతమాత్రమునకే చెలికత్తె లూరకొందురా! "నేడువాళ్లట్లు నేడు గాకున్న రేపు, రేపుగాకున్న మరునాడు" అను విశ్వాసముతో నూరక నేయుండి—

"సటి రాకపోక లొనర్చువాని సతిని జూచి"

"పొలతి! ఆలుమగల పొడుములేమియు గలిగినట్టి చొప్పు గానరాదు" అని ప్రశ్నింప ప్రారంభించిరి. ఇంతవరకు, భార్యాభర్తల మధ్య పొరపు లేర్పడినపుడు చెలికత్తె లొనరింపవలసినంతవరకు చెలికత్తెలచేత జేయించి చెలికత్తెల ముఖమున ప్రతికూలుడగు భర్త నభిముఖుని జేసుకొనుట కుపాయమును కవి బోధించుచున్నాడు.

కాంతు డుచితజ్ఞుడైనను
గాంతకు సిగ్గుపడ జెల్లుగాక, కటకటా
కాంతుడు సిగ్గరికాడై
కాంతయు నట్లైన నెట్లు కాపుర మింక్ ?

అని మాధ్యముతో నూతి బిగించుకుని కూర్చొనెడు ముగుదల మందలించి—

"మగవాడు భాగ్యవంతుడు
మగువకు నొప్పగునె యిట్టి మానపు బిగి, కట్టిగ దాల్ప?..."

అని గదుమ—

"భోగముల పంట ఆమనియగు
బంగారు వంటి ప్రాయము
సంగతియే అకటరిత్తశయ్యకు నొసగక్ ?"

అని ఆపపెట్టి—

"అతడేమియు ననడు. కర్పూరంబు తోడి బాగా లీరాదో అదు మడిచి యీరాదో చెలీ" అని ధైర్యము జెప్పి, "తనంతయూడిగ మిటునటు సేయ నతని డెందము గరగున్." అని "హామీ" యిచ్చుచున్నాడు.

భర్తకష్టసుఖములు, తనవిగా భావించుకొని భర్త తన్ననురాగముగ జూచుకున్నను అనుగమించు కాంత కభిమత మొనగూడినట్లు సుగాత్రీశాలీనుల కథాభాగమున చిత్రించి సూరన ఆదర్శభారతవనితారత్నమును గావ్యలోకమున నెలయించినాడు. వెంటబడి కాళ్లు పట్టుకొని ప్రార్థించుచున్నను గనికరించని భర్తకొరకు తన తపోబలము నంతయు వెచ్చించుటకు వెనుదీయని సాధ్వి సుగాత్రి.

కృత్రిమసౌందర్యానుకూలములగు భూషణములు లేనితటి బూదోటలో భర్త తన నువలాలించుటలో గల యాంతర్య మెరుగదై మరల యింట భూషణభూషితయై భర్తను గలుసుకొనన ద్యమించి శాలీనుడు కన్నెత్తిచూడని సందర్భమున నామె హృదయమున నుద్భవించిన యూహలెంతయు సహజములు.

"లోకము వారలు పతికడ
కేకోర్కిని వత్తురు ?."


అని సుగాత్రి నోగత్తి చెప్పకొన్నను దలియని అయోమయ స్థితికి శాలీను డాశ్రయుడైనపుడు సుగాత్రి నిర్వహించిన పాత్ర అత్యద్భుతము—"అతని పాద మల్లన పట్టి" "పాన్పుకడ న్వెసగూరుచుండి పొంబట్టున నొప్పు నూరువులపై నిడి యొత్తి తదంఘ్రి యంత నెట్టన యిట్టె ఘటించుచును గన్నులు చేరుచుకొంచు" తన గాటపు కూరిమి తెలయజేయుచు—

"చిత్తము వేరొకరుపయి జేర్చి మరల్పగ నేరకేమొ మీర త్తరళాక్షి దెచ్చుకొనుడు...... అవ్వధూటికిం గొత్తగుచుం బను ల్సలుపుదుగా నిజ మాడెద దైవసాక్షిగన్. అని—

"భాసుర పాతివ్రత్య గు
ణాసక్తి నన్నిసి గనవెన్..."

తుదకు పతిమనమునకు "భూషణా లింత్రగామి" యొరిగి పతిని వశీకృతు నొనరించుకొనగలిగిన యీ పతివ్రతచరిత్ర భారతనారీలోకమున కాదర్శప్రాయము గదా?

పూదోటలో సుగాత్రీ శాలీనులు కలుసుకొనుటెరిగి సంతసించి, మనుమని కొరకై కనులువాయ నెదురు జూచుచున్న సుగాత్రి తల్లి "పగటి రతి సుపుత్రోత్పత్తికి కారణభూతము గాజాలదని" చెప్పినను భర్తయభిమతమునకు వ్యతిరేకముగ నడుచుకొనజాల నని తిరస్కరించివైచిన మహాపతివ్రత సుగాత్రి. "పతియే సతికి దైవము" అను పవిత్రధర్మమున కనుగుణముగ సుగాత్రిని తీర్చిదిద్దిన సూరనార్యునికీర్తిలతిక లాకల్పాంతము తావి వెదజల్లుచుండు నను టతిశయోక్తి గాజాలదు గదా? ఆ కవిచంద్రుని అమృతసృష్టి మానవ జీవితము నుత్తమపథమున నడిపింపగల దివ్యమైన రహదారి.



జన్మదినోత్సవంనాడు తమను అభినందించుటకు తమ గృహమునకు వచ్చిన ఢిల్లీ ఆంధ్రులతో వివిధవిషయములపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతున్న డా. పట్టాభిగారు.

లాభాల పంపకము

శ్రీ ఎన్. కృష్ణమూర్తి

యుద్ధ ప్రారంభమునుండి పరిశ్రమదారులకు, వర్తకులకు ఒనగూడిన లాభముల కంతు లేకున్నది పైకి ఎంత అమాయకులవలె కన్పించినను, ఈనాటి సామాజికవ్యవస్థయందు, చీకటి బజారులో వర్తకముచేయని వర్తకుడు లేనే లేడని చెప్పవచ్చును ఇక పరిశ్రమలలోని లాభములనుగూర్చి వేరే చెప్పనక్కరలేదు వస్తూత్పత్తితోబాటు లాభోత్పత్తిగూడ గల్గుచున్నను దానికి మూలకారకులగు కూలిజనులకు మాత్రము లాభము కలుగనీయకపోవుట చాల శోచనీయము. ఒకప్రక్కను మితిమీరుచున్న వస్తువుల ధరలు, రెండవప్రక్క కడునీచమగు జీవితపరిణామము. ఈ రెంటిమధ్య చిక్కి బాధపడుచున్న పాటక జనులు, తరచు తమతమ పనులనుండి, పరిశ్రమలనుండి సమ్మె చేయుచుండిరనిన సంకోచము కలుగికూడదు. గత రెండు సంవత్సరములనుండి దేశమునం దెన్నడు కనివిని ఎరుగనంతటి యాందోళన కలుగుచున్నది కాని ఇప్పటికిని ఏవిధమైన శాంతియు కన్పడుటలేదు.

సామాజికజీవితములో, పారిశ్రామికులకు లాభము పొందుట మాత్రమే లక్ష్యముగా కన్పడుచున్నది. ఆ లాభములను పొందుటయందు నిమగ్నులైవారు పాటకజనుల అవసరములను పూర్తిగా మరచిపోయిరి దారిద్ర్యదేవత ముద్దుబిడ్డలై, నిస్సారజీవితులగు కూలి జనుల పాట్లు, బాగు చేయువారెవరును లేరు ఈరెండు తరగతులవారికి, రెండు, ప్రపంచములవలె సామరస్య మిసుమంతయు లేనిచో, అది సంఘమునకు దేశమునకుగూడ యనర్థదాయకము కాగలదు.

అందువలననే, అనేక సంవత్సరములనుండి, పెట్టుబడిదారులకు, పాటకజనులకు సామరస్యము కుదుర్చుటకు ఎన్నియో ఆలోచనలు చేయబడినవి. పరిశ్రమలలోని లాభములను, పెట్టుబడిదారులకే గాక, పాటక జనులకు గూడ పంచిపెట్టుట యనునది అట్టి సూచనలలో నొకటి. ఇందుకు పెట్టుబడి దారుల ఒప్పుదల మున్ముందు అవసరము ఇందులో రెండు విషయములు గుర్తించవలసియుండను.

(1) కార్మికులకు, తమకు, నిత్యము లేక వారమునకో, లేక నెలకొకమారో, వచ్చు వేతనములేగాక అదనముగా మరికొంత రాబడి కలుగ జేయవలెననియు; వస్తూత్పత్తిలో కలుగు పెరుగుదలకు కారకులగు వారికిగూడ తత్కారణముగ వచ్చులాభములలో భాగ మీయవలెననియు,

(2) పెట్టుబడిదారులకన్న పాటక జనులకు రావలసిన లాభభాగములను, ముందుగనే నిర్ణయించవలెననియు గుర్తించవలెను

ఈ విధమైన ఆలోచనలు, మన దేశమునకు క్రొత్త గాదు. మొదటిసారి 1947 డిసెంబరు బడ్జెటులో ఈ విషయము చర్చింపబడినది ఉత్పత్తి నభివృద్ధి చేయవలెననిన, కార్మికులే సహాయపడగలరు కావున, వారిచే ఎక్కువపని చేయించుటకు, వారికి యుత్సాహము కల్గించవలెననియు, అందుకు లాభముల పంపుదల చాల సహాయపడగలదనియు మన ఆర్థిక మంత్రి చెప్పియుండెను తర్వాత ఈవిషయమునే పరిశ్రమదారుల సమావేశము, మారుపేరుతో ఆమోదించెను అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు గూడ ఈ సలహాకు ఆమోదము తెల్పియుండిరి. కాని నేటివరకు ఏమియు జరుగకపోయినను, ప్రభుత్వముచే నియమింపబడిన నిపుణుల సంఘము శ్రీ ఎన్ ఎ వెంకట్రామనుగారి ఆధ్వర్యమున కొన్ని సలహాలను చేసియున్నది పెట్టుబడినిబట్టి పరిశ్రమలు, దాని యుత్పత్తి యాధారపడియుండునుగాబట్టి, అట్టి పెట్టుబడులన్నిటికి, న్యాయబద్ధమైన ప్రతిఫల ముండు జాగ్రత్తపెట్టవలెననియు, సరియగు మార్గములపై, నష్టములు లేకుండ పరిశ్రమలు నడిపించుటకు, అవసరమగు నపుడెల్ల, మరమ్మత్తులు మొదలుగాగల ఖర్చులు భరించుటకు, తగినట్లు నిల్వ లుండవలెననియు, ఇక యిట్లి, కార్మికులకు వేతనములు గాను, పెట్టుబడిదారుల లాభములు, మరమ్మతులకు నిల్వలు పోగా మిగిలిన లాభములను కార్మికులకు, పెట్టుబడిదారులకు సమముగా పంచవలెననియు, ఈ సంఘమువారు సూచించియుండిరి

వస్త్రపరిశ్రమ, జనుపనార పరిశ్రమ ఉక్కు, సిమెంటు, సిగరెట్లు, పెద్ద పరిశ్రమలలో మాత్రము, ఈమార్గము నయిదుసంవత్సరముల వరకు నవలంబించి చూడవలెననియు, ఈప్రయోగమే లాభదాయకమైనచో, తదితర పరిశ్రమలం దన్నిటియందు కూడ ఇదేమార్గము నవలంబింపవలెననియు ముందుగా సూచింపబడినది

అయితే, కార్మికుల కేన గూడు లాభములనెట్లు నిర్ణయించవలెనన్న విషయముపై భేదాభిప్రాయము లుండవచ్చును ఉత్పత్తినిబట్టి వారి లాభములను నిర్ణయించవలెనన్నచో, ఆచరణలో నిది సాధ్యము గాకపోవచ్చును. సిద్ధాంతములలో నిది సులభముగా కన్పడినను, ఒకప్పుడు, ఉత్పత్తి కార్మికులపైగాక, నిర్దేశించుటకు వీలులేని, ఇతరకారణములపైగూడ నాధారపడవచ్చును అప్పుడు న్యాయమగు నిర్ణయమునకు వచ్చుట కష్టమగును. కార్మిక భాగములను, సిద్ధాంతములరీత్యా గాక ఉజ్జాయింపు పద్ధతులపైననే నిర్ణయించవలసియుండునని ఈ సంఘము వారి యభిప్రాయమైయున్నది.

పాటక జనమునకు రావలసిన లాభములు, వారి కిదివరకు సంవత్సరములో సంపాదించిన వేతనములకు యుక్తభాగముగా నుండవలెననియు అట్లు నిర్ణయించినగాని, చేసిన శ్రమకు లభించిన, లాభమునకు సరిపోవదని తెలియజేసిరి

లాభముల పంపుదలవలన మూడు లాభములు కలుగునని వారు సూచించియుండిరి అట్లు చేసినచో కూలిజనులకు తమ పనులయందు నూతనోత్సాహము జనించి, వెనుకటికంటె శ్రద్ధతో పనులు చేయుదురనియు, అందువలన,ఆ పరిశ్రమల యుత్పత్తిగూడ అధికమగుననియు, శాంతియుతమగు పరిస్థితుల నేర్పాటుచేయవచ్చుననియు వారు వ్రాసియుండిరి పరిశ్రమల క్రమదక్షతయందు, పాటకజనులకుగూడ బాధ్యతల నిచ్చినచో, పెట్టుబడిదారులకు, పాటకజనమునకు మధ్యనున్న అనుమానములను రూపుమాపవచ్చుననియు, వారి తీర్మానమునందున్నది. ఈ విషయము, ఒక్క ఆర్థికముగానేగాక, రాజకీయముగాను, సాంఘికముగాను కూడ చాల ముఖ్యమైనది

రెండవ దేమన పరిశ్రమల క్రమదక్షతయందు, పారిశ్రామికులకు భాగము నిచ్చినచో, వారిలో నొకవిధమైన మానసిక పరిణామము కలుగును గావున, శాంతియుతమగు పరిస్థితుల నేర్పరచుట సులభమగునని ఈ సంఘమువారి నమ్మకము

ఇక, పెట్టుబడిదారులకు రావలసిన లాభముల గూర్చి వ్రాయుచు, ఈ సంఘమువారు, న్యాయముగను, నిష్పక్షపాతముగను, ఆలోచించిన వారికి లాభములో సగముకన్న అనవసరమని తీర్మానించిరి వారి లెక్కల ప్రకారము వారికి వచ్చిన లాభములు, తిరిగి పెట్టుబడి పెట్టుటకు, ప్రోత్సాహకరముగా నుండిన చాలునని వ్రాసియుండిరి కాని ఏ సంవత్సరములోనైనను, వచ్చిన లాభముల నీ విధముగా భాగించుటకు సరిపోనిచో, ఆ నష్టమును రాబోవు సంవత్సరములనుండి సరిచేయవలెననియు, మిగత 50 పాళ్లు పాటకజనులకు పోవలెననియు సూచించియుండిరి కాని పాటకజనమునకు వచ్చు ఈ లాభము 100 కి 25 వంతులకంటె హెచ్చుగాకున్నచో 100 కి 25 వంతువరకే ద్రవ్యరూపమున పంచి, మిగత లాభములను, భవిష్యన్నిధికి (*Provident fund*) జమకట్టవలెనని సలహా నిచ్చిరి.

అట్లయినచో కొన్ని పరిశ్రమలకు లాభములు లేకపోవచ్చును. అదియునుగాక వేతనములు గూడ పరిశ్రమలబట్టి మారుచుండును అందువలన కొందరు పాటకజనులు లాభములను సంస్థలబట్టి గాక (*Unit*) పరిశ్రమనంతటని తీసికొని పంచినచో లాభదాయకముగా నుండు!ననియు అభిప్రాయపడుచున్నారు ఎట్టి నష్టములు లేకుండ నుండవలెనన్నచో, ఆయా ప్రదేశములలోని పరిశ్రమలను లక్ష్యముగా తీసికొనిన బాగుండునని ఈ సంఘమువా రభిప్రాయపడుచున్నారు కాని పెట్టుబడిదారుల యభ్యంతరములను గూడ గమనించవలసి యున్నది ఆయా ప్రాంతములలోని పరిశ్రమలన్నిటిని ఒక్కటిగా తీసికొని, లాభములను పంచినచో సమర్థతలేని సంస్థలకు, సమర్థులైన వారిచే సహాయధనము నిప్పించినట్లగుననియు, అది యన్యాయమనియు వారు వాదించుచున్నారు ఈ పద్ధతివలన, సమర్థతపై ప్రత్యేకపన్ను విధించినట్లగు నని వారు దీనిని ఖండించుచున్నారు.

ఈ వాదనలన్నిటికి జవాబుగా ఏ సంస్థ కేన గూడు లాభముల నా సంస్థలోనే పంపుదలచేయవలెననియు కొన్నికొన్ని పరిస్థితులలో, ఆయా పరిశ్రమలలో పంచవలెననియు ఈసంఘమువారు తీర్మానించియున్నారు కాని ఎట్టి సమయమందైనను, ద్రవ్యరూపమున పంచబడు లాభములు 100 కి 25 వంతులకన్న అధికము కాగూడదని మాత్రము తీర్మానించియుండిరి

ఇంతకన్న లాభముల పంపుదల సిద్ధాంతము విశదీకరించలేకపోయినను, ఈ పద్ధతి నొకమారు ప్రయత్నించి చూచిన, లాభదాయక మగునని వారి విశ్వాసము.

కాని ఈ పద్ధతిలో లాభములే కాని, నష్టము లేవనుట తప్పు ఏలయనగా, లాభము పంపుదల కోరు పాటకజనులు, పరిశ్రమలలో కలుగుచున్న నష్టములలోగూడ ఏల భాగస్వాములుగాకూడదు? అట్లుచేసినచో పరిశ్రమలలోని పరిస్థితులు శాంతియుతముగా నుండగలవనెడి యాశ ఎంతవరకు నిజమో కానరాదు ఏలయన, పాటకజనమునకు వచ్చు, లాభములు, వారి పరిశ్రమపైననే యాధారపడియుండక, ఆర్థిక పరిస్థితులపైనను, మార్కెట్టు పరిస్థితులపైనను, క్రమ నిర్వహణము యొక్క నేర్పరితనముపైనను ఆధారపడి యుండును పాటకజనమునందే దోషములేక పోయినను, ఈపై సాధకములలో దేనియందు లోపము లున్నను వారికి వచ్చులాభములు సన్నగిలును. అట్లయినచో, ఇప్పుడు వాడుకలో నున్న బోనస్ పద్ధతికిని,దీనికిని భేద మేమియు కనపడుట లేదు అందుచే యిప్పటికన్న, లాభములను పంచుటచే, పాటకజనమునకు నూతనోత్సాహము కలుగు ననుట సందేహాస్పదము.

ఈ చర్యలో మరియొక యనుమానముకూడ కలుగుటకు తావగుపడుచున్నది ఇట్లు లాభములు పంచినచో, ఒక్కొక్క పరిశ్రమలోని పాటక జనమును, ఆ పరిశ్రమలో బంధించివేయుటకు ఇది ఒక సాధకమనియు, అట్లుచేయుట వృత్తి సంఘముల బలము తగ్గించుట కొఱకేనని వృత్తి సంఘము లనుమానించుచున్నవి ఇట్టి యనుమానములనాదినుండి యుండుట వలననే, తరతరములనుండి లాభముల పంపుదల పద్ధతు లనిన, వృత్తి సంఘములు వ్యతిరేకముగా నున్నవి.

మరియు నొక ప్రదేశములోని యన్ని పరిశ్రమల కూలి జనులకు, లాభములను పంచవలెనన్నచో, ఒకే ప్రదేశములో, ఒకే మూలధనముతో, రెండుపరిశ్రమలు పని చేయుచున్న, వానిలో నొకదానికి యధికలాభము గలుగవచ్చును రెండవదానికి లేకనే పోవచ్చును దీనికి కారణము లేవయినను, లాభములను సరిగా పంచవలెననుట 'సమమైనపని, సమమైన వేతనము' అను సిద్ధాంతమునకు వ్యతిరేకముగా నున్నది

అట్లనిన, పాటక జనులకు లాభములకు వాక్కు లేదనుట కాగు వారికి, పరిశ్రమలలో బాధ్యత నిచ్చుటవలన వారిలోని మూఢత్వము చాలవరకు నశించి, ఉత్పత్తి పరిస్థితులను బాగు చేయవచ్చును కాని ప్రస్తుతభారతదేశపరిస్థితులలో నిట్టి మార్పులు చేయుట ప్రమాదకరమగునేమో యను సంశయము రాకతప్పదు. వృత్తి సంఘము (*Trade unions*) ల యనుమానమును పూర్తిగా పోగొట్టలేదు పెట్టుబడిదారుల లాభములపై దెబ్బతీయుటచే, వా రధికముగా పెట్టుబడి పెట్టుట కంగీకరింపక పోవచ్చును. కాని ప్రస్తుత భారతదేశము చాల పేదగా నున్నది పశ్చిమదేశములంతటి సౌభాగ్యము సంపాదించుటకుగాని, దేశములోని దారిద్ర్యము రూపుమాపుటకుగాని, ఆదాయాభివృద్ధి చేయుటకు గాని, దేశములో నధికమగు పెట్టుబడి పెట్టి యుత్పత్తిచేయు వర్గము లధికముగా కావలసియున్నవి పెద్ద పారిశ్రామిక దేశ మనిపించుకొనిన ఇంగ్లండు దేశములోనే, ఈనాటికి కూడ సోషలిస్టు సిద్ధాంతములు ఫలించలేదనిన, దారిద్ర్యకూపములోబడి తన్నుకొనుచున్న భారతదేశములో ఫలించునాయను యనుమానము రాక తప్పదు అందులోను పెట్టుబడిదారులకు రావలసిన లాభములను 100 కి 50 వంతులుగా నిర్ణయించుట ప్రమాదకరము ఈనాటి మన స్వాతంత్ర్యము ఏదైన తిరుగుబాటు మూలముగా సిద్ధించినదయినచో, ఇట్టి సిద్ధాంతములను కరతలామలకముగా అమలులో పెట్టగలిగేవారమేమో? కాని చట్టమార్గమున లభించిన ఈ స్వాతంత్ర్య భానూదయములోనే, తలపెట్టుట, దేశమునకు, ప్రస్తుత పరిస్థితులకు మంచిది కాదనిపించును ఒకప్రక్క పరిశ్రమలను జాతీయము (*nationalize*) చేయవలెనను వాదము, మరియొకప్రక్క పరిశ్రమలలోని లాభములను పంచవలెననెడి హెచ్చరిక. ఇట్టి సామ్యవాద సిద్ధాంతముల నమలుపరచవలెనన్నచో అతిజాగరూకతతో పనిచేయవలసియుండును

మనదేశములోనే, కార్మికనాయకులగు ఎన్ ఎమ్ జోషీ, దినకర్ దేశాయి, అశోక మెహతా మొదలగువారందరీ విధానమునకు ప్రతికూలురై యున్నారు ఈ విషయమునందు తీవ్రమైన చర్చలు జరుగుచున్నవి పారిశ్రామికులు, లాభవిభాగము కూడని పని యనియు, కార్మికుల హక్కు, వేతనములు పొందుటవరకేననియు వాదించుచున్నారు కార్మికులకు లాభములు పంచవలెనన్నచో వారు నష్టములుగూడ భరించవలెనని వీరి వాదము అదియునుగాక, అధికలాభములకొఱకు పెట్టుబడిదారులు, పాటకజనులు కలసి, ఇక పై సంఘములోని ఇతరతరగతులవారిని మోసగించుటకు ప్రయత్నింప వచ్చును అందువలననే పశ్చిమదేశమందు జయప్రదము కాని ఈ పద్ధతి మనదేశములో జయప్రదమువగల దనుటకు ధైర్యము చాలదని వీరు వాదించుచున్నారు ఆ దేశములలో, ఈ పద్ధతిని కార్మికులుగూడ ప్రతిఘటించుచున్నారు

కాని మనదేశములోకూడ నింతే ననుకొనట పొరబాటు. అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఈ పద్ధతి పట్ల అసమ్మతి తెలియజేసెను తదితరు లామోదము చూపుచున్నారు కార్మికు లెప్పుడూ సంఘమునకు వ్యతిరేకముగా నేమియూ కోరుట లేదు అధిక లాభములోనే వారు భాగము కోరుచున్నారు. పరిశ్రమలలో భాగస్వాము లగుట కోరుటచే వారు కార్యదక్షత (*Management*) యందు శ్రద్ధ కూడ చూపగలరు

ఈ పద్ధతివలన చాల లాభము లున్నవి. ఉత్పత్తి అధికమగుటయేగాక పెట్టుబడిదారులకు పాటకజనులకు సామరస్యమేర్పడగలదు, మానసికముగా కూడ ఆరోగ్యమైన మార్పులు రాగలవు. అధికమగు కృషి, అధిక లాభములు, దేశములోని జీవితప్రమాణమును పెంపొందించి దేశసౌభాగ్యదాయకములు కాగలవు.

ఈ సూచనలు నిస్సందేహముగా ఆమోదించదగినవే? అవి కార్మికులకు లాభము తప్పక చేకూర్చును ముందుగా కొంత అలజడి తప్పదు కాని ఈ మార్పులు ధైర్యముతో నమలుపర్చగల్గినచో, ప్రభుత్వముపట్ల పాటక జనుల విశ్వాసమధికము కాగలదు సానుభూతియును పెంపొందగలదు ఈ విషయములో ప్రభుత్వము జాగ్రతచిత్తులై, విజయసాధన చేయగలరని విశ్వసించవలసి యుండును.

నెరసిన వెంట్రుకల ఔషధము

రంగుపూయనక్కరలేదు ఆయుర్వేదచికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును గుణం కానిచో, డబ్బు వాపసుచేయబడును తెలుపు కొంచెమై యుండిన రూ 3-0-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగాయుండిన రూ 5-0-0

గమనింపు — ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము

Kesh Ranjan Aushadhalaya,
M 63 P. O Raniganj (Burdwan).

వలస

శ్రీమతి కే. లక్ష్మిశివరావు

ద్వితీయసంగ్రామానికి ముందు జర్మనీలో వున్న బ్రెమెన్ పట్టణంలో 7 గూళ్లలో నుండి గుడ్లను పొదుగుతున్న 7 నల్లంచి (*Swallows*) పిట్టల్ని పట్టుకుని, వాటికి గుర్తులు కట్టి, విమానంలో లండన్ దగ్గరవున్న క్రొయిడన్ విమానాశ్రయంలో వదలిపెట్టారు సాయంత్రానికా పిట్టలు 400 మైళ్ల దూరంలో వున్న బ్రెమెన్ లోని తమ స్వంత గూళ్లను చేరుకున్నవి తొలిప్రయాణంలో అవి గడచిన నైసర్గిక స్వరూపాన్ని చూచి గుర్తులు పెట్టుకునే అవకాశం లేదు. ఈ పక్షులు ఎలా తమస్థావరాలను చేకనుగొన్నవి?

విజ్ఞానవేత్తకు ప్రకృతిలో జవాబు దొరకని ప్రశ్నలలో యిదివొకటి చరాచరప్రపంచంలో విజ్ఞానవేత్తలు విపులీకరించని సృష్టిరహస్యములు నానాటికి మృగ్యమవుతున్న వి పదార్థ స్వరూపం ఏయంత్రముచేత చూడవలను కాని పరమాణువు 'ఛేదనతో మానవున కవగాహన మయింది ఈ మధ్యనే అమెరికాలోని సెంట్ పాలోమర్ పర్వతశిఖరంమీద నమర్చిన 200 అం. దర్పణము కల్గిన దూరదర్శనితో యీ విశ్వవిశ్వాన్ని అదివరకుకన్న కొన్ని కోట్ల క్రాంతి సంవత్సరాల మేరకు చూడగల్గుతున్నారు ఆ యంత్రంతో, బహుశా, విజ్ఞానవేత్తలను వేదిస్తున్న ప్రశ్నలు—ఈ విశ్వము అనంతమా? కాదా? ఆకాశస్వభావ మేమి? ఈ విశ్వంలోని అసంఖ్యాకసూర్యులు, గలాక్సీలు, నెబ్యులాలు, యెలా ఏర్పడ్డవి? ప్రథమంలో యీ విశ్వపు స్థితి యిప్పుడు దూరాన్నివున్న క్రాంతి మేఘాల స్వరూపమేనా?— అనువైన జవాబులు పొందవచ్చును

భౌతికప్రపంచాన్నంత విపులంగా అర్థం చేసుకున్న విజ్ఞానవేత్తలకు గడ్డుసమస్యగా వున్నది పశుపక్ష్యాదుల మానవుల, మానసిక స్వభావము మానసికశాస్త్రములో విభిన్నములైన వాదన లున్నవి. ఫ్రాయిడ్, యంగ్, ఆడ్లర్, పావ్‌లావ్, విలియంజేమ్సు, మాకెడూగల్, మొదలైన మానసిక శాస్త్రజ్ఞులు, మానవుని, పశుపక్ష్యాదుల మానసిక స్వభావాన్ని గురించి ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. పదార్థవాదులు (*Materialists*), యంత్రాత్మకమైనది సృష్టిక్రమ మని వాదించేవారు, యీ చరాచర ప్రపంచంలో మానవుని మేధస్సుకు అవగాహన కాని ప్రకృతిసూత్రం యేదీ వుండదు వుండకూడ దంటారు. ఈ సృష్టిలో భాగము కాకుండా 'సృష్టికి, అతీతమై కారణభూతమయిన పరమాత్మ' అనేది వొకటున్నదని వాదించే శాస్త్రజ్ఞులు కొందరు, సృష్టిక్రమము వెనుక 'పరమాత్మ' పదార్థ మొకటుందనే తమ నమ్మకానికి పూతగా యీ పశుపక్ష్యాదుల వలసవిధానాన్ని నిదర్శనంగా వుదాహరిస్తారు. (చూడు (*William Macdongall—"Purposive or Mechanittic Causation"*) జె. బి. యస్. హాల్డేను మొదలైన పదార్థవాదులు, యీవలసవిధానం యిప్పుడు మానవుని విజ్ఞానపు పరిధి కవతల వొడ్డున వున్నా కొంతకాలము తరువాతనైనా ఆ రహస్యాన్ని మానవుడు భేదిస్తా డని వాదిస్తారు.

ఆస్తిక, నాస్తికవాద విజ్ఞానవేత్తలకు వాదనా మూలమైన యథార్థాలవి

పందెపు పావురాళ్లను వాటి నివాసస్థలము నుండి బుట్టలలో పెట్టి కారుమీదనో, రైలులోనో పందెము వెయ్యదలచుకొన్న స్థలానికి (వాటి నివాసస్థలమునుండి 200 నుండి 1500 మైళ్ల దాకా వుండవచ్చును) తీసుక వెళ్లుతారు అక్కడ వాటన్నింటిని బుట్టలలోనుండి వదలుతారు. వెంటనే అవి యెప్పుడూ చూడని ఆ ప్రదేశమునుండి తమ నివాస స్థలాలకు ఎగిరి వెళ్లుతవి. వాటిలో ఏది ముందు చేరితే అది గెల్చినట్లు. యుద్ధసమయంలో రేడియోద్వారాకూడా పంప వీలులేని రహస్య వార్తలను సైనిక పావురాళ్ల కాళ్లకు కట్టి పంపేవారు మహాసముద్రాల మధ్య మునిగిపోతున్న నావికులు సైతం పావురాళ్లద్వారా వర్తమానాలు యింట్లకు పంపేవారు. పావురానికి ఎంతదూరంనుండైనా, ఎంత కొత్త ప్రదేశంనుండైనా స్వస్థానాన్ని చేరగలిగే శక్తి ఎలా వచ్చింది? ఏప్రకృతి సూత్రంమీద ఆధారపడి అవి స్వంతగూళ్లను చేరగల్గుతున్నవి? ఆ ప్రశ్నకు సమాధానం కోసం అన్వేషణ చాలాకాలంనుండి జరుగుతున్నది పందెపు పావురాళ్లను పందెమునకు ముందు చాలాకాలం తర్ఫీదుచేస్తారు. ఏదిక్కునుండి వాటిని పందెము వెయ్యదలచారో, వాటి గూళ్లనుండి ఆ దిక్కుకు మొదట 25 మైళ్లు, తరువాత 50 క్రమక్రమంగా దూరాన్ని ఎక్కువచేస్తూ వదులుతారు కనుక, బహుశా, తమ గూటికి వొకే దిక్కునుంచి ఎగిరి రావటం అలవాటయింది కనుక ఎంతదూరమునుండైనా ఆదిక్కునుండి స్వస్థావరాలను పావురాళ్లు చేరగలవని వూహించబడింది కాని ఏ తర్ఫీదూలేని కొన్ని పావురాయిపిల్లలను ఎగరవేయగా అవి కూడా 16 మైళ్లదూరంనుండి స్వంత గూళ్లు చేరగల్గినవి. దక్షిణాభిముఖంగా తర్ఫీదుపొందిన పావురాళ్లను వుత్తరాభిముఖంగా వదలినా గూళ్లను చేరగల్గినవి కాగా, ఆకాశపథంలో సూర్యుని వునికి నాధారం చేసుకుని ప్రయాణం చేస్తవేమోనని వూహించారు కాని, అదికూడా సరియైన కారణం కాదని తేలింది మరి ఏవిధంగా అవి దారి కనుగొంటున్నవి? ఏమొ!

శీతలప్రదేశాలలో నివసిస్తున్న పక్షులకు సామాన్యంగా ఏడాదికి రెండు నివాసస్థావరాలుంటవి గుడ్లుపెట్టి పిల్లలను పొదిగే స్థలమొకటి, శీతాధిక్యతనుండి తప్పుకోవటానికి కింకొక స్థావరము ప్రతి సంవత్సరము యీ పక్షులు శీతాకాలం రానున్న దనగానే వుష్ణప్రదేశానికి వలస వెళ్లుతవి. మరల తమ స్వంతదేశంలో అనుకూల వాతావరణ పరిస్థితు లేర్పడే సమయానికి తిరిగి వస్తవి ప్రతివత్సరం నడిచే ఈ పక్షులవలస ప్రకృతి దృశ్యాలలో అతి రమ్యమైనది, అతి వింతైనదీను.

ఉత్తరయూరోపు ప్రదేశాలలోని వివిధ పక్షులు, యింగ్లాండు నివాసులు, నల్లంచి, కోయిల, కొండజాతిపక్షులు, అక్కడ శీతాకాలం వస్తున్నదనగానే, ఆగష్టు, సెప్టెంబరు నెలల్లో బయలుదేరి 6,000 మైళ్ల దూరాన్నివున్న దక్షిణాఫ్రికాకు వలస వెళ్లుతవి. యూరోపు, ఇంగ్లాండులలో శీతాకాలం గడచి వసంతాగమనం కాగానే ఆఫ్రికానుండి తిరిగి స్వంత గూళ్లను చేరుకుంటవి. ఇంగ్లండు, వుత్తర అట్లాంటిక్ లోవున్న హెలిగోలాండు ద్వీపంలో వున్న పక్షిశాస్త్రజ్ఞులు (*Ornithologists*) కొన్ని పక్షులకు గుర్తులు కట్టి వదిలారు వారు, ఆ పక్షులు ప్రతి సంవత్సరం వొకే తారీఖుకు తమ పాతగూళ్లకు చేరుకుంటవని కనుగొనగలిగారు మనదేశంలో కాశ్మీరులోని పక్షులు లడఖ్ అనే లోయగుండా హిమాలయ పర్వతశ్రేణిని దాటి పామిర్ పీఠభూమివైపునకు వలస వెళ్లుతవి

ఇంగ్లీషు కోయిలకు గుడ్లను పొదగటం చేతకాదు దొంగతనంగా యితర పక్షుల గూళ్లల్లో గుడ్లు పెట్టి, దక్షిణాఫ్రికా వలస వెళ్లుతవి. ఇతర పక్షులచే పొదగబడ్డ ఆ కోయిలపిల్లలు, రెక్కలు రాగానే మార్గదర్శకులు లేకుండా 6000 మైళ్ల దూరంలో వున్న దక్షిణాఫ్రికాకు వెళ్లుతవి.

టరన్సు (*Terns*) అనే పక్షులు వుత్తరాన వున్న ఆర్కిటిక్ ప్రాంతమునుండి, దక్షిణాన వున్న అంటార్కిటిక్ ప్రదేశానికి వలస వెళ్లుతవి. ఈ వలస వెళ్లే అలవాటు సముద్రపుపక్షులకు గూడ వున్నది. దక్షిణధ్రువవాసియైన షియర్ వాటర్ (*Shearwater*) వేసవిలో వుత్తర ధ్రువానికి వలస వెళ్లుతుంది.

ఈ వలస బయలుదేరటానికి ప్రకృతి పిలుపు పక్షుల కెలా అందుతుందో సృష్టిరహస్యం. భౌతికమార్పుల ననుసరించి వలస బయలుదేరుతవనుకోటానికి సాక్ష్య మేమీ లేదు శీతాధిక్యత నుండి తప్పించుకోవటానికి వలస బయలుదేరిన పక్షులు మార్గమధ్యంలో తుపానులకు, అననుకూల వాతావరణ పరిస్థితులకు గురియై వేలకొలది మరణించటం శాస్త్రజ్ఞులు చూచారు కనుక పక్షులు వలస బయలుదేరటానికి మూలమైన ప్రకృతి సూత్రం నిర్ణయించటానికి వీలులేదు కొందరు పక్షిశాస్త్రజ్ఞులు, వలసవెళ్లే అలవాటు పక్షులకు పుట్టుకతోటే, శరీరంతో రెక్కలు, ఈకలు, కంఠధ్వని, ఎలా అబ్బినవో అలాగా అబ్బిందంటారు కాకుండా పక్షిజాతి పరివర్తన క్రమంలో, హిమశైలయుగంలో (*Glacial Age*) వలస వెళ్లే గుణం పక్షిజాతికి అబ్బివుండ వచ్చునని, అది పారంపర్యాభ్యాసమయిందని కొందరు శాస్త్రజ్ఞు లూహిస్తున్నారు

పక్షుల వలసలోని అతివిచిత్రము, నిగూఢమయిన విషయం—అవి ఎట్లా వలసప్రదేశాన్ని, అక్కడనుండి తిరిగి స్వంతప్రదేశాన్ని కనుక్కుంటవీ అన్నదే! ఇంగ్లండునుండి నల్లంచులు ఆఫ్రికాకు 6000 మైళ్లు ప్రయాణంచేస్తున్నవి భూమి నైసర్గికస్వరూపాన్ని గుర్తుంచుకొని ప్రయాణం చేస్తవా అంటే అదీ లేదు వలసవెళ్లే పక్షులు సామాన్యంగా రాత్రిళ్లు ప్రయాణం కడతవి. బంగారు ప్లొవర్ (*Golden plover*) అనే పక్షులు, దక్షిణఅమెరికానుండి కెనడాకు, అలాస్కానుండి హవాయిదీవులకు ఏ గుర్తులూ కనపడని సముద్రముమీదుగా 2,500 మైళ్లు ఆగకుండా ప్రయాణం, తిరుగు ప్రయాణం చేస్తవి. వలస అనుభవంవున్న పక్షుల మార్గదర్శకత్వం క్రింద వెళ్లుతవా-అంటే అదీ లేదు ఇంగ్లీషు కోయిలలు పొదగబడగానే వొంటరిగా 6000 మైళ్లు ప్రయాణం చేస్తవి

పక్షులవలస సామాన్యంగా వుత్తరంనుండి దక్షిణానికి, దక్షిణాన్నుండి వుత్తరానికి సాగుతున్నందున, బహుశా, భూమి అయస్కాంత రేఖలను గుర్తించేశక్తి పక్షుల కున్నదేమోనని వూహించి, యుద్ధానికిపూర్వము పోలండు శాస్త్రజ్ఞులు కొందరు పక్షుల తలలకు చిన్న అయస్కాంతములు కట్టి వదిలారు కాని ఫలితము లేవీ ఆశాజనకంగా లేవు కాగా పక్షులు చాలా తూర్పునుండి పశ్చిమానికి, పశ్చిమంనుండి తూర్పునకు వలస వెళ్లటం కలదు.

పక్షుల వలస ఏ ప్రకృతి సూత్రములమీద నడుస్తున్నదీ మానవుడికి అనూహ్యమే కాని దీనివల్ల పక్షిజాతికి ప్రయోజన మేమిటని మాత్రం అర్థం చేసుకోవచ్చును అది జాతిసౌష్ఠవము, మనుగడ. ఆహారం పుష్కలంగా సేకరించటానికి పగళ్లు దీర్ఘంగా వుండాలి కనుక వుష్ణప్రదేశాలకు వెళ్లుతవి మళ్లీ తమ స్వంతస్థలములో పగళ్లు దీర్ఘం కాగానే తిరిగివచ్చి గుడ్లు పెడుతవి ఈ ప్రయాణం అతికష్టమైంది; బలహీనమైన పక్షులు చేయలేక మార్గమధ్యంలో గతిస్తవి. దానివల్ల జాతి సౌష్ఠవంగా వుంటుంది.

ఈ ప్రతిసంవత్సరపు వలసగాక ప్రతి 9, లేక 12 సంవత్సరాల కొకసారి బ్రహ్మాండమైన వలస సాగుతుంది పక్షి జనాభా అనుకూల పరిస్థితులవల్ల విపరీతంగా పెరిగినప్పుడు యీ వలస సాగుతుంది. దీనివల్ల చాలా పక్షులు గతించటం, చెల్లాచెదరు కావటం జరిగి, జనాభా సంఖ్య మళ్లీ హెచ్చుతగ్గులు లేకుండా సరిపడుతుంది

II చేపల వలస

2,000 సంవత్సరాలనుండి మానవుడికి ఆశ్చర్యాన్ని కల్గిస్తూ, అతని సూక్ష్మబుద్ధికి అవగాహన కాని విషయాల్లో ఒకటి కొన్ని చేపల జీవిత విధానం

యూరోపు, ఈజిప్టు నదీముఖద్వారాల్లో వేసవికాలంలో 2 లేక $2\frac{1}{2}$ అంగుళముల పొడవుగల దారపుసన్నని పాము చేపపిల్లలు (*Elvers*) సముద్రమునుండి ఈదుతూ కనబడుతవి ఇవి మందలు మందలుగా ప్రవాహాని కెదు రీదుతూ సముద్రమునుండి నదుల్లోకి చొచ్చుకునిపోతూ వుంటవి నదిగట్టులనున్న తడినికూడా ఆధారం చేసుకుని, భూమిమీదకు ప్రాకి, గడ్డిలో వున్న తేమను సహితం ఆధారంగా, మంచినీటి చెరువులు, తటాకాలు ప్రవేశిస్తవి. వీటిపెరుగుదల చాలా ఆలస్యం మంచినీటిలో ఒక సంవత్సరం గడపినతరువాత 4 అంగుళములు పెరుగుతవి. 3 వ సంవత్సరము రాగానే 7 అంగుళాలదాకా పెరుగుతవి అప్పుడే వాటికి పొలుసులు (*Scales*) ఏర్పడుతవి. ఈ పొలుసులనుబట్టి వాటి వయస్సును నిర్ణయించవచ్చునని డెన్మార్కు జీవశాస్త్రజ్ఞుడు గెంజో (*Gemzoe*) నిరయించాడు ఆయన లెక్కప్రకారం యీ పాముచేపలు 6 సంవత్సరముల వయస్సు రాగానే ఆడవి, మగవానికంటే ఎక్కువ త్వరితంగా పెరుగుతవి ఆడచేపలు 12 నుండి 26 అంగుళములవరకు, మగవి 12 అంగుళములనుండి 20 అంగుళములవరకు పెరుగుతవి. ఈ మంచినీటిలో వున్న కాలంలో ఆహారం—నీటిమీది క్రిమికీటకాదులు, కప్పగుడ్లతెట్టలు, చేపగుడ్లతెట్టలు, చిన్న చేపలు, నీటిపక్షులు, ఎలుకలు, కప్పలు, నల్లికండ్లపాములు, మొదలగునవి—విపరీతంగా తింటవి ఈ తరుణంలో యీ చేపలు నలుపునుండి పసుపువరకు అన్ని ఛాయలలో వుంటవి, ఇవి 5 లేక 6 సంవత్సరాలు మంచినీటిలో గడపగానే తరుణప్రాయం వస్తుంది పయిభాగం నలుపుగాను, క్రింద పొట్టభాగం వెండిలాంటి తెలుపురంగు వస్తుంది ఈ సమయంలోనే వాటి ఆహారకోశము కుంచించుకోవటం, జాత్యాంగములవృద్ధి మొదలవుతుంది వేసవిలో, కారుచీకట్లు కమ్మివున్న రాత్రిళ్లు మళ్లీ అవి నదులను ప్రవేశించి సముద్రానికి ప్రయాణం కడతవి. మధ్యమధ్య కొన్నివలలలో చిక్కటం కలదు. సముద్రంలో ప్రవేశించినతరువాత నవి ఏమవుతవో అరిస్టాటిల్ కాలమునుండి 19 వ శతాబ్దం దాకా రహస్యంగా వున్నది

తీరాలకు దూరంగా, సముద్రపు లోతులలో సన్నని యెండిన ఆకులలాంటి చేపల్ను శాస్త్రజ్ఞులు చూచారు దానికి లెప్టొసిపాలి (*Leptocephali*) అనే పేరు పెట్టారు డెన్మార్కు జీవశాస్త్రజ్ఞుడు జొహాన్నెస్‌స్మిత్ (*Johannes Schmidt*) అనే ఆయన నదులలోనుండి సముద్రంలోకి వస్తున్న ప్రతిపాముచేప (*Eal*) మధ్యధరా, బాల్టిక్ సముద్రాలను దాటి అట్లాంటిక్ మహాసముద్రంవేపు ఈదుతున్నట్లు కనిపెట్టి, కొన్ని చేపలను పట్టుకొని గుర్తులువేసి సముద్రంలో వదిలాడు "థార్" అనే ఓడమీద ఆయన అట్లాంటిక్ అంతా వాటిని అనుసరించాడు అట్లాంటిక్ లో వున్న లీవర్డు, బెర్ముడాదీవులమధ్య సముద్రపులోతు అగాధము (6,000 అడుగుల లోతు) ఆయనకు అక్కడ లెప్టొసెపాలి (అతిబాల్యదశలో నున్న పాముచేపలు) కుప్పతిప్పలుగా కనుపించినవి కనుక పాముచేపలు బెర్ముడాదగ్గరనున్న సముద్రపు లోతులలో గుడ్లు పెడతవని నిర్ణయించాడు ఈ పాముచేపలు గుడ్లుపెట్టిన తరువాత మళ్లీ కనుపించవు కనుక చచ్చిపోతవని వూహించబడింది ఆ గుడ్లువసంతంనుండి వేసవిదాకా పొదగబడతవి $\frac{1}{3}$ అం॥ నిడివిగల, లెప్టొసెపాలి సముద్రపులోతులనుండి, ఇరుకైన జిబ్రాల్టరును దాటి మధ్యధరాసముద్రాన్ని, బాల్టిక్ సముద్రాన్ని ప్రవేశిస్తవి 2 సంవత్సరముల వయసు వచ్చేసరికి వాటి తలిదండ్రులు ఏ నదిగుండా, ఏ తటాకంనుండి వచ్చినవో అదే ప్రదేశానికి చేరుకుంటవి. మళ్లీ వాని తరుణంలో అవి సముద్రప్రయాణం చేస్తవి

సాల్మన్ అనేజాతి చేప పైదానికి పూర్తిగా వ్యతిరేకమయిన ప్రయాణం చేస్తుంది అది జీవితమంతా సముద్రంలో గడుపుతుంది గుడ్లు పెట్టే తరుణము రాగానే నదులలోకి ప్రవేశిస్తవి నీళ్లులోతులేకుండా వడిగా ప్రవహిస్తూ అడుగున గండ్రయిసుక వున్న ప్రదేశం చేరుతవి. అక్కడికి చేరగానే ఆ చేపలు జంటలుగా విడివడుతవి. ఆడచేప గండ్రయిసుకలో గాడిచేసి గుడ్లను పెడుతుంది. దానిమీద మగచేప వెంటనే పిండోత్పత్తిని కలిగించే వొక జాత్యద్రవాన్ని వదలుతుంది ఆ గుడ్లు యిసుకతో కప్పబడుతవి వెంటనే యింకొక ప్రదేశంలో ఆడచేప గుడ్లు పెడుతుంది ఇలాగా గర్భంలో వున్న గుడ్లన్నీ అయిపోయేదాకా పెడతవి ఈ తరుణంలో మగచేప లొకదానితో నొకట ఘోరంగా పోట్లాడుతూంటుంది గుడ్లు పెట్టటంకాగానే మళ్లీ సముద్రాభిముఖంగా ప్రయాణంచేస్తవి. ఈ తరుణంలో అవి చాలా బలహీనంగా, రోగభూయిష్ఠమయిన శరీరాలతో

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి

ఖులాసా కబుర్లు :

"ఇళ్ల కొరత పెళ్లికి చేటు"

శ్రీ జి. యన్. సూరి

ఉండేందుకు ఇళ్లు దొరకకపోవటం విడాకులకు దారి తీస్తున్నదట ఈ వింత విషయాన్ని ఇంగ్లండుదేశంలో జాతీయ వైవాహిక సలహా సంఘం ఇటీవల ప్రకటించింది. సాంఘిక సమస్యలను సరి చూడటానికి ప్రభుత్వం నియమించిన సంఘాలలో ఇది ఒకటి దేశం మొత్తం మీద దీనికి సంబంధించిన వివరాలనన్నిటినీ సేకరించి, చిట్టాలను తయారుచేసి, వివాహవిచ్ఛిన్నతకు దోహదం ఇస్తున్న కారణాలలో ఇళ్ల కరువు ప్రాముఖ్యంగా కనబడుతున్నదని నిర్ధారణ చేసింది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు వెంటనే ఈ గొడవ ఏమిటో తెలిసికొని, ఉచితమైన సవరణబిల్లును శాసనసభలో ప్రవేశపెట్టకపోతే కొంప లంటుకుపోవచ్చు

మొన్నటి ప్రపంచమహాయుద్ధంలో, హిట్లరు పుణ్యమా అని ఇంగ్లండుదేశంలో సగానికి పైగా ఇళ్లు నేలమట్టం అయిపోయినవి సైన్యంలో నుంచి తిరిగివచ్చి, ప్రాణాలతో బయటపడ్డాం, పదికాలాలపాటు పిల్లా మేకా చూచుకుంటూ రోజులు వెళ్ల తీదామనుకుంటే అసలుకే మోసం వచ్చింది పోనీ ఏసత్రపు వసారాలోనో, ఏ ఆసామి అరుగుమీదనో తడికను అడ్డంపెట్టి గడుపుకోటానికి మనలాంటి శీతోష్ణస్థితి అయినా లేకపోయె. తప్పని సరిగా అమ్మగారి పుట్టింటికో అయ్యగారి పుట్టింటికో తలదాచుకోటానికి ఈలాంటి దంపతులు చేరవలసివచ్చింది. తరతరాలనుంచి మనకు సాంప్రదాయంగా వస్తున్నందువల్ల విడ్డూరంగా కనపడక పోవచ్చునుగాని, ఉమ్మడికుటుంబాలను పాశ్చాత్యులు నిభాయించలేరు అటు ముసలిదంపతులకు ఇటు పడుచు ఇస్తోకులకు, ఉభయులకూ ఇబ్బందిగానే ఉంటుంది పైగా సంతానం గూడ ఉన్నదా అంటే ఇక చెప్పనే అక్కరలేదు. ఇరుకైన అద్దె కొంపలలో కాపరం కూడా ఇట్లాగే అఘోరిస్తుంది.

ఎంత భార్యాభర్తలయినా కొంత ఏకాంత జీవనానికి అవకాశం ఇవ్వకపోతే కుటుంబసామరస్యం కుంటుపడుతుంది పొద్దస్తమానం ఒకరి కళ్లముందు మరొకరు కాలం గడపడం దుర్భరంగా ఉంటుంది. అనవసరంగా చిఱుబుస్సులు బయలుదేరుతవి లేనిపోని తర్కవితర్కాలు, మాటిముడుపులు అవతరించి మనసు చివుక్కుమనే దాకా రెట్టించుకోటం మొదలవుతుంది. ఆ రెట్టించుకోటం వివాదాలుగా పరిణమించి నిండు సంసారం రెండుగా మారుతుంది అందులో స్త్రీజాతికి మొండితనాన్ని ఏంచిన మాట పట్టింపు ఉంటుంది ఈదబోతే తాగ నీళ్లు లేక పోయినా, మెత్తబడితే లొంగి పోయిన ట్లవుతుందని తెగతెంపులకు సిద్ధమవుతారు. అవకతవకల న్యాయవిధానం అమలులో ఉన్నందువల్ల, వెనకాముందు చూసుకోకుండా విడాకుల మహాయంత్రాన్ని రెచ్చగొడతారు రోడ్డురోలరు కింద కంకర నలిగినట్లు ఆ మహాయంత్రంకింద ఉభయులూ చదును అయిపోతారు

మరీ 1938 వ సంవత్సరంలో జరిగిన న్యాయవిధాన మార్పులు విడాకులు సులభసాధ్యం కావటానికి దారి తీసినవి అర్థంలేని అనేక పిచ్చకారణాల వలన వివాహాన్ని రద్దుజేసుకోటానికి అవకాశం ఇవ్వటమేగాక, ఆటే డబ్బు ఖర్చుగాకుండా వ్యవహారం నడిపేందుకు వీలయింది. దీనినుంచి కాసేపు తమాయిస్తే సర్దుకుపోవటానికి అనువైన పరిస్థితులలోకూడ, చిత్తం చిరాకులో ఉండగానే వివాహవిధ్వంసానికి దావాలు దాఖలు అవుతున్నవి. ఈ విధంగా అంకురించిన దావాలకు, వివాహ విషయాలకు సంబంధించిన న్యాయస్థానాలు తట్టుకోలేక పోతున్నవి. 1942 వ సంవత్సరంలో ఇంగ్లండు దేశం మొత్తంమీద 12,000 పెటాకుల దావాలు దాఖలయినవి 1945 సంవత్సరంలో ఈ సంఖ్య 25,000 దాకా పెరిగింది. 1947 వ సంవత్సరంలో 50,000 లను అంగుకున్నది ఈ సంవత్సరం జూలై మాసం ఆఖరు వరకు.25,000 విడాకుల పిటీషన్లు కోర్టువారు ఫైలుకు తీసుకున్నారు. మిగతా ఆరు నెలలలో మరెన్ని పడబోతున్నవో ఊహించ లేకుండా ఉన్నారు ఇదేవేగంతో ఈ సంఖ్య పెరగటం సాగించిందా అంటే ఏడేళ్లు పోయేసరికి మారుమనుములు మళ్లీ పెళ్లిళ్లు సరిసమానం కాగలవు భార్యాభర్తల ఫిరాయింపులకు అంతూ పంతూ ఉండదు. ఈ విషయంలో అగ్రస్థానం అలంకరించిన అమెరికాను గూడ బ్రిటన్ మించిపోతుందేమోనని వైవాహికసలహాసంఘంవాళ్లు తల్లడిల్లి పోతున్నారు

పైకి ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా వివాహబంధంనుండి విముక్తిపొందిన స్త్రీ పురుషులు అంతకు పూర్వంకంటె అధికంగానే మానసిక బాధను అనుభవిస్తారు అలవాటయిన ఇల్లు మారిస్తేనే ఒక విధమైన గుబులుగా ఉంటున్నప్పుడు, అన్నివిధాలా ఒకే వ్యక్తిగా కొంత కాలం పాటు కలిసిమెలిసి ఉన్న తరువాత విడిపోయినట్లయితే గుండె తరుక్కుపోతుందంటే అతిశయోక్తి కాదు ఇటువంటి మూర్ఖపు సాహసానికి సంతానం కలిగిన తరువాత గూడ అవకాశం ఇచ్చినట్లయితే అంతకంటె అన్యాయం మరొకటి ఉండదు ఈ గొడవలతో ఏ విధంగాను నిమిత్తంలేని పసిబిడ్డలు చెప్పశక్యముగాని తిప్పలకు గురికావలసి ఉంటుంది దీనికంతటికి తెగతెంపులు చేసుకున్న దంపతులే బాధ్యులవుతారు.

ఇటువంటి విషాదగాథ ఒకటి ఇటీవల లండన్ పట్టణంలో జరిగింది ముప్ఫయ్యేళ్లునిండిన భార్య ఒకావిడ ముప్ఫయ్యేడేళ్ల భర్తమీద విడాకులకు దావా వేసింది ఆరేళ్లనాడు పెండ్లిఅయినా ఈ నాటివరకూ జాత్యసంబంధమైన లోపంవలన భర్త దాంపత్యధర్మం నిర్వర్తించ లేక పోయినాడు కాబట్టి విడాకులు ప్రసాదించమని కోర్టువారిని ప్రాధేయపడ్డది ఈ విషయంలో చిత్రం ఏమిటి అంటే ఆ దంపతులకు ఒక బిడ్డగూడ ఉన్నాడు అయితే గర్భిణిమాత్రం సహజంగా సంప్రాప్తం కాలేదు శోధన నాళికా సంతానానికి ప్రత్యక్ష ప్రయోగంగా ఆ భార్యాభర్తలకు సంతానం కలిగింది శాస్త్రసహాయంవల్ల సంతాన వాంఛ తీరిందిగాని, తదితర వాంఛలు తృప్తిపొందలేకపోయినవి అందుకోసం వేశా నన్నది ఈ దావాను భర్తమాత్రం కేవలం మానవ్రతం పూని ఊరుకున్నాడు జడ్జీగారు సంగతి సందర్భాలన్నిటినీ విచారించారు. పెండ్లిని రద్దుచేస్తే కలిగిన శిశువు తండ్రి లేకుండా పుట్టిన బిడ్డ అవుతాడనే విషయంకూడ కోర్టువారు గమనించారు. అయినప్పటికి అసంతృప్తి వల్ల శారీరకంగాను మానసికంగాను వాదిదహించుకుని పోతున్నది కాబట్టి ఆరేళ్లనాడు జరిగిన పెండ్లిని రద్దుచేశానని తీర్పుచెప్పారు ఈ దంపతుల విషయం సాంఘికంగా అటుంచనివ్వండి ఆ బిడ్డసంగతి ఏమి కావాలి? ఆ మరణాంతం తలెత్తుకుని తిరగటానికి వీలు ఉంటుం దనకలమా? అనవసరంగా ఒక నిండుజీవి గొంతు కోసినట్లయింది జెన్టూయ్యాబు సంతానం విషయంలో ఇదే మొదటి తీర్పు ఇకమీదనైనా అస్వాభావికమైన సాధనాలవల్ల కృత్రిమ సంతానం పొందేందుకు అసమర్థులైన దంపతులు ప్రాకులాడరని ఆశించవచ్చు

అయితే విడాకులకే అవకాశం ఉండగూడదని ఈనాటి సాంఘిక జీవితాన్ని అర్థం చేసుకున్నవా డెవడూ అనలేడు పరిస్థితులవల్లనైతేనేమి, స్వయంకృతాపరాధంవల్లనైతేనేమి నరకసమానమైన సంసారం ఈదవలసిన బాధ్యత కొందరు దంపతులకు సంభవించకపోదు. అటువంటప్పుడు వివాహవిచ్ఛేదమే ఉత్తమమైన శరణ్యమార్గమని ఒప్పుకోక తప్పదు పైగా బహుభార్యాత్వము బహు భర్తృత్వము నిషేధమయినప్పుడు విడాకులు తప్పని సరిగా ఉండితీరాలి కాని ప్రబలమైన కారణాలు లేకుండా హాషామాషీగా తెగతెంపులు చేసుకోటానికి ఎంత మాత్రం అవకాశం ఇవ్వగూడదు

బ్రిటిష్ జాతీయ వైవాహిక సలహా సంఘం వారు ఈ విషయాల నన్నిటినీ తమ రిపోర్టులో వివరించి కొన్ని పర్యవసానాలను సూచించారు కావలసిన గృహనిర్మాణము, సరియైన లాయరు సలహాలు, దాంపత్య సౌఖ్యానికి తోడ్పడే విద్యాభ్యాసము, ఆటకొయి విడాకులను గర్హించని సంఘనియమాలు మొదలైనవాటివల్ల సంసార విచ్ఛిన్నానికి దారితీసే మనోవైకల్యాలను ప్రతిఘటించవచ్చునని నిరూపించారు విడాకుల చట్టంతోపాటు ఈలాంటి సంఘాన్ని కూడ మన ప్రభుత్వంవారు అమలులోకి తీసికొని రాగలిగితే కాళేశ్వరరావుగారిని మన మందరం అభినందించవచ్చును

వుంటవి. వానిలో చాలా భాగం మళ్లీ సముద్రానికి చేరకపోవచ్చును

నదీజలంలో పెట్టబడ్డ గుడ్లు చేపపిల్లలయిన తరువాత రెండుసంవత్సరాలవరకూ నదిలోనే వుండి తరువాత సముద్రానికి వెళ్లుతవి తరుణావస్థ రాగానే మళ్ళీ, ఏనదిలో తమ జీవితము మొదలుపెట్టినవో ఆ నదిలోకి వచ్చి గుడ్లుపెడతవి

ఈ చేపల వలసకు మార్గదర్శకము లేమిటి? సముద్రాంతర ప్రవాహాలా? నీటి శీతోష్ణస్థితిగతులా? నీటి ఒడ్డున వున్న నైసర్గికస్వరూపపు గుర్తులా? ఇవేవీ నిర్ధారణగా కారణాలుగా కనపడటంలేదు. ప్రకృతి మానవుని బుద్ధికి అవగాహన కాకుండా గుప్తపరచిన విషయాల్లో యీ పశుపక్ష్యాదుల వలసవిధానం వొకటి.

సాహిత్యంలో గమనీయాంశములు

[శ్రీ బసిరెడ్డి ఈశ్వరరెడ్డి]


మన దేశంలోనూ, పాశ్చాత్య దేశాల్లోనూ సాహిత్యాన్ని గురించీ సాహిత్య రచనను గురించీ అనేక విద్వాంసులు అనేక విధాలుగా ఆలోచిస్తూంటారు. సాహిత్యం మానవ జీవితాను కరణమని కొందరూ సౌందర్యోపాసనయే సాహిత్యోద్దేశమని కొందరూ ప్రకృత్యనుకరణయే కావ్యమనికొందరూ పలువురు పలువిధాలుగా చర్చిస్తారు. మరికొందరు అలౌకిక సౌందర్యోపాసనయే కావ్యలక్ష్య మంటే తద్వ్యతిరేకంగా కొందరు నిత్యజీవిత చిత్రణమే కావ్య మందురు ఒక్కొక్కరి అభిరుచినిబట్టి ఒక్కొక్క సిద్ధాంతం నిర్వచింపబడినా యీ భిన్న రుచులు గల కవుల్నీ విమర్శకుల్నీ మనం సంకుచితు లనడానికి వీలులేదు లోకో భిన్నరుచిః కనుక సాహిత్యాదర్శాలుకూడా భిన్నంగానే ఉండును కవిఅభిరుచినిబట్టి రచన నిత్యనూత్నమైన గతులలో పరుగిడును

కాలాన్ని బట్టి సాహిత్యంలోకూడా మార్పులు గల్గును. సాహిత్య ప్రయోజనం అపరిమితం ఒకప్పుడు ప్రాకృతరూపంలో సాహిత్యం బౌద్ధధర్మాన్ని విజృంభింపజేసింది మరి యొకప్పుడు పురాణాల రూపంలో హిందూమతాభివృద్ధికై పాటుబడింది మహమ్మదీయపాలనలో హిందూమతరక్షణకై సూరదాసు తులసీదాసు, ఆంధ్రుడై ఉత్తర హిందూస్థానాన్ని వైష్ణవ భక్తితో ఉర్రూతలూగించిన వల్లభాచార్యుడు మొదలగు మహాత్ములు సాహిత్యాన్ని వినియోగించి చాలా వరకూ కృతకృత్యులైనారు నేడుకూడా చాలా మంది తమ ఆదర్శాల ప్రచారానికై సాహిత్యాన్ని వినియోగిస్తూనే ఉన్నారు కానీ క్షుద్రమై క్షణికమైన ప్రయోజనాలకు సాహిత్యాన్ని వినియోగిస్తే అది నిర్జీవమైపోవును. పూర్వులు ఉన్నతాదర్శాలతో లోకకళ్యాణానికే సాహిత్యాన్ని సాధనంగాఉపయోగించారు. నేడు కేవలం క్షుద్రమైన ప్రచారానికి సాధనముగా చేయడంతో సాహిత్యప్రయోజనంకూడా శూన్యమగుచున్నది.

సాహిత్యంలో వాస్తవికమైన సత్యానికి స్థానమున్నదా, లేదా అను అంశము విచారించదగినది సాహిత్యకారుడు ప్రతిచోటా జరిగిన ఘటననే చూపించ నక్కరలేదు. రచన ఎంతవరకూ ఆకర్షించునను విషయము విచారించ వలసిందే కానీ ఎంతవరకూ యథార్థమను విషయమనవసరము. కవి కల్పిస్తాడు; చరిత్రకారుడు నిజాన్ని నిరూపిస్తాడు కవికీ, చరిత్రకారునికీ ఉన్న భేద మిదియే కవి యథార్థాన్ని చిత్రించ నక్కరలేదు కవియొక్క స్వానుభూతి లేనట్టి రచన యథార్థమైనా చైతన్యరహితమై పోవును కవికి ముఖ్యంగా సానుభూతి కావలెను. అనగా అతడనుభవించిన విషయాన్ని మాత్రమే హృదయంగమంగా చిత్రించగలడు ఏ రచనలోనైనా కవియొక్క స్వానుభవాలు ప్రతిఫలిస్తూఉండును రచయిత స్వానుభవాల్ని ప్రపంచానుభవాలుగా మార్చివేస్తాడు అదేకవియొక్క ప్రతిభఅందుము సామాన్య మానవునకు తన అనుభవాలను భావాలను ప్రజాసామాన్యానుభూతులను చేసే కౌశల ముండదు మామూలు విషయాలు కూడా నిత్య జీవితంలో ఎవ్వరినీ ఆకర్షించని విషయాలుకూడా కవియొక్క కళాపూర్ణమైన చిత్రణతో ఎంతో మనోరంజకములగును. అవి కవియొక్క స్వానుభూతితో సంబద్ధమగుటయే యిందుకు కారణము. అనుభవరహితమైన రచన ఎన్ని పై మెరుగులుండినను, మనస్సును రంజింపచేయదు ఉదాహరణకు ఒక త్రికరణ బ్రహ్మగారి ఎంత ప్రతిభావంతుడైననూ ఉచ్ఛృంఖలమైన శృంగార వర్ణనను, మార్మికంగా చిత్రించలేడు కాళిదాసు గుప్తవంశపు రాజులయొక్క శృంగారసంపద్యుక్తమైన వాతావరణంలో సుఖించినందువల్లనే శృంగార రసాన్ని అనితరసాధ్యమైన పద్ధతిలో చిత్రించాడు భవభూతిపేదయై పొట్టకూటికి అతి దూరస్థమైన ఉజ్జయినికి వెళ్లి అనేక క్లేశములు అనుభవించినందుననే "ఏకో రసః కరుణఏవ" అన్నాడు కరుణ రసచిత్రణతో అసమానుడయ్యెను రచయితయొక్క మానసిక ప్రవృత్తులే అనుభవాలే రచనలో ప్రతిఫలిస్తా యనడం నిర్వివాదమైనది అందువలన రచయిత తన అభిరుచికి అనుగుణ్యమైన విషయాన్ని మాత్రమే ప్రతిభాపూర్వకంగా చిత్రించగలడు నేడు రచయితలు కౌశల్యాన్ని వ్యక్తీకరించగల్గిన విషయాలనేగాక అన్ని రచనలోనూ స్వశక్తిని నిరూపించడానికి తహతహలాడుదురు ఉదాహరణకు ఒక్క నిపుణుడైన కథాకారుడు కథలనేగాక కావ్యాల్ని రచించడానికీ సాహిత్యాన్ని చర్చించడానికీ రాజకీయాలను విమర్శించడానికీ కూడా ప్రయత్నిస్తాడు అన్నిట్లోనూ కాలుడ్డపెట్టక తనకు అనుగుణ్యమైన విషయంపై దృష్టిని కేంద్రీకరిస్తేనే అతడు పూర్తిగా సాఫల్యాన్ని పొందగలడు

సాహిత్యంలోని సమన్వయశక్తి అతి విచిత్రమైనది. సుఖదుఃఖాలను సమానత్వంతో చూపించునది సాహిత్యమే. చరానికీ అచరానికీ ప్రకృతికీ పురుషునికీ గల తాదాత్మ్య సంబంధమును సాహిత్యము వ్యక్తపరచును ఉత్తమ కళాకారు డెల్లప్పుడూ వేదాంతివలె సర్వభూత సమత్వాన్ని పొందును వేదాంతి ప్రపంచంపై విరక్తితో త్యజించునుకాని, సాహిత్యకారుడు సృష్టిలోని కృత్రిమ అకృత్రిమ సౌందర్యంచే పరవశుడై ప్రపంచాన్ని ప్రేమిస్తాడు, ఆరాధిస్తాడు. ప్రతి సూక్ష్మవస్తువునూ ఆత్మీయంగానే భావిస్తాడు. అట్టి సాహిత్యకారుడు పుష్పలతా సంకీర్ణమైన పొదరింటినీ,కంటకావృతమైన ముండ్లపొదనూ ఒకేవిధంగా ప్రేమిస్తాడు ఆదికవియైన వాల్మీకిలో యీగుణం పరిపూర్ణంగా ఉన్నది. అతడు మనం సౌందర్యరహిత మను ప్రతి వృక్షాన్నీ లతనూ, రామాయణంలో అత్యంతోత్కంఠతో వర్ణించినాడు. మనం కొందరు ప్రాచీనులవలె, పుష్పాల్లో మల్లి కాకేతకి కదంబాలను, పక్షుల్లో హంస, చాతకీచకోరాల్ని, ఏదో సంప్రదాయానుసారంగా వర్ణిస్తారని, వర్ణిస్తే మన వర్ణనకూడా ప్రత్యేకతలేనిదై గ్రుడ్డిగా

లేఖలు



ఆంధ్రకేసరి కంచువిగ్రహం

ఆర్యా,

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారి కంచు విగ్రహప్రతిష్ఠాపనగురించి చాలకాలమునుండి చాలమంది ప్రముఖులు చాల ప్రకటనలు చేస్తూ యున్నారు. ఈ విగ్రహప్రతిష్ఠాపనాసంఘం ఏర్పడి చాలకాల మైనప్పటికీ ఇంతవరకు తగిన నిధి సమకూరకపోవడం చాలా విచారకరమే!

ఆంధ్రులలో ఉన్న పొంగుపాలు, అందరికి తెలిసిన ఆవేశము, కార్యరూపమొందని వెఱ్ఱి ప్రేమ, నాయకుని అనుసరించలేని భక్తి, లోక విదితమే.

దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు, మనలను వీడి ఒక దశవర్షాలు దాటిపోయినా, అప్పటిలో ఆయనకొరకు కన్నీరు కార్చిన ఆంధ్రలోకం, విశ్వదాత పేరిట శాశ్వత సాకర్మ చిహ్నము నేర్పరచవలెనని బహిరంగసభలలో బల్లగుద్ది చెప్పిన ఆంధ్ర ప్రజానీకం కాశీనాధుని స్మారకచిహ్నము నెలకొల్పుటలో ఎంతవరకు కృతకృత్యులైనదీ అందరకు విదితమే

ఆంధ్రులకు, తలమానిక మైనటువంటి కీ॥ శే॥ మన ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యను, అసలు నామరూపాలే లేకుండా పాతాళలోకములో పాతివేసిన సంగతికూడా ఆంధ్రులకు విదితమే!

రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యాధిపతులను దద్దరిల్ల చేసినట్టిన్నీ, భారత యువకుల ఉడుకు రక్తాన్ని ఉగ్రాత లూగేటట్లు చేసినట్టిన్నీ అల్లూరి సీతారామరాజు యొక్క చరిత్రను కట్టు కథలుగా చెప్పుకొనుటతోనే, మనము సంతృప్తి పడుతున్నాము గాని అతనికి ఆంధ్రుల చరిత్రలో అసలు స్థానమే లేకుండా చేశారన్న సంగతికూడ మనకు విదితమే!

ఈ రీతిగానే ఆంధ్రలో, అన్నిరంగాలకు సంబంధించిన ప్రపంచ విఖ్యాత పురుషులు ఉన్నా వారికి తగిన ప్రోత్సాహ, ప్రబల ప్రచారకశక్తులు ఆంధ్రప్రజానీకం ఇవ్వకపోవుటచే, ఆంధ్రప్రశస్తి అనుకున్నంత ప్రఖ్యాతి గాంచుట లేదు

మొన్నటివరకు బానిస బ్రతుకు బ్రతికిన, మనకు ప్రజలను స్వాతంత్ర్యాభిమానులుగా చేయుటలో "వీరపూజను" మన మొక ఆయుధముగా గైకొంటిమి అందువల్లనే మనము ప్రతి సంవత్సరము భారతనాయకులైన "గాంధీ, నెహ్రూ, పటేల్, బోస్" మొదలైన స్వాతంత్ర్యవీరుల జన్మదినోత్సవములు చేసుకొనుటలో మన మెంతో సంతృప్తి పొందేము. కాని నిన్నటివరకూ అఖిలభారత నాయకలక్షణము లున్నప్పటికి మన ఆంధ్రనాయకుని జన్మదినోత్సవము ఎక్కువఆధిక్యతతో మనమెప్పుడూ చేసుకొని ఎరుగము. కాని యీ ఆంధ్రుణ్ణే యితర రాష్ట్రాలవారు అఖిలభారత నాయకుడుగా గుర్తించి, పొగడి, పూలదండలు వేసి, పట్టముకట్టినప్పుడు, మనముకూడా వారితోపాటు "వీడునూ వాడే" అని చంకలు ఎగురవేస్తాము

ఇవి అన్నీ ఎందుకు వాపోవలిసి వచ్చిందంటే, పూర్వము సామ్రాజ్యా లేలిన ఆంధ్ర పౌరుషము ఈనాడు కనీసము ఆంధ్రకేసరికంచు విగ్రహ ప్రతిష్ఠాపనవంటి చిన్న కార్యమునైనా జయప్రదముగా నిర్వహించ లేని స్థితి లో యున్నాము

స్వాతంత్ర్య పోరాటములో ఆహుతి అయిన అనేకమంది అజ్ఞాతవాసుల సంగతి ఎట్లాఉన్నా పోరాటములో పాల్గొని, పోరాటములోనే వయస్సు పండిపోయిన మన ఆంధ్రనాయక శిఖామణులు నేటికే మనమధ్య కొందరు అక్కడక్కడ యున్నారు వారందరికి కూడా తగురీతిని జ్ఞాపకచిహ్నములు ఏర్పరచి మన భావిసంతతికి వారి చరిత్రను స్మరించుకొనునట్లుగా చేయుట మన విధ్యుక్త ధర్మము ఆంధ్ర ప్రజ తలుచుకొన్నట్లైన ఆంధ్రకేసరి కంచు విగ్రహప్రతిష్ఠాపనకు రు 1300 వేల రూపాయలే కాక, 13 లక్షలు సైతము సేకరించగలదు దీనికి తార్కాణం అఖిల భారత సంస్థ లనేకములకు ఆంధ్రులు నేటికీ లక్షల కొలది విరాళము లిచ్చిపోషించుటే.

ఇట్లు

అయ్యగారి సూర్యప్రకాశరావు.

కావ్యలక్షణాల ననుసరించి రచింపబడు కావ్యాల లిస్టులో చేరిపోవును నిరంకుశాః కవయః, అన్నట్లు కవి ఎట్టి బంధనాలకూ లోబడకూడదు అతనికి ప్రేరేపణనూ ఉత్తేజనాన్ని కల్గించే ప్రతిదానినీ గడ్డిపోచనకూడా వర్ణింపవచ్చును ప్రతి కవియున్నూ స్వతంత్ర భావాలనూ ఆదర్శాల్నీ కలిగియున్నప్పుడే అతని రచన కూడా స్వతంత్రంగా మనగలదు

కావ్యోద్దేశములు కూడా కాలపరిణామాన్ని అనుసరించును పూర్వులు కావ్యాల్లో కూడా ధర్మతత్వాన్నీ దైవికశక్తినీ నిరూపించేవారు. దీనుల ఆర్తనాదాల్నీ దేవునియొక్క సహాయాన్నీ నాటి కవులు భక్తితో తన్మయులై రచించేవారు నాటిప్రజలున్నూ అమాయకులు పేదల ఆర్తనాదాలతో వారి హృదయం ద్రవీభూతమయ్యేది భగవంతుని ఆర్తరక్షణను చదివినప్పుడు వారి మనస్సు భక్తిరసతరంగాల్లో ఓలలాడేది నేడు ఆభావుక హృదయం మనకు లేదు. నేడు ప్రపంచం నాస్తికత వైపే వెళ్లుచున్నది నేడు ఏదో కష్టాల్లో ఉన్నప్పుడే భగవంతుడు మనకు జ్ఞప్తికి వస్తాడు నేడు ఆకర్షింపలేని భక్తిరసవర్ణనలకంటే ప్రజాభిరుచులకు తగిన ఏవిషయాన్ని రచించినా బాగుండును.

ఇంకొక విషయం మన కథా సాహిత్యమంతా కాలేజీ చరిత్ర చిత్రణకూ, గరల్ స్టూడెంట్ల వర్ణనకూ ఉపయోగపడుచున్నది కావ్య సాహిత్యం దేశనాయకుల గుణగానాలకే సరిపోవుచున్నది ప్రతికథా ఒకే తీరు ఒకే విషయాన్ని కల్గిఉండును ప్రతికథయందూ ఆత్మహత్యలే మనకథాకారులకు ఆత్మహత్య అతి తేలికయిన విషయం అది లేనిది చాలాకథలకు ముగింప లేదు ఏ కొద్దిమందికో అందుబాటులో ఉండే కాలేజీజీవితాన్ని మాత్రమే ప్రతికథలోనీ యిరికించడం భావ్యంకాదు పల్లెటూళ్లలోని అనైకమత్య పిశాచత్వాన్ని, పట్నాల్లోని నాగరిక మోసాల్ని ప్రజలకు చూపించవలసిన అవసరం యిప్పుడెంతో ఉన్నది కథాకారులు కాలేజీలను కాలేజీయువతులను కొంతకాలం వొదిలివేసి ప్రతిజీవితాన్నీ ప్రతి మనస్సునూ పరిశీలిస్తే అతనికి పల్లెల్లో పశువుల కాపరులలో కూడా కథకు కావల్సిన ప్రచుర సామగ్రి దొరుకును.

అన్నిటికీ ముఖ్యమైనది ప్రతిభ, సహజశక్తి, యీ రెంటినిగురించీ కావలసినంతమంది చర్చించారు యివి రెండూ ప్రతి రచయితకూ కావలసినవే యీ విషయాన్ని అందరూ— సాహిత్యాన్ని ప్రచారానికి ఉపయోగించే వారిని మినహాయిస్తే, సర్వులూ అంగీకరిస్తారు. కవితా వనితా చైవ స్వయమేవాగతా వరా, బలా దాకృష్యమాణా చేత్ సరసా విరసా భవేత్, అనే సూక్తిపై ఎవ్వరికిన్నీ భిన్నాభిప్రాయము లేదవని భావిస్తాను.

కాంగ్రెస్ సభ్యత్వ అర్హత

ఆర్యా,

జిల్లా కాంగ్రెసు సభ్యత్వస్థానమునకు యీ తాలూకాలో కాళీఅయినస్థానమును భర్తీ చేయుటకు 10-11-48 తేదిని పోలవరం తాలూకా దిప్పకాయలపాడు గ్రామ కాంగ్రెసు కార్యాలయములో శ్రీ మంత్రి ప్రగడ పేరాజారావుగారి అధ్యక్షతను సమావేశమయినసందర్భములో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము వారి సర్క్యులర్ అంటూ సదరు పేరాజారావుగారు ఒక సర్క్యులర్‌ను చదివి అందుదహరించబడిన సంస్థలలో పని చేయువారు తప్ప మిగిలిన సంస్థలలో పనిచేయువారు జిల్లా కాంగ్రెసు సభ్యత్వమునకు పోటీచేయ వీలు లేదని సూచించిరి వారి సూచన ఉన్నత కాంగ్రెసు కార్యవర్గములలో పని చేయువారు సహితం పోటీ చేయుటకు వాలులేదని నిషేధించుచున్నట్లు కాన్పించుచున్నది అందుపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యులు శ్రీ పుసులూరు కోదండరామయ్యగారు లేచితాను అఖిల భారత ఏజన్సీ ప్రజల సంఘములో పనిచేయుచున్నానని, నేను అఖిల భారత కాంగ్రెసు సంఘమునకు యిటీవల జర్గిన ఎన్నికలలో సహితం వోటుచేసినానని ఈ ఎన్నికలో ఓటు చేయవచ్చునా? అనీ అడిగిరి. ఓటు చేయుటకు అభ్యంతరము లేదని ఎన్నికోద్యోగి పేరాజు రావుగారు చెప్పిరి ఓటు చేయుటకు అర్హత వున్నప్పుడు పోటీ ఏల చేయకూడదని శ్రీ కోదండరామయ్యగారు అడిగినారు. ఓటు చేయవచ్చునుగాని పోటీ చేయుటకు వీలులేదని ఎన్నికోద్యోగిరూలింగు యిచ్చినారు

ఓటు చేయు అర్హత కలవారు ఎన్నికలలో పోటీ చేయవచ్చునా?

కాంగ్రెసు ఆదేశములకు విరుద్ధములు కాక కాంగ్రెసు ఆ దేశములను అమలుపర్చు విషయములలో పనిచేయు యితర సోదరసంస్థలలో పని చేయువారికి, కాంగ్రెసు కార్యవర్గములకు స్థానము లేదా?

ఈ సందేహములను అనుభవజ్ఞులగు కాంగ్రెసు పెద్దలు తీర్పగోరుచున్నాను. ఇట్లు

కేశవరపు సత్యనారాయణరావు.

పోలవరం ఏజెన్సీ ఉపాధ్యాయుల విపరీత పరిస్థితి

ఈమధ్య గవర్నమెంటువారు పోలవరం యేజన్సీనుండి 37 గ్రామాలు వేరుచేసి వెల్లడిలోనికి మార్చిరి ఆ వెల్లడిక్రింద, చేరిన గ్రామాలలోని గవర్నమెంటు పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు 1 జూలై, 1948సం॥ రంనండి వెల్లడిలో కలిసినందున వీరికి, ఇదివరకు, జీతములు యిచ్చుచుండెడి యేజంటు దొరవారు పై తేదీనుండి వారి జీతములు—వెల్లడిలో కలియుటచే వారు యిచ్చుటకు వీలులే దని చెప్పిరి.

ఈ గ్రామాల ఉపాధ్యాయులకు సంబంధించిన జిల్లాబోర్డువారు ఈ ఉపాధ్యాయులకు మాకు సంబంధము లేదని చెప్పేరట జీతములు యిచ్చుటకు గవర్నమెంటువారి ఆర్డరు లేదని చెప్పుచున్నారట. ఈ 37 గ్రామాల గవర్నమెంటు పాఠశాలలకు యిటు గవర్నమెంటు యేజంటు దొరవారుగాని, అటు బోర్డుపరిపాలకులుగాని జీతభత్యములనుగురించి జోక్యం కలుగజేసికొనుటలేదు. ఈ నాల్గు నెలలనుండి జీతములు లేక ఉపాధ్యాయులలో కొందరు సంసారములు గడుపుకొనలేక కుటుంబాలను పుట్టినిండ్లకు పంపి ఒంటరిగా గడపుచు, అట్లు గడుపక ఉద్యోగం వీడలేక ఋణములుచేసికొని ఒకపూట తిని, ఒకపూట తినక మలమల మాడుచున్నారు.

వీరి గోడు ఆలకిండు ప్రభువులు ఎక్కడను కాన్పించుటలేదు వీరి రోదన అరణ్యరోదనగా యున్నది. ఇట్లు కొద్దికాలములో జీతములు రాకయున్నచో వీరు ఉద్యోగాలకు స్వస్తిచెప్పి పారిపోదురేమోనని తోచుచున్నది కొందరు ఇట్లు అనుకొనుచున్నారు కనుక కార్యనిర్వాహకు లెవ్వరో గ్రహించి వీరికి తగు శ్రద్ధ తీసికొనగలందులకు ప్రార్థించుచున్నాను

మా. సత్యనారాయణ.

ఏజెన్సీ జిల్లాబోర్డు ప్రాథమికోపాధ్యాయుల కడగండ్లు

జిల్లాబోర్డుల ప్రాథమికోపాధ్యాయుల కందరకు 1-1-47 నుంచి రివైజ్డు స్కేల్సును, 1-1-48 నుంచి అధికము చేయబడిన కరువుభత్యమును ఇచ్చునట్లు ప్రభుత్వము ఇదివరలో ప్రకటించియున్నది ఆ విధముగా తూర్పు గోదావరి ఏజెన్సీ జిల్లా బోర్డు మినహా మిగయ అన్ని బోర్డులు రివైజ్డు స్కేల్సును అమలు జరిపియున్నవి. 22 మాసములైననూ యీ ఏజెన్సీ జిల్లాబోర్డు మాత్రము తమ ప్రాథమికోపాధ్యాయులకు సదరు రివైజ్డు స్కేల్సున, 10 మాసములైనను కరువుభత్యమును అమలు జరిపియుండలేదు ప్రాథమికోపాధ్యాయులు పంపుకొన్న మహజర్లు నిష్ప్రయోజనములగుచున్నవి. కాని యీబోర్డులోని మిగత అన్ని శాఖలు రివైజ్డుస్కేల్సును అనుభవించుచునే యున్నవి. ఈ ఏజెన్సీలోని కుగ్రామములలో మలేరియా జ్వరములతోపాటు, ఆర్థికముగా కూడా బహుహీనత నొందుచున్నారు 10-11-48 ని భద్రాచలం స్పెషల్ అసిస్టెంటు ఏజెంటు (బోర్డు ప్రెశిడెంటు) అయిన శ్రీ పి బాపిరాజు ఎం. ఏ. (ఆనర్సు)వారి అధ్యక్షతను మూడు వాయిదాల అనంతరము నాల్గవ వాయిదాకు చర్ల గ్రామములో జిల్లాబోర్డు మీటింగు జరుపబడి బోర్డుకు ఆర్థికలోపమను సాకుతో (ఎజెండాలో చేర్చిన) అధికకరువుభత్యము కూడా ఇచ్చుట నిరాకరింపబడినది. ఇట్లు ఏజెన్సీ ఉపాధ్యాయులను పీడించుట ఏజెన్సీలోని విద్యాభివృద్ధి కార్యక్రమమునకు గొడ్డలిపెట్టు ఉపాధ్యాయులు శారీరక, ఆర్థికబాధలచే కుందుచున్న యీ పరిస్థితులలో ప్రభుత్వము కలుగజేసుకొని జిల్లాబోర్డును హెచ్చరించి (తగిన ఆర్థిక సహాయము చేసియైనను) ఏజన్సీ ప్రాథమికోపాధ్యాయులకు 1-1-47 నుంచి రివైజ్డుస్కేల్సును, 1-1-48 నుంచి అధికము చేయబడిన కరువుభత్యమును త్వరలో ఇప్పించినట్లు చేయగలందులకు మిక్కిలి ప్రార్థించుచున్నాను

భద్రాచలం **ఒక బాధితుడు.**

జమీందారీ రద్దు చట్టము

జమీందారీ రద్దుచట్ట మనుకొన్నవిధముగా గాకుండినా, ఎటులైనా అసెంబ్లీలో ప్యాసు చెయించినందులకు ప్రభుత్వమును మిక్కుటముగా, శ్రీ రెవిన్యూమంత్రిగారి నభినందించవలసినదేను

చట్టములో 1356-1357 ఫసలీల తగ్గింపు శిస్తులను నియమిత గడువులో చెల్లించిన ఒకాయీ లన్నియు రద్దగుననియున్నది. సరే 1357 ఫసలీలో కొన్ని ప్రాంతములలో క్షామము సంభవించినది గదా? వారికి ఒక్క పసతి శిస్తు చెల్లించిన చాలు నని సవరించిన మంచిది. చట్టము అమలు జరుగునని బకాయీలను జమీన్ ఇనాందార్లు నావాలు జరిపి రైతుల చరాస్తులను జప్తులు, వారంటులు జరిపి వసూలు చేస్తున్నారు. గాన అట్టి చర్యలను పక్షణం నిలుపుదల చేయవలను, వారు బిల్లు తల పెట్టిన తరుపరి వసూలుపరచియుండు బకాయీలను ఆల్ ఫసలీలకు జమపెట్టుకొనట్లున్ను, ఆపసలీలకున్నూ వసూలు పరచి యుండిన రైతులకు వాపసు ఇచ్చివేయునట్లున్ను సదుపాయములు చేయకుండిన ఈ బిల్లువల్ల రైతులకు చాలకీడు గలుగునని శ్రీ రివిన్యూ మంత్రి గారికి వినతి చేస్తున్నాను

ఇట్లు

మా. వెంకటసుబ్బయ్య,
తా రై కాం. సం అధ్యక్షుడు.

గనోక్యూర్
అన్ని వెగటకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి

రాట్నము-స్త్రీలు

శ్రీ వున్నవ బసవేశ్వరరావు

హిందువులు అన్నమునకు ఆధారమైన ధాన్యమును, వస్త్రమునకు ఆధారమైన రాట్నమును కులదేవతగా ఆరాధింతురు. ఈ కులదేవతను ఆరాధించవలసినది. ముఖ్యముగా స్త్రీలు వివాహకాలములో ధాన్యము పోసిన మట్టి పాత్రలో రాట్నము మీద వడకబడిన దారము గల కదురు వుంచి కులదేవత యను పేరుతో మంగళ సూత్ర ధారణ అయిన తర్వాత పెండ్లి కూతురుచేత పూజ చేయించెదరు

మట్టిపాత్రలో ధాన్యమును స్వయముగా దంచి అన్నముగా పచనచేసి నా కుటుంబమునకు పెట్ట గలను ఆ కదురుతో స్వయముగా దారము తీసి నాకుటుంబమునకు కావలసిన వస్త్రములు తయారు చెయగలను అని కులదేవత యెదుట ప్రమాణము చేయుచున్నదని వివాహమంత్రముల వల్ల తెలియు చున్నది (సూత్రస్యచ వాసనం= యింటికి కావలసిన వస్త్రములు తయారు చేయుదును— వివాహ మంత్రము)

వివాహమునకు ముఖ్యమైనది మంగళసూత్ర ధారణ. మంగళ మనగా కొనియాడదగినది; సూత్ర మనగా ధారము; ధారణ అనగా ధరించుట కొనియాడదగిన ధారమును ధరించుట యని మంగళ సూత్ర ధారణకు సరియైన తాత్పర్యము "మాంగల్య తంతునానేన" సూత్రము స్వహస్తములతో తయారు చేసినాను అది నీ కంఠమున కట్టుచున్నాను నాకు సంపూర్ణాయువును నీకు సుమంగలీత్వమును ప్రాప్తించుగాక యని మంగళ సూత్రధారణ చేయునప్పుడు వరుడు చెప్పుచున్నాడు. పెండ్లిమంత్రములవలన మంగళ సూత్రమనగా రాట్నం మీద వడకబడిన దారమని చాలా ఆధారములు కలవు

ఈ పవిత్ర సూత్రధారణ జరిగినది మొదలు స్త్రీ సమస్త యజ్ఞయాగాదిక్రతువులలో పాల్గొనటకు సమస్తదేవతలను ఆరాధించుటకు, నోములు, వ్రతములు మొదలైన వాటికి వకర చేత ఆరాధింపబడుటకు అర్హత పొందుచున్నది వివాహము జరిగి గృహాధిపత్యము స్వీకరించినది మొదలు ప్రతి స్త్రీ ప్రతినిత్యము తప్పనిసరిగా కొన్ని పాపములు చేయుచున్నది

1 ఖండినీ=కత్తిపీటతో కూరలు తరుగుట చేత కలుగు జంతువధపాపము.

2 పేషిణి=తిరుగలి, పాత్రము, రోకలి వల్ల గలుగు జంతువధ పాపము

3 చుల్లీ=పొయి మంటవల్ల గలుగు జంతువధ పాపము

4. ఉదకుంభీ=నీటి బిందెల క్రింద గలుగు జంతువధపాపము

5 మార్జనీ=ఊడ్చుట, అలుకుటవల్ల గలుగు జంతువధపాపము

"పంచసూనాః గృహస్థస్య" ప్రతి గృహిణికి పై అయిదు పాపములు సంక్రమించుచున్నవి ఈపాపములు పోవుటకు ఏజాతికైనను ప్రతినిత్యము ప్రతిస్త్రీ (1) దేవయజ్ఞము, (2) పితృయజ్ఞము, (3) భూతయజ్ఞము, (4) మనుష్య యజ్ఞము, (5) బ్రహ్మయజ్ఞము అను అయిదు విధిగా ఆచరించవలయును (ధర్మరాజ్యం).

పరుల క్షేమము కోరి ప్రతినిత్యము నీమముతో రాట్నముమీద దారము తీయుటను సూత్రయజ్ఞ మనుచున్నాము. పై అయిదు యజ్ఞములు సూత్రయజ్ఞములో యిమిడియున్నవి. సూత్రయజ్ఞమువలన దేవతాఋణము, పితృఋణము, ఋషిఋణము తీరునని సుజ్ఞానకళాచంద్రోదయ మొదటికళలో వ్రాయబడినది. ఎవరు యజ్ఞము చేయక భుజించుచున్నారో వారు తిండిని దొంగలించుచున్నారని గీత చెప్పుచున్నది.

సూత్రయజ్ఞము సత్కర్మలలో ఉత్తమోత్తమమైన కర్మ. సత్కర్మల నాచరించి దైవత్వము పొందవలయునని సత్కర్మల నాచరించనివారు పశురాక్షసఘోరజన్మములు పొందుదు రని శుక్రనీతి బోధించుచున్నది. ప్రతి స్త్రీ ప్రతినిత్యము విధిగా రాట్నము వడక వలయును వడికి నూలును స్వయముగా పడుగుచేసి నేసి తన కుటుంబమునకు యివ్వవలయును. అట్లు చేయని స్త్రీ కష్టములపాలగును. పూర్వము ఒక ఋషిపుంగవుడు వక బ్రాహ్మణస్త్రీని నీకీ కష్టదశకు కారణ మేమని యడుగగా ఆమె "అహం తంతూ నవిజానామి నేను పడుగుచేయుట నేర్చుకొనలేదు న ఓతుం పేక=తయారుచేయుట నేర్చుకొనలేదు"అని సమాధానము చెప్పినది (ఋగ్వేదము)

వాసోయత్పత్నే ఓరుతంతస్సః స్వోనము వస్పృశాత్ = ఏది భార్య చేసిన వస్త్రము ముగుచున్నదో ఆ వస్త్రము మాకొరకు సుఖముకలుగు గాక (అథర్వణవేదము) స్త్రీలు విధిగా రాట్నము వడకవలయు నని అనేక ఆధారములు కలవు.

రాట్న పరిశ్రమ గృహదేశ ఆర్థికపరిస్థితులు చక్కబరుచుటేగాక భక్తికి ముక్తికిగూడా మార్గదర్శి యనుటలో సందేహము లేదు. రాట్నము తిరుగుచున్నప్పుడు సమస్త మంత్రములకు ప్రధానసూత్రమైన ఓం అను ప్రణవనాదమును వినుచున్నాము మనమున స్మరించుచున్నాము దారమునందు మనస్సును కేంద్రీకరించుచున్నాము ఇది దారముతీయు ప్రతివారికి అనుభవమే అందుచేత రాట్నపరిశ్రమవలన ఏకాగ్రత ఓర్పు, మనశ్శాంతి, మృదుత్వము కలుగుచున్నది.

"పరబ్రహ్మసనాతనమ్ తస్మాదోంకారో
జాపీయస్సము కోనాత్ర యతసంశయః"

ఓంకారనాదములో సనాతనమగు బ్రహ్మలీనమైయుండుటచేత ప్రణవమును జపించువారు, వినువారు తరింతు రనుటలో సందేహము లేదు (శివగీత 2అధ్యా 2శ్లో)

ఓం అను ప్రణవమును 108సార్లు ఉచ్చరించిన క్రోధోద్రేకము తగ్గిపోయి శాంతిత్వ మేర్పడును

"దారుణం న సాధ్యం మృదునా కించిత్తి స్మాత్తీవతరం మృదుః మృదుత్వము వలన ఎంత కఠిన కార్యమైనను సాధించవచ్చును (భారతం) ఆండ్రోకిల్స్ యొక్క శాంతమువలన అకలిగొన్న సింహము అతనికాళ్ల వద్ద పిల్లివలె పొర్లాడినదని చరిత్రకలదు. రాట్నపరిశ్రమయందు యింత శక్తి వుండుటచేతనే పూర్వము భారతదేశపు స్త్రీలు తమ విధ్యుక్తధర్మమును ప్రతినిత్యము నీమముతో ఆచరించి గృహమును దేశమును భాగ్యభోగ్యములతో తులదూగునట్లుచేసి తన సంతానమును వీరులుగాను దేశభక్తులుగాను విద్యావంతులుగాను తయారుచేసి తాను తన పిల్లలకే తల్లిగాక, బీదలోకమునకు తల్లియై వీరమాత లోకమాత అని అందరిచేత కొనియాడబడుచు గౌరవమర్యాదలు పొందుచుండువారు

"నార్యఃయత్ర పూజ్యన్తే తత్రతత్ర దేవతా రమన్తే"

ఏయింట స్త్రీలు గౌరవమర్యాదలు పొందుచుందురో ఆయింట దేవతలు ఆనందభరితులై ఆనందించుచుందు రని అట్టి గౌరవమర్యాదలు పొందుచున్న స్త్రీలను అవమాన దృష్టితో చూచిరేని వారికి ఇహపరసుఖములు లేవని, వారి వంశము వినాశమని మతగ్రంథములు బోధించుచున్నవి అందుచేత హిందువులు గౌరవమర్యాదలు పొందుచున్న స్త్రీలను మాతృభావముతో గౌరవించువారు. ప్రతినిత్యము ప్రతి స్త్రీ విధిగా సూత్రయజ్ఞ మాచరించి దేశ కల్యాణమునకు పాటుబడుచుండుటచేత ఖండఖండాంతరములలో హిందూమతప్రబోధ గాంచి దిగ్విజయయాత్ర చేసిన స్వామి వివేకానంద, ఒకరూపాయి వెల గల అనాతలనాటి మగ్గ మమర్చుకొని ఆ స్వల్ప యంత్రముతో గజము యిరువది రూపాయల వెల గల దుకూలములు నేయుట వక్క భారతదేశ మునకే సాధ్యము. అని డెమోఘర్ నుండి తన మిత్రునకు లేఖ వ్రాసెను (లేఖావళి 1 భా.). యిట్టి ఖ్యాతికి స్త్రీలే కారకులు గనుక భారతదేశపు స్త్రీలను గురించి స్వామిజీ నారీ తత్వ మహోన్నతాదర్శనము ఆమెయే మా ప్రాణము, ఆమెయే మాజ్ఞానము, మాఖ్యాతి, మామాతమా ప్రేమ యని 1885 జూలై 2వతేదీన అమెరికా స్త్రీలకు బోధించెను (ప్రభోధరత్నాకరం)

మన రాష్ట్రములో 132,50,000 కుటుంబాలు వున్నవి కుటుంబమునకు వకరు చొప్పున రాట్నము వడికిన నెలకు 397,50,000 పౌనులు లేక 99,375 బేళ్ల దారము తయారగును. మన నేతపనివారలకు కొంత వరకైనా జీవనాధారము కలుగును రాట్నపరిశ్రమ వక్క నేతపనివారలకే జీవనాధారము కాదు ప్రతి రూపాయిలోను ప్రత్తిని పండించు రైతుకు 0-3-9 లు, ఏకులు చేయువానికి 0-2-0, రాట్నము వడుకు వారికి 0-4-3, నేత నేయువారికి 0-6-0 లు ముట్టు చున్నవి యింత మందికి అన్నము పెట్టుచున్న ఈ పవిత్రపరిశ్రమవృద్ధి పొందుటకు, తిరిగి భారతదేశపు చేనేతఖ్యాతిపున రుద్ధరణ చేయుటకు ప్రతిగ్రామములోను రాట్నములకు పోటీలు జరపి, బహుమతుల రూపకముగా ప్రోత్సహించుటకు ప్రతియొకరు తోడ్పడవలెను

శ్రీముత్తుస్వామిదీక్షితులు

(6వ పేజీ తరువాయి)

(6వ పేజీ తరువాయి)

వెంటనే మేఘములు క్రమ్ముకొన్నవి కుంభవృష్టిగా కురిసినది. నల్లరేగడి బంక అతుక్కొని పోవును. ఎద్దుబండ్లు ముందుకు సాగడం చాల కష్టమయినది శ్రీవైష్ణవ బాలకులు చక్కని సారథులు! వారాబండ్లను మెల్లగా తోలుచుండిరి సాయంత్ర మగుసరికి ఎట్టియాపురము చేరుకోగల్గిరి తమ్ముని చూచినంతనే బడలికనాయమయి మనసుకు ఆనందమయినది ఇద్దరు భార్యలుండియూ సంతానము లేని దీక్షితులవారు తమ్ముడయిన బాలుస్వామినే తన పుత్రునిగా భావించుచుండిరి తమ్మునకు రాజుగారి సమక్షములో వివాహము జరుగుట ఎంతో సంతోషము చేకూర్చినది

ముత్తుస్వామి దీక్షితులవారు ఎట్టయాపురమునకు వచ్చిన సంగతి రాజుగారికి తెలిసినది వారి కీర్తనలు పదేపదే విని బ్రహ్మానందభరితుడయిన రాజుకు ఆ కీర్తనల విధాతను చూచినంతనే పులకాంకితమయినది బాలుస్వామికని తామే కట్టించ యింటిలో ముత్తుస్వామి దీక్షితులవారిని విడిది చేయించి—భయభక్తులతో సపర్యలను చేసి— అమృతవర్షిణి రాగములోని కీర్తనను కోరి పాడించుకొని విన్నారు పెండ్లి మహావైభవంగా సాగినది రెండు మూడు మాసములుండి తన మొదటి భార్యను తమ్మునివద్ద వదలి—తిరువారూరు చేరుకొనిరి

తంజావూరిలో వీరు అనేక సంవత్సరము లుండిరి. శ్రీ శ్యామశాస్త్రిలవారున్న వీధిలోనే వీరునూ ఉండిరట. అప్పుడప్పుడు వీరు కలిసికొనుచుండిరట శ్యామశాస్త్రిల వారియెడ చాల భయభక్తులతో మెలగేవారట. ఎప్పుడయినా త్యాగయ్యగారి శిష్యులు తంజావూరికి వచ్చిన వారిని తమ ఇంటికి రప్పించుకొని అయ్యాగారి కీర్తనలను విని ఆనందపరవశు లగుచుండిరట. ఇద్దరిలో అనేక పోలిక లుండుట కిదియే తార్కాణము. త్యాగయ్యగారి ఇంటికి వెళ్లి రాముల పట్టాభిషేక మహోత్సవ సందర్భములో మణిరంగులో 'మామవ పట్టాభిరామ' అనే కీర్తనను పాడిరట దీక్షితులవారికి అయ్యగారిపైన భక్తివిశ్వాసము లుండె ననుటలో సందియము లేదు. త్రిమూర్తుల అమరగానమును విన్న తంజావూరు ప్రజలు పుణ్యపురుషులు స్వామి తప్పక అచ్చట నర్తన మాడియుండును అటు పచ్చిమిరియం ఆది అప్పయ్యగారు, శొంఠి వెంకటరమణయ్యగారు, పల్లవి గోపాలయ్య, పల్లవి దొరసామయ్యరు, ఘనం కృష్ణయ్యరు, బొబ్బిలి కేశవయ్య, తంజావూరు నటకులు వడివేలు సోదరులు—ఇందరు వెలసిన రోజులవి అట్టిరోజు నొక్కటి మన మూహించుకోగలమా? ఇంద్రాదిదేవతలలో త్రిమూర్తులు మేటిదేవుళ్లయినట్లు, గొప్ప విద్వాంసుల నడుమ శ్యామశాస్త్రి, త్యాగయ్య, దీక్షితులు నాద త్రిమూర్తులయి వెలసిరి.

తిరువారూరిలో స్వామి స్తుతిపరముగా కీర్తనలు చేయుచూ శిష్యులకు నేర్పుచుండిరి. బీదరికము వారి ఇష్టదేవత. రాజపోషణను వలదని మానుకొనిరి-"హిరణ్మయీంలక్ష్మీం సదా భజామి-హీనమానవాశ్రయం త్యజామి" అన్నారు. ఎట్టయాపురమురాజుగారినుండి పిలుపు వచ్చినది. యువరాజు పెండ్లికి దయచేసి రావలయునని రాజదూతలు చెప్పిరి తమ అవసానకాలము ఆసన్నమయిన దనియు, తమ రుద్రభూమి ఎట్టయాపుర మనియూ వారు తెలుసుకోగల్గిరి 'ఇక మరల మిమ్ములను చూడను - ఇదే నా వీడ్కోలు' అని శిష్యుల నందరినీ పిలపించి, స్నేహితులతో తుదిసారిగా సెలవు గైకొని ఎట్టయాపురమునకు వచ్చిరి దీపావళి వచ్చినది ఊరంతయూ పండగతోరణములతో అలంకరింపబడియుండినది రాజుగారి పట్టపుటేనుగు మదమెక్కి హద్దుమీరి భయంకరముగా స్మశానము వద్దకు వెళ్లి ఆకాశమువంక తన తొండమును సాచి ఘీంకారమును చేసినది. ప్రజలు భయపడిరి అట్టిది అపశకునము అని రాజుగారు గుర్తించి తన సంస్థానమునందిప్పుడున్న పెద్దవస్తువు నశింపనున్నదని ఊహించిరి, ఏమి తోచెనో, దీక్షితులు క్షేమముగా నున్నారో తత్క్షణమే చూచిరండని దూతలను పంపిరి. అచ్చట దీక్షితులవారు కూడ ఏనుగవర్తమానమును విని—రాజుగారికి కీడు వాటిల్లినదేమో వెంటనే చూచి రండని శిష్యు నొకనిని పంపిరి కాని అది మన్మథసంవత్సరము వీరికి అరువది సంవత్సరములు పూర్తియయినవి. 1835 దీపావళి రోజది దీక్షితులు, సమాధినిష్ఠలో అర్చన గావించుచుండిరి విప్రులు వేదములను పఠించుచుండిరి శిష్యులు గానము చేయుచుండిరి ఒకప్పుడు కన్ను విప్ప "మీనాక్షి మేముదం"—అన్నారు ఆ కీర్తనను శిష్యులు పాడదొడగిరి అనుపల్లవిలో "మీనలోచనీ పాశమోచనీ" అని పాడునప్పుడు సరిగా శిరస్సు పగిలినది దీక్షితులవారు ఈశ్వరునితో ఐక్యమయిరి. రాజు, ప్రజలు దుఃఖపరవశు లయిరి


ఎట్టియాపురములోని సినిమాహాలు వద్ద ఒక కొలను కలదు. చాల మలినముగా నుండునని చెప్పుట అనవసరము. ఆకొలనువద్ద 'దీక్షితులవారి శరీరమును దహనముచేసిన తావిది' అని నేటికీ ఎట్టియాపురవాస్తవ్యులు చూపగలరు ఆతావునందొక భవనమును కట్టి కర్ణాటకసంగీతమును బోధించు పాఠశాలను నడిపించవలయును. ఇదే మద్రాసు ప్రభుత్వము తలచుకొన్న చేయగల కార్యము ప్రజలు, గాయకులూ అట్టి పనిని తప్పక చేకొనవలయును

('సాంప్రదాయప్రదర్శిని'లోని జీవితచరిత్రను ఆధారముగా చేసికొని దీక్షితులవారి జీవితచరిత్రము వ్రాసినాను)


ఆంధ్రవాఙ్మయ చరిత్ర

కర్త కళాప్రపూర్ణ కీ॥ శే॥ చాగంటి శేషయ్య...

విజయవాడ రేడియోకేంద్రం



భవనసమీపమున వున్న ట్రాన్స్మిటర్ స్తంభము - దీని ఎత్తు 120 అడుగులు; ఆకాశమార్గమున విహరించు విమానములు దీని ఉనికిని గమనించుటకు వీలుగా - ఈ స్తంభముపై రెండు ఎర్రటి విద్యుద్దీపములను ఏర్పరచిరి.




బందరు రస్తాపక్కనే వున్న విజయవాడ రేడియోస్టేషన్ భవనము "బ్రాడ్ కాస్టింగ్ స్టూడియో"లు, స్టేషన్ ఉద్యోగుల కార్యాలయము ఇందులోనే ఏర్పాటుచేయబడినవి.






విజయవాడ రేడియో కేంద్రం ప్రారంభదిన కార్యక్రమమున పాల్గొన్న పారుపల్లి రామకృష్ణయ్యపంతులుగారు, దాలిపర్తి పిచ్చిహరిగారి బృందము.




★


← ఇంద్రకీలాద్రి



కృష్ణవరదలలో ఆనకట్ట



విజయవాడలో గాంధీచౌక్



కృష్ణకాలువ డామువద్దనున్న నందుల గేటు.

Regd. No M. 4479

భారతి

రజతోత్సవసంచిక

ఉత్తమోత్తమమైన వ్యాసాలతో ★ మంచిమంచి కథలతో ★ రమణీయమైన చిత్రాలతో, అందమైన కూర్పు తీర్పులతో ★ 300 పేజీల ఉజ్వల సంపుటము.

1949 జనవరి 7-తేదీన వెలువడుతుంది.

వెల రూ. **2-8-0** పోస్టేజి అదనం.

ఆశాభంగం చెందకుండా మీ ప్రతికి గాను మాకు గాని, మీ సమీపంలో ఉన్న మా ఏజెంటుకు గాని వెంటనే ఆర్డరు ఇవ్వండి.

వ్యాపారస్థులకు:

విద్యాధికులు, ధనాధికులు నైన వేనకువేల ఆంధ్ర మహాజనులకు మీ వ్యాపార సందేశం అందజేయ్యటానికి ఈ

రజతోత్సవసంచిక

అపూర్వమైన అవకాశం ఇస్తుంది.

ప్రకటన రేట్లు:

పూర్తి పేజి రెండు రంగులలో	రు.	50/-	ఒక రంగులో అర పేజి	రు.	18/-
పూర్తి పేజి ఒక రంగులో	రు.	35/-	పావు పేజి	రు.	10/-

ప్రకటన చార్జి పూర్తి మొత్తము ముందుగా చెల్లించవలెను.

7, తంబుచెట్టివీధి, మద్రాసు 1.

మేనేజరు, భారతి.

ఆంధ్రపత్రిక

శ్రీ విరోధినామ సంవత్సర పంచాంగం

శుభానికిగాని, అశుభానికిగాని పంచాంగము చూడని హిందువు ఉండడు.

ప్రతి హిందూ గృహానికి తప్పనిసరి వస్తువు పంచాంగము

దైవజ్ఞభూషణ

బ్రహ్మశ్రీ పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రులు

గారిచే గుణింపబడినది

1000 కి రు. 175/- 100 కి రు. 20/- వెల 1-కి రు. 0-4-0.

ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము. ఆర్డరుతోపాటు, సగం సొమ్ము అడ్వాన్సుగా పంపవలెను

(1000 ప్రతులకు ఆర్డరిచ్చువారి చిరునామా ముఖపత్రముమీద ముద్రించబడును)

మేనేజరు.

ఆంధ్రపత్రికా కార్యాలయం, మద్రాసు.

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, G T. Madras